04-05-2024
శనివారం
హైదరాబాద్
సంపుటి 26, సంచిక: 314
పేజీలు: 12 | ఖమ్మం : 8+8
కరీంనగర్ : 8+8| మహబూబ్‌నగర్: 12
వెల రూ. 5.00
Published from:
Hyderabad, Khammam, Karimnagar, Mahabubnagar

www.prajapaksham.in

ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★



సిపిఐ, కిసాన్‌సభ జాతీయ నాయకుడు

అతుల్ కుమార్ అంజాన్ కన్నుమూత

న్యూఢిల్లీ: గత కొంతకాలంగా తీవ్రమైన అనారోగ్యంతో లక్నోలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) సీనియర్ నాయకుడు, జాతీయ కార్యదర్శివర్గం సభ్యుడు కామ్రేడ్ అతుల్ కుమార్ అంజాన్ (70) శుక్రవారం తెల్లవారు జామున 3.40 గంటలకు తుదిశ్వాస విడిచారు. అఖిల భారత కిసాన్ సభ ప్రధాన కార్యదర్శిగా కూడా వ్యవహరిస్తున్న ఆయన చిన్నతనం నుంచే నాయకత్వ లక్షణాలను కనబరిచారు. అంజాన్ తండ్రి ఎపి సింగ్ వృత్తిరీత్యా వైద్యుడు. స్వాతంత్ర్య సమరయోధుడు. హిందుస్థాన్ సోషలిస్టు రిపబ్లిక్ అసోసియేషన్ (హెచ్ఎస్ఆర్ఎ) తరపున పోరాటం చేసి, జైలుకు కూడా వెళ్లారు. తండ్రి స్ఫూర్తితో అంజాన్ కూడా వివిధ సమస్యలపై తీవ్రంగా స్పందించేవారు. తన 20 ఏళ్ల వయసులోనే, విద్యార్థుల గొంతుకగా ఉన్న నేషనల్ కాలేజీ స్టూడెంట్స్ యూనియన్ (ఎన్‌సిఎస్‌యు) అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. లక్నో యూనివర్శిటీ విద్యార్థి సంఘానికి వరుసగా నాలుగు పర్యాయాలు అధ్యక్షుడిగా తిరుగులేని విజయాలు సాధించారు. సుమారు అరడజను భాషల్లో అనర్గళంగా మాట్లాడగల అంజాన్, తాను యూనివర్శిటీ విద్యార్థిగా ఉన్న సమయంలోనే సిపిఐలో చేరారు. ఉత్తరప్రదేశ్‌లో, 1980 దశకంలో ఉవ్వెత్తున ఎగసిన 'పోలీస్– పిఎసి' ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. తన రాజకీయ ప్రస్థానంలో నాలుగు సంవత్సరాల, తొమ్మిది నెలల జైలు జీవితాన్ని కూడా అనుభవించారు. విద్యార్థుల సమస్యలపై చేసిన పోరాటాలు, హక్కుల సాధన పట్ల నిబద్ధత అంజాన్‌కు ఎనలేని పేరుప్రఖ్యాతలు సంపాదించిపెట్టాయి. ఈ నేపథ్యంలోనే, 1979లో, లూథియానాలో జరిగిన సదస్సులో అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎఐఎస్ఎఫ్) అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 1985 వరకూ ఆ పదవిలో కొనసాగారు.1960 దశకం చివరలో సిపిఐలో చేరిన ఆయన, తన తుది శ్వాస విడిచే వరకూ అందులోనే క్రియాశీలకంగా వ్యవహరించారు. 1989లో, కోల్‌కతా వేదికగా జరిగిన సిపిఐ 14వ మహాసభలో ఆయన పార్టీ జాతీయ సమితి సభ్యునిగా ఎన్నికయ్యారు. 1992లో, హైదరాబాద్‌లో జరిగిన 15వ కాంగ్రెస్‌లో జాతీయ కార్యవర్గ కమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యారు. తన బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వర్తిస్తూ, అందరి మన్ననలు తరువాయి 2లో

ఘన నివాళి

ప్రజాపక్షం/హైదరాబాద్

పీడిత వర్గాల అభ్యున్నతికి అవిశ్రాంతంగా శ్రమించిన సీపీఐ జాతీయ కార్యదర్శి వర్గ సభ్యుడు, ఆల్ ఇండియా కిసాన్ సభ జాతీయ ప్రధాన కార్యదర్శి , మాజీ ఎంపి అతుల్ కుమార్ అంజాన్ మరణం పట్ల సిపిఐ రాష్ట్ర సమితి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. అతుల్ కుమార్ అంజాన్‌కు సిపిఐ అగ్ర నేతలతో పాటు పార్టీ శ్రేణులు ఘనంగా నివాళ్లు అర్పించారు. అతుల్ కుమార్ అంజాన్ సిపిఐ పార్టీకి చేసిన సేవలను శ్లాఘించారు. ఆయన జీవితం మొత్తం పార్టీకే అంకితం చేయడంతో పాటు అట్టడుగు వర్గాల గొంతుకగా పార్లమెంట్‌లో తన గళాన్ని వినిపించడం ద్వారా పాలక పక్షాలను గడగడలాండించారని, అదేవిధంగా సిపిఐ తెలంగాణ సమితి బాధ్యులుగా వ్యవహరించిన అతుల్ కుమార్ అంజాన్ పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని గుర్తు చేసుకున్నారు.

సహచరుడిని కోల్పోవడం బాధాకరం : సురవరం

అతుల్ కుమార్ అంజాన్ మరణం పట్ల సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి , మాజీ పార్లమెంట్ సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి ప్రగాఢ సంతాపం తెలిపారు. అతుల్ కుమార్ అంజాన్‌తో దాదాపు 5 దశాబ్దాలుగా సహచరులుగా, విద్యార్థి ఉద్యమంలో కలిసి పనిచేశామని, ఒక పోరాటంలో తాము ఇద్దరం ఇతర విద్యార్థి నాయకులతో అరెస్టయ్యి లక్నో జైల్లో పదిహేను రోజులు శిక్షణను అనుభవించామని ఆయన గుర్తు చేశారు. గ ఆయన మరణం భారత కమ్యూనిస్టు పార్టీకి తీవ్ర నష్టమని, మంచి వక్తగా తరువాయి 2లో

రాయ్‌బరేలిలో రాహుల్ నామినేషన్
ఆమేథీ నుంచి బరిలోకి కిషోరి లాల్ శర్మ

వీడిన ఉత్కంఠ

రాయ్‌బరేలి/న్యూఢిల్లీ : ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేలి పార్లమెంట్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ జాతీయ నేత రాహుల్‌గాంధీ శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ల గడువు మరో అరగంటలో ముగియడానికి ముందు ఆయన నామపత్రాలు సమర్పించడం గమనార్హం. కాగా, ఆమేథీ, రాయ్‌బరేలి పార్లమెంట్ నియోజకవర్గాల్లో అభ్యర్థుల ఎంపికపై గత కొన్ని రోజుల నుంచి కొనసాగుతున్న ఉత్కంఠకు కాంగ్రెస్ పార్టీ శుక్రవారం ఉదయం తెరదించింది. రాయ్‌బరేలి నియోజకవర్గం నుంచి గత రెండు దశాబ్దాలుగా సోనియా గాంధీ ప్రాతినిధ్యం వహించగా, ఇప్పుడు ఆ స్థానం నుంచి తన తనయుడు అయిన రాహుల్ గాంధీని బరిలోకి దింపారు. కాంగ్రెస్ అధిష్ఠానం సుదీర్ఘ సంప్రదింపుల అనంతరం రాయబరేలి నుంచి రాహుల్ అభ్యర్థిత్వాన్ని, అమేథీ నియోజకవర్గం నుంచి గాంధీ కుటుంబం సన్నిహితుడైన కిషోరి లాల్ శర్మ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసింది. అంతకు ముందు రాయ్‌బరేలిలో ఇందిరాగాంధీ, ఫిరోజ్ గాంధీ ప్రాతినిధ్యం వహించారు. అయితే రాహుల్ 2019లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఆమేథీలో ఓటమి పాలయ్యారు. మరో స్థానం నుంచి పోటీ చేసిన వాయ్‌నాడ్‌లో విజయం సాధించిన విషయం విదితమే. కాగా, రాయ్‌బరేలిలో ఈనెల 20వ తేదీన పోలింగ్ జరగనుండగా, నామినేషన్లు వేసిందుకు శుక్రవారమే ఆఖరు తేదీ. ఈ నేపథ్యంలో మధ్యాహ్నం 2 గంటలకు రాహుల్ గాంధీ నామినేషన్ వేశారు. ఆయన వెంట కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, తల్లి సోనియాగాంధీ, సోదరి ప్రియాంకాగాంధీ, రాబర్ట్ వాద్రా ఉన్నారు. గాంధీ కుటుంబంతో పాటు రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోట్ కూడా రాహుల్ వెంట ఉన్నారు. వీరంతా ఢిల్లీ నుంచి ఆమేథీలోని ఫర్సత్‌గంజ్ విమానాశ్రయానికి చేరుకుని అక్కడి నుంచి రాయ్‌బరేలికి వెళ్లారు. నామినేషన్ సందర్భంగా తరువాయి 2లో

సహనం, సర్దుబాటు, పరస్పర గౌరవమే

వివాహబంధానికి పునాదులు

వరకట్నం కేసులో
సుప్రీంకోర్టు వ్యాఖ్య

న్యూఢిల్లీ : సహనం, సర్దుబాటు ధోరణి, పరస్పర గౌరవమే వివాహ బంధానికి బలమైన పునాదులని సుప్రీంకోర్టు పేర్కొంది. ఒక వరకట్నం వేధింపు కేసు విచారణ సందర్భంగా జస్టిస్ జె.బి.పార్థీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేస్తూ, చిన్న చిన్న తగాదాలు దాపంత్యజీవితంలో జీవితభాగస్వాములమధ్య సహనం కోల్పోయేస్థాయిలో అసంతృప్తులకు తావు ఇవ్వబోవని పేర్కొంది. తనపై బనాయించిన క్రిమినల్ కేసును కొట్టివేయాలని కోరుతూ ఒక భర్త దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేసిన పంజాబ్ హర్యానా హైకోర్టు ఉత్తర్వును పక్కకునెట్టి తీర్పు చెప్పిన సందర్భంగా సయోధ్య చేకూర్చే పద్ధతిలో ధర్మాసనం ఒక కౌన్సిలర్ హోదాలో చిట్కాలు వివరించింది. తన భర్తపై ఒక మహిళ వరకట్న వేధింపు కేసు పెట్టింది. ఈ కేసును తరువాయి 2లో

బిఆర్ఎస్ ఎమ్మెల్సీ

విఠల్ ఎన్నిక చెల్లదు

హైకోర్టు సంచలన తీర్పు

ప్రజాపక్షం/హైదరాబాద్

ఆదిలాబాద్ స్థానిక సంస్థల నుంచి ఎన్నికైన బిఆర్ఎస్ ఎమ్మెల్సీ దండె విఠల్ ఎన్నికను రద్దు చేస్తూ శుక్రవారం తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు చెప్పింది. విఠల్ ఎన్నిక చెల్లదని తేల్చింది. ఆయనకు రూ.50 వేలు జరిమానా విధించింది. తీర్పు అమలును నాలుగు వారాలపాటు నిలుపుదల చేయాలన్నవిఠల్ న్యాయవాది చేసిన వినతిని హైకోర్టు అనుమతించింది. దీంతో తీర్పు అమలును నాలుగు వారాలపాటు హైకోర్టు నిలిపివేసింది. కాంగ్రెస్ నాయకుడు పాతిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై న్యాయమూర్తి తరువాయి 2లో

ఎసి గదిలోనూ కెసిఆర్‌కు వడదెబ్బ

'మీట్‌ది ప్రెస్'లో టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధుయాస్కిగౌడ్ ఎద్దేవా

ఇప్పటికీ రాష్ట్ర ప్రభుత్వంలో బిఆర్ఎస్ బి టీమ్ అధికారులు

కాంగ్రెస్ ప్రభుత్వాన్ని జీర్ణించుకోలేకపోతున్నారని విమర్శ

ప్రజాపక్షం/హైదరాబాద్

రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని బిఆర్ఎస్,బిఆర్ఎస్ అనుకూలమైన అధికారులు జీర్ణించుకోవడం లేదని టిపిసిసి ప్రచార కమిటీ ఛైర్మన్ మధుయాస్కిగౌడ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలను చూసి కెసిఆర్‌కు ఎసి గదిలో కూడా వడ దెబ్బ తగులుతుందని ఎద్దేవా చేశారు. ఇప్పటికీ రాష్ట్ర ప్రభుత్వంలో బిఆర్ఎస్ బి టీమ్‌కు చెందిన అధికారులు ఉన్నారని విమర్శించారు. మరోసారి ప్రజలను మోసం చేసి అధికారంలోనికి రావాలని ప్రధాని మోదీ ప్రయత్నిస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ (టియుడబ్ల్యుజె) ఆధ్వర్యంలో హైదరాబాద్, బషీర్‌బాగ్ దేశోద్ధారక భవన్‌లోని సురవరం ప్రతాపరెడ్డి హాల్‌లో మధుయస్కిగౌడ్‌తో శుక్రవారం ''మీట్ ది ప్రెస్ '' నిర్వహించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు అడిగిన పలు ప్రశ్నలకు మధుయాస్కిగౌడ్ సమాధానమిచ్చారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ దుర్మార్గ పాలనను ప్రజలు తరువాయి 2లో

రాష్ట్రంపై బిజెపి సవతితల్లి ప్రేమ

సింగరేణి సమస్యలు పరిష్కరిస్తాం

కులగణన చేపట్టి ఎస్‌సి, ఎస్‌టి, బిసి రిజర్వేషన్లు కల్పిస్తాం

జనజాతర సభల్లో
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

ప్రజాపక్షం / వెల్గటూర్/ సిరిసిల్ల

రిజర్వేషన్లే ప్రధాన అంశంగా లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. పెద్దపల్లి కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకు మద్దతుగా జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని రాజారాం పల్లి గ్రామంలో, సిరిసిల్లలో నిర్వహించిన జనజాతర సభలో, హైదరాబాద్‌లోని ఉప్పల్‌లో రోడ్‌షో, కార్నర్ మీటింగ్‌లో సిఎం ప్రసంగించారు. జగిత్యాల జిల్లాలో మాట్లాడుతూ, నేతకాని కార్పొరేషన్, సింగరేణి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. లోక్‌సభ ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు ఓటు అడిగే నైతిక హక్కు లేదన్నారు. పోటీ చేసే అభ్యర్థి లేక .. ధర్మపురి ప్రజలు తిరస్కరించిన కొప్పుల ఈశ్వర్‌నే మళ్లీ ఎంపి అభ్యర్థిగా నిలబెట్టిందని ఆక్షేపించారు. బిజెపి నేతలు నోరు తెరిస్తే అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. మోదీ వాట్సాప్ వర్సిటీలో అన్నీ అబద్ధాలే ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. పదేళ్లు దేశ ప్రధానిగా ఉన్న మోదీ, ఐదేళ్లు కేంద్రమంత్రిగా ఉన్న కిషన్‌రెడ్డి రాష్ట్రానికి ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. విభజనచట్టంలో సోనియాగాంధీ ఇచ్చిన బయ్యారం ఉక్కు కర్మాగారాన్ని కాలగర్భంలో కలిపేశారన్నారు. కాజీపేటకు ఇచ్చిన రైల్వే కోచ్ ఫ్యాక్టరీని లాతూర్‌కు తరలించుకుపోయారని ఆరోపించారు. 'నాలుగువేల మెగావాట్ల సామర్థ్యంలో ఎన్‌టిపిసి విద్యుత్ ఉత్పత్తి సంస్థను నిర్మించాల్సింది. పదేళ్లలో 1600 మెగావాట్లతో నిర్మించారు. రంగారెడ్డి జిల్లాకు ఐటిఐఆర్ కారిడార్‌ను సోనియా గాంధీ ఇస్తే దానిని రద్దు చేశారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా గుర్తించకుండా మొండి చేయి చూపించారు. గిరిజన యూనివర్సిటీ, ఐఐటి, ఐఐఎం ఇలా చెప్పుకొంటూ పోతే పెద్ద జాబితానే ఉంది. గుజరాత్‌కు మాత్రం బుల్లెట్ రైలు, సబర్మతి రివర్ ఫ్రంట్ తీసుకెళ్లారు. రూ.లక్ష కోట్ల నిధులు తరలించుకుపోయారు. గుజరాత్‌లో ఉన్నవారేనా? తెలంగాణ లోఉన్న వాళ్లు మనుషులు కాదా? ఈ రాష్ట్రంపై బిజెపి నేతలు సవతితల్లి ప్రేమ చూపిస్తున్నారు. కులగణన చేపట్టి.. ఎస్‌సి, ఎస్‌టి, బిసి రిజర్వేషన్లు పెంచాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకుంది. రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్లు రద్దు చేయాలని బిజెపి కుట్ర చేస్తోంది. 400 సీట్లు గెలిస్తే లోక్‌సభలో మూడో వంతు మెజార్టీతో రిజర్వేషన్లు రద్దు చేస్తారు. రిజర్వేషన్ల రద్దుకు దేశంలోని 50శాతం రాష్ట్రాలు ఆమోదించాలి. అందుకే 8 రాష్ట్రాల్లో ప్రతిపక్ష పార్టీ ప్రభుత్వాలను పడగొట్టి బిజెపి ప్రభుత్వాలను ఏర్పాటు చేసుకున్నారు. బిజెపికి ఓటు వేస్తే రిజర్వేషన్ల రద్దుకు ఉపయోగపడుతుంది. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే రిజర్వేషన్లు పెంచేందుకు దోహదపడుతుంది' అని రేవంత్‌రెడ్డి అన్నారు. ధర్మపురి నియోజవర్గంతో పాటు పెద్దపల్లి పార్లమెంట్ ఏడు నియోజకవర్గాలకు ఎంతో చరిత్ర ఉందన్నారు. మంథని నియోజకవర్గం నుండి పివి నర్సింహరావు, దుద్దిళ్ల శ్రీ పాదరావు వంటి నాయకులు ప్రాతినిధ్యం వహించారని గుర్తు చేశారు. పెద్దపల్లి తరువాయి 2లో

అమిత్ షాపై కేసు నమోదు

ప్రజాపక్షం/హైదరాబాద్

కేంద్ర హోం మంత్రి అమిత్ షాపై ఎన్నికల కోడ్ ఉల్లంఘన కేసు నమోదైంది. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మొఘల్‌పురా పోలీసులు అమిత్‌షాతో పాటు మరో ఐదుగురిపై కేసు నమోదు చేశారు. కాంగ్రెస్ నేత నిరంజన్ చేసిన ఫిర్యాదు మేరకు సిఇసి చర్యలు తీసుకుంది. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా పాతబస్తీలో అమిత్ షా బహిరంగ సభ నిర్వహించారు.ఈ సభలో ఎన్నికల నియమాలను ఉల్లంఘించి అమిత్ షా చిన్నపిల్లలతో ఆరేంజ్ కలర్ బెలూన్లను గాలిలోకి ఎగిరేయించి ఎన్నికల ప్రచారం చేయించారు. ఎన్నికల నియమాల తరువాయి 2లో

దోస్త్ షెడ్యూల్ విడుదల

6 నుంచి ప్రక్రియ ప్రారంభం

ప్రజాపక్షం/హైదరాబాద్

రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల పరిధిలోని డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు గాను రాష్ట్ర ఉన్నత విద్యామండలి ముహూర్తం ఖరారు చేసింది. 2024–25 విద్యా సంవత్సరానికి గాను డిగ్రీ ప్రవేశాలకు సంబంధించి దోస్త్ 2024 షెడ్యూల్‌ను గురువారం విడుదల చేశారు. ఉన్నత విద్యామండలి ఛైర్మన్, దోస్త్ కన్వీనర్ ప్రొఫెసర్ ఆర్.లింబాద్రి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పూర్తి స్థాయి షెడ్యూల్ ప్రకటించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ కార్యదర్శి కళాశాల విద్యాశాఖ కమీషనర్ బుర్రా వెంకటేశం, ఉన్నతవిద్యామండలి ఉపాధ్యక్షులు ఛైర్మన్ ప్రొఫెసర్ వెంకటరమణతో పాటు తరువాయి 8లో

అమెరికా యూనివర్సిటీల్లో 2 వేలమంది అరెస్టు

పలు దేశాలకు వ్యాపించిన
పాలస్తినా నిరసనలు

లాస్‌ఏంజిల్స్ : పాలస్తినాలో యుద్ధవ్యతిరేక జ్వాలలు అమెరికా విశ్వవిద్యాలయాలను చుట్టుముట్టాయి. రెండు వారాలుగా జరుగుతున్న ఈ యుద్ధ వ్యతిరేక నిరసన ప్రదర్శనలను అణచివేసేందుకు పోలీసులు యూనివర్సిటీ క్యాంపస్‌లలోకి ప్రవేశించారు. 2,000 మంది విద్యార్థులను అరెస్టు చేశారు. యుద్ధాన్ని విరమించాలనీ, మానవ సహాయం పెంచాలని కోరుతూ అమెరికా వ్యాప్తంగా పలు విశ్వవిద్యాలయాలలో విద్యార్థుల ప్రదర్శనలు గడచిన రెండు వారాలుగా జరుగుతున్నాయి. క్రమంగా ఈ యుద్ధ వ్యతిరేక ప్రదర్శనలు ప్రపంచవ్యాప్తంగా అనేక విశ్వవిద్యాలయాలకు దావానలంలా వ్యాపించాయి. ఈ పూర్వరంగంలో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ కూడా ఈ సమస్యను ప్రతిష్టాత్మకగా తీసుకుని రంగంలోకి దిగి గడచిన నాలుగులు రోజులుగా వరుస ప్రకటనలు చేస్తూ ఉండటంతో పోలీసులు సమస్య పరిష్కారాన్ని సీరియస్‌గా తీసుకున్నారు. బైడెన్ శుక్రవారంనాడు విద్యార్థుల హక్కులను సమర్థిస్తూనే వారి విధానం సరికాదని విమర్శించారు. దాంతో పోలీసులు రాత్రికి రాత్రే విశ్వవిద్యాలయాలను చుట్టుముట్టారు. విద్యార్థులను సుమారు 2,000 మందిని అరెస్టు చేశారు. విద్యార్థులు పలువిశ్వవిద్యాలయాలలో శిబిరాలు నిర్మించి ప్రదర్శనలుజరిపారు. ప్రధానంగా యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా, లాస్ ఏంజిల్స్ (యుసిఎల్ఎ)లో నిరసనలను పోలీసులు అడ్డుకున్నారు. న్యూయార్క్ స్టోనీ బ్రూక్ యూనిర్సిటీలో 29 మందిని అరెస్టు చేశారు. సిటీ ఫోర్ధమ్ యూనివర్సిటీలో 15 మందిని అస్టు చేశారు. యాలే యూనివర్సిటీలో 200 మందిని అరెస్టు చేశారు. పోర్ట్‌లాండ్‌లో జరిగిన ఘర్షణల్లో రాత్రికి రాత్రే 15 పోలీసు వాహనాలను దగ్ధం చేశారు. ఇక మిన్నసోటేలో విద్యార్థులకు, యాజమాన్యానికి మధ్య ఒప్పందం జరిగింది. ఫ్లోరిడా స్టేట్ యూనివర్సిటీలో కూడా క్యాంపస్‌ను క్లియర్ చేశారు. పోర్ట్‌లాండ్ స్టేట్‌యూనివర్సిటీ, ఫ్లోరిడా స్టేట్ యూనివర్సిటీ, ఉత్తర అరిజోనా, తులనే, న్యూహాంప్‌షైర్, స్టోనీ బ్రూక్, విస్కాన్సిన్, బఫెలో విశ్వవిద్యాలయాలలో కూడా అరెస్టులు జరిగాయి. క్యాంపస్ నుండి అరెస్టుచేసినట్లు కాలిఫోర్నియా హైవే గస్తీ అధికారి అలెజంద్రో చెప్పారు. పోలీసులు బుల్ డోజర్లతో వర్కర్లను తీసుకుని క్యాంపస్ వెనుకనుండి ప్రవేశించి బ్యారికేడ్లు తొలగించి శుభ్రం చేసి తర్వాత అరెస్టులు చేశారు. ఐతే ఇది అంతం కాదనీ, ఆరంభం మాత్రమేననీ యుద్ధ వ్యతిరేక ప్రదర్శకులు స్పష్టం చేశారు. కొలంబియా విశ్వవిద్యాలయంలో గతనెలలో విద్యార్థులను అరెస్టు చేసినప్పటినుండీ ఈ ఉద్యమం మరింతగా అమెరికా అంతటా విశ్వవిద్యాలయాలో వ్యాపించింది. దేశంలోని ప్రతిచోటా ఇవే సంఘటనలు పునరావృతం అవుతున్నాయి. ఇజ్రాయిల్‌కు యుద్ధ సామాగ్రి సరఫరా చేస్తూ పాలస్తినా సర్వనాశనానికి అమెరికా మద్దతు ఇస్తోందనీ, మరోవైపు మానవతా సహాయం గురించి ప్రకటనలు చేస్తోందనీ విద్యార్థులు తీవ్ర విమర్శలు తరువాయి 8లో

పాక్‌లో ఘోర ప్రమాదం

లోయలో పడిన బస్సు :
20 మంది మృతి
మరో 21 మందికి గాయాలు

పెషావర్ : పాకిస్థాన్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ప్రయాణికుల బస్సు అదుపుతప్పి లోయలో పడిపోయింది. గిల్గిత్ బాలిస్టాన్‌లో శుక్రవారం జరిగిన ఈ ఘటనలో 20 మంది మృతి చెందారు. మరో 21 మందికి గాయాలైనట్లు అధికారులు తెలిపారు. బస్సు రావల్‌పిండి నుంచి హుంజాకు వెళ్తుండగా ఉదయం 5.30 గంటల ప్రాంతంలో డయామర్ జిల్లాలోని కారకోరమ్‌లో ప్రమాదం వాటిల్లిందన్నారు. వాహనంపై డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో అదుపుతప్పి ఇండస్ తరువాయి 8లో

పాలస్తినా తొలితరం కమ్యూనిస్టు నేత కన్నుమూత

పలుదేశాల కమ్యూనిస్టుశాఖల సంతాపం

గాజా : పాలస్తినా తొలితరం కమ్యూనిస్టునాయకుడు, ఆ దేశ కమ్యూనిస్టుపార్టీ సెక్రటరీ జనరల్ మహ్మన్ హస్సన్ అల్–అఖ్ఖద్ కన్నుమూశారు. ఆయన వయసు 84 సవంవత్సరాలు.ఆయన తన 12 ఏళ్ళ వయసులోనే ఎర్రజెండా పట్టుకుని కార్మిక,కమ్యూనిస్టు ఉద్యమంలో చేరారు. యుద్ధ నేపథ్యంలో ఆయన మరణవార్త ఆల స్యంగా వెలుగులోకి వచ్చింది. ఏప్రిల్ 29న ఆయన మరణించారు. 12 సంవత్సరాలపాటు ఆయన జైలు జీవితం గడిపారు. ఆయన మరణంపట్ల ప్రపంచంలోని పలు దేశాల కమ్యూనిస్టుపార్టీల శాఖలు తీవ్ర సంతాపం వ్యక్తం చేశాయి. అల్ అర్ని డిటెన్షన్ సెంటర్‌లో ఆయన చిత్ర వధ అనుభవించారు. ప్రస్తుతం ఈ ప్రాంతం ఇజ్రాయిల్ ఆక్రమణలో ఉంది. 1991లో ఆయన పాలస్తినాలో కీలకపాత్ర వహించారు.ఆయన మరణం పార్టీకి తీరని లోటు అని, పాలస్తినా ప్రజలకు, కార్మికవర్గానికీ తీరని లోటు అనీ పాలస్తినా కమ్యూనిస్టుపార్టీ సంతాప సందేశంలో పేర్కొంది. గొప్పఖ్యాత గత చరత్రమ్క పోరాట నాయకులలో అల్–అఖ్ఖద్ ఒకరని పేర్కొంది.

చంద్రుడి నమూనాలు భూమికి తెచ్చేందుకు చైనా ఛేంజ్ ఇ–6 ప్రయోగం సక్సెస్

బీజింగ్ : చంద్రుడిపై మనకు సుదూరంగా ఉన్న ప్రాంతాల నుండి నమూనా లను సేకరించేందుకు చైనా అంతరిక్షన నౌకను శుక్రవారం విజయవంతంగా ప్రయోగించింది. దీనికి ఛేంజ్ ఇ–6 మిషన్‌గా నామకరణం చేశారు. ఇంతకు ముందు ఛేంజ్ ఇ–5 ప్రయోగం ద్వారా అందుబాటులో ఉన్న నమూనాలను విజయవంతగా 23 రోజుల్లో భూమికి తీసుకువచ్చారు. కానీ ఈసారి సుదూర ప్రాంతాలలో ఉన్న చంద్రుడి నమూనాలను సేకరించి తేవడానికి 53 రోజులు పడుతుంది. పైగా అంత్యంత సంక్లిష్టమైన ఈ ప్రయోగాన్ని 11 దశల్లో పూర్తి చేస్తారు. గతంలో ఛేంజ్ ఇ–5 ద్వారా 270 గ్రాముల చంద్రుడి దుమ్మూ, ధూళి, రాళ్ళు తీసుకు వచ్చారు. కానీ ఈసారి 2000 గ్రాముల రాళ్ళు, ధూళి, ఇతర దొరికిన నమూనాలను తీసుకువస్తారు. 400 కోట్ల సంవత్సరాల క్రితం నాటివిగా భావించే చంద్రుడి దక్షిణ ధృవంలోని మంచు నమూనాలను తీసు కువస్తారు. చంద్రుడిపై నమూనాలు సేకరించి చాలా సురక్షితంగా వీటిని తిరిగి భూమ్మీదకు తీసుకువస్తారు. ప్రపంచలో ఇప్పటివరకూ ఏ దేశం ఈ విధ మైన ప్రయోగం చేయలేదు. మనకు సుదూరంగా కనిపించని చంద్రగ్రహ ప్రాంతాల నుండి నమూనాలను సేకరించేందుకు 53 రోజులపాటు చంద్రు డిపై చైనా పరిశోధనలు, శాస్త్రీయ అధ్యయనాలు కొనసాగుతాయి. మానవ చరిత్రలో ఈ విధంగా సుదూర చంద్రగ్రహ ప్రాంతాల నుండి నమూనాలను సేకరించే కార్యక్రమం ఇదే మొదటిసారి అని చైనా నేషనల్ స్పేస్ అడ్మినిస్ట్రే షన్ (సిఎన్ఎస్ఎ) పేర్కొంది. దక్షిణ చైనా హైనన్ ద్వీపంలోని వెన్‌చాంగ్ అంతరిక్ష ప్రయోగ కేంద్రం నుండి లాంగ్ మార్చ్–5 వై 8 వాహకనౌక ఈ ప్రయోగ నౌకను విజయవంతంగా తీసుకువెళ్ళి నిర్ణీత కక్ష్యలోకి చేర్చింది. రెండు జతల సోలార్ ప్యానల్స్ చాలా చక్కగా తెరుచుకుని పనిచేయడం ప్రారంభిస్తున్నాయని సిఎన్ఎస్ఎ తెలిపింది.



ఏథెన్స్‌లో వామపక్ష విద్యార్థిసంఘాల ప్రదర్శన

అమెరికా యూనివర్సిటీల్లో నిరసనలకు మద్దతు

ఏథెన్స్ : పాలస్తినాకు అనుకూలంగా నిరసన ప్ర దర్శనలు చేస్తున్న అమెరికా విశ్వవిద్యాలయాల్లో విద్యార్థులకు మద్దతుగా గ్రీస్ రాజధాని ఏథెన్స్‌లో విద్యార్థులు నిరసన ప్రదర్శన జరిపారు. ఏథెన్స్ లోని అమెరికా దౌత్యకార్యాలయం దగ్గరకు వందలాదమంది విద్యార్థులు ప్రదర్శనగా బయ లుదేరి వచ్చారు. దౌత్యకార్యాలయం ఎదుట గుమిగూడి ఇజ్రాయిల్ వ్యతిరేక నినాదాలు ఇస్తూ నిరసన తెలియజేశారు. అనేక విద్యార్థి సంఘాలు సమన్వయంతో వ్యవహరించి ఈ మద్దతు ర్యాలీ నిర్వహించాయి. అమెరికాలోని వివిధ విద్యా లయాలలో విద్యార్థులు రెండు వారా లుగా పాలస్తినా ప్రజలకు అనుకూలం గా ప్రదర్శనలు చేస్తున్నారు. విద్యా ర్థులు టెంట్లు వేసుకుని అక్కడే బైఠా యించారు. దాంతో తరగతుల నిర్వహణకు కూడా తీవ్ర ఆటం కాలు వచ్చాయి. పోలీసులు ఇప్పటి వరకూ 900 మంది విద్యార్థులను అరెస్టు చేశారు. గా యూనివర్సిటీ అథారిటీలు కూడా విద్యార్థులను క్యాంపస్ నుండి సస్పెండ్ చేయడానికి పూనుకుంది. దాంతో ఈ విద్యార్థుల ఉద్యమం మరింత ఉద్ధృత రూపం దాల్చింది. పాలస్తినాపై దాష్టీకం ఆపా లనీ, ఇజ్రాయిల్‌ను అదుపు చేయాలని, ఆ దేశం లోని యూనివర్సిటీలతో సంబం ధాలు తెంచుకోవాలని కోరుతూ కొలంబియా, న్యూయార్క్, టెక్సాస్, హార్వార్డ్, జార్జ్ వాషింగ్టన్ సహా పలు చోట్ల విశ్వవిద్యాల యాల్లో విద్యార్థులు వేలాదిమంది ప్రదర్శ నలు చేస్తున్నారు.పోలీ సులు వారిని తీవ్రంగాఅణచి వేస్తున్నారు. ఈ అణచివేతకు వ్యతిరేకంగా ఏథె న్స్‌లోని వామపక్ష విద్యార్థి సంఘాల్లో తీవ్ర ఆగ్రహం పెల్లుబికింది. వేలాదిగా వారు అమెరికా దౌత్య కార్యాలయానికి చేరుకుని సామ్రాజ్యవాద విధానాలకు స్వస్తి చెప్పాలన డిమాండ్ చేశారు. ఇజ్రాయిల్ చేస్తున్న దారుణ అకృత్యాలకు గ్రీస్ ప్రభుత్వం కూడా వత్తాసు పలకడాన్ని వారు తీవ్రంగా వ్యతిరేకించారు. ఇజ్రాయిల్ యుద్ధ నేరాలకు యూరోపియన్ యూనియన్ పూర్తి మద్దతు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ అకృత్యాలు ఆపాలని వారు కోరారు. పాలస్తి నాను దేశంగా ప్రకటించాలనీ, రఫాలో ప్రజలకు పూర్తి రక్షణ కల్పించాలని విద్యార్థులు నినాదాలు చేశారు. తక్షణం మానవతా సహాయాన్ని పెంపొందించాలని కూడా వారు కోరారు.

టోరీల స్థానంలో లేబర్‌పార్టీ పాగా

లండన్ : లండన్ మేయర్ ఎన్నికలు, కౌన్సిల్ ఎన్నికలతోపాటు గురువారం బ్లాక్‌పూల్ పార్లమెంటరీ నియోజకవర్గానికి జరిగిన ఎన్నికల్లో టోరీ పార్టీ నుండి ఆ స్థానాన్ని లేబర్‌పార్టీ గెలుచుకుంది. దీంతో రాబోయే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో బ్రిటన్ ప్రధానమంత్రి రిషి సునాక్‌కు మరో పెద్ద ఎదు రుదెబ్బ తగిలింది. టోరీపార్టీ తన పార్లమెంటు స్థానాన్ని లేబర్‌పార్టీకి వదు లుకుంది. ఈ సందర్భంగా శుక్రవారంనాడు లేబర్‌పార్టీ నాయకుడు కైర్ స్టార్‌మర్ మాట్లాడుతూ, ఈ విజయం తమ పార్టీకి ఎంతో విలువైనది అన్నారు. బ్లాక్‌పూల్ సౌత్ స్థానంలో భూకంపం పుట్టించినీన ఈ గెలుపు తమ పార్టీకి ఈ ఏడాది ఎంతో ముఖ్యమైనదన్నారు. లేబర్‌పార్టీ అభ్యర్థి క్రిస్ వెబ్ 10,825 ఓట్లతో ఈ సీటు గెలుచుకోగా, టోరీ పార్టీ అభ్యర్థి 3,218 ఓట్లు వచ్చాయి. దీంతోపాటు లండన్ మేయర్ ఎన్నిక, కౌన్సిల్ ఎన్నిక కూడా జరుగుతున్నది. వీటి ఫలితాలు తర్వాత తెలుస్తాయి. ఇదిలా ఉండగా, తీస్ వ్యాలీ మేయర్ పదవికి జరిగిన ఎన్నికల్లో కన్జర్వేటివ్ పార్టీకి చెందిన అభ్యర్థి బెన్ హౌచెన్ తిరిగిన తన మేయర్ పదవిని నిలబెట్టుకు న్నారు. ఆయనకు 81,930 ఓట్లు రాగా, 18,789 మెజారిటీ వచ్చింది.

పాలస్తినా జర్నలిస్టులకు యునెస్కో ప్రెస్ ఫ్రీడమ్ అవార్డులు

గాజా : ఏడు నెల లుగా యుద్ధం, మానవ హననంతో రగిలిపోతున్న గాజా వార్తలను ఎప్పటిక ప్పుడు ప్రపంచానికి చేరవేస్తూ ప్రాణత్యా గాలు చేస్తున్న పాల స్తినా జర్నలిస్టులకు యునెస్కో ప్రెస్ ఫ్రీడమ్ అవార్డులు ప్రకటించింది. భయంకరమైన ఒత్తిడిమధ్య పాలస్తినా జర్నలిస్టులు మానవ హృదయాలను కదిలించే కథనాలను గాజా నుండి ప్రపంచానికి అందజేస్తున్నారు. ఇప్పటివ రకూ గాజాలో 143 మంది జర్నలిస్టులు, వారి సిబ్బంది మరణించారు. ఇంటర్నేషనల జ్యూరీ ఆఫ్ మీడియా ప్రొఫెషనల్స్ ఛైర్మన్ మౌరిసియో వైబెల్ మాట్లాడుతూ, గాజాలో పాలస్తినా జర్న లిస్టుల త్యాగాలను, వారి కష్టాన్ని ఈ సంక్షోభ సమయంలో ప్రపంచం గుర్తించవలసిన అవ సరం ఉందని అన్నారు. వారు ఎంతో ధైర్యసాహసాలతో ప్రాణాలు బలిపెడుతూ వార్తలు ప్రపంచానికి అందజేస్తున్నారని, మానవత్వంగల మనుషులుగా మనం వారికి ఎంతో రుణపడి ఉన్నామని అన్నారు. ఇజ్రాయిల్‌పై హమాస్ ఉగ్రవాదులు గత ఏడాది అక్టోబరు 7వ తేదీన దాడి చేసి 1200 మందిని చంపారు. మరో 250 మందిని బందీలుగా తీసుకుపోయారు. తర్వాత అక్టోబరు 31 నుండి గాజాలో ఇజ్రాయిల్ యుద్ధం ప్రారభించింది. అప్పటినుండీ మర ణించిన 143 మంది జర్నలిస్టులలో 97 జర్నలిస్టులు పాలస్తీనియన్ జర్నలిస్టులే ఉన్నారు. ఈ విలయంలో ఇప్పటివరకూ 34,500 మంది సామాన్య ప్రజలు మరణించారు. 77,600 మంది గాయపడ్డారు. 3.80 లక్షల ఇళ్ళు నేలమట్టమయ్యాయి. 20 లక్షలమంది ప్రజలు నిరా శ్రయులయ్యారు. 15 లక్షలమంది రఫాలో తలదాచుకుంటున్నారు. ఇంకా ఇప్పటికీ యుద్ధం కొనసాగుతున్నది. మరోవైపు శాంతి చర్చలు జరుగుతున్నాయి. హమాస్ నాయకత్వం రాబోయే రెండు రోజుల్లో కైరో సమావేశంలో శాంతి ప్రతిపాదనపై తమ నిర్ణయం చెప్పను న్నది. ఐతే సవరణలు లేకుండా ఈ ఒప్పందాన్ని అంగీకరించబోమని హమాస్ ప్రకటించగా, ఒప్పందం కుదిరినా కుదరకపోయినా రఫాపై తాము దాడి చేస్తామని ఇజ్రాయిల్ ప్రధాన మంత్రి నేతన్యాహూ ప్రకటించారు.

బ్రెజిల్‌లో కుప్పకూలిన డ్యామ్ : 30 మంది మృతి

రియోడీ జెనేరో : దక్షిణ బ్రెజిల్‌లో డ్యామ్ కూలిపోవడంతో 30 మంది మరణించారు. మరో 60 మంది గల్లంతయ్యారు. రియో గ్రాండే డోసల్ రాష్ట్రంలో ఈ ఘటన జరిగింది. గతనెలలో బ్రెజిల్‌లో భారీగా వర్షాలు కురిశాయి. వర్షాలు, వరదల ఉధృతి తగ్గుము ఖం పట్టిన కొద్దిరోజుల తర్వాత ఈ డ్యామ్ కూలిపోవడంతో తీవ్ర అ నర్థం వాటిల్లింది. ఆరు అడుగుల వెడల్పున డ్యామ్ ఆకస్మికంగా బ ద్దలైపోయింది. బెంటో గోకాల్వెస్, కోటిపొరు మున్సిపాలిటీ ప్రాం తాలమధ్య ఉన్న ఈ డ్యామ్ కూలిపోవడంతో అప్పటికే భారీ వరద లతో అతలాకుతలమైన ఆ ప్రాంతం ఈ మానవ విలయంతో మరి న్ని సమస్యల్లో కూరుకుపోయింది. నీళ్ళమధ్యలో చిక్కుకుపోయిన ప్రజలను హెలికాప్టర్ల ద్వారా సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నా రు. కాండెలారియా మున్సిపాలిటీ పరిధిలో ప్రాంతం నీట మునిగి పోవడంతో ప్రజలు ఇళ్ళ పై కప్పులు ఎక్కి కూర్చుని ప్రాణాలు కాపాడుకున్నారు. సుమారు 15,000 మంది ప్రజలు భయంతో ఆ చుట్టుపక్కల ఇళ్ళనుండి దూరంగా పారిపోయారు. గడచిన శనివా రం నుండి రాష్ట్రవ్యాప్తంగా 5,00,000 మంది ప్రలు విద్యుత్ సర ఫరా నిలిచిపోవడంతో అంధకారంలో కాలం వెళ్ళదీస్తున్నారు. దే శాధ్యక్షుడు లులా డసిల్వా ఆ ప్రాంతాన్ని సందర్శించి కేంద్రం నుం డి పూర్త సహాయం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ వరదలు, వర్షాలవల్ల మరణించినవారి సంఖ్య 200కు పెరిగింది. నైరోటీలో కూడా డ్యాం పగిలిపోయింది. 90 మంది గల్లంతయ్యారు. రెండు లక్షలమంది నిరాశ్రయులయ్యారు. దేశంలోని 33 కౌంటీలలో ఉన్న 178 డ్యామ్‌ల చుట్టూ ఉన్న నివాసిత ప్రజలు ఖాళీ చేసి వెళ్ళి పోవాలని ప్రభుత్వం ముందస్తు ఆదేశాలు జారీ చేసింది.

వాతావరణ మార్పులపై అమెరికా-చైనా చర్చలు

వాతావరణ మార్పుల సమస్యపై అమెరికా–చైనా మధ్య చర్చలు జరుగుతాయి. ఈనెల 8 నుండి 10వ తేదీ వరకూ వాషింగ్టన్‌లో ఈ చర్చలు జరుగుతాయని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఒకవైపు వాణిజ్య పోటీ, యుద్ధ వాతావరణం నెలకున్న తరుణంలో అమె రికా వాతావరణ మార్పుల దౌత్యవేత్త జాన్ పోడెస్టా, చైనా వాతావ రణ మార్పుల దౌత్యవేత్త లియు ఝెన్‌మిన్‌లు ఈ చర్చలకు సిద్ధమ వుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా వాతావరణంలో తీవ్ర మార్పులు రావటానికి ప్రధాన కారణం ఈ రెండు దేశాలే. ఈ రెండు దేశాల నుంచి వెలువడుతున్న కాలుష్యం, ప్రపంచానికి సమస్యగా మారింది. దీనిపై రెండు దేశాల ప్రతినిధులు చర్చించి ఒక నిర్ణయం తీసుకోనున్నారు. సాంకేతికంగా కాలుష్యాన్ని తగ్గించేందుకు కొత్త ఆవిష్కరణలు చేయటం కూడా ఇందులో ఒక భాగం. ఈ ఏడాది ఇప్పటికే చాలా దేశాల్లో వరదలు, వర్షాలు, తీవ్ర వడగాలులు, టోర్నడో తుపానులు, భూకంపాలు, అగ్నిపర్వతాలు బద్దలు కావటం వంటి దారుణ మైన ప్రకృతి వైపరీత్యాల సంఖ్య పెరిగిపో యింది. వాతావరణ మార్పులవల్లే ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తు న్నాయని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. సిమెంటు తయారీ పరిశ్ర మలవల్ల వాతావరణానికి తీవ్ర నష్టం జరుగుతోంది. వేలాది విమా నాలు ప్రతిరోజూ ఆకాశంలో సంచరించటం వల్ల 3 శాతం మేరకు గాలి కాలుష్యం పెరుగుతోంది.

అమిత్ షాపై కేసు నమోదు

(మొదటి పేజీ తరువాయి)

ప్రకారం ఎన్నికల ప్రచారంలో పిల్లలను సభ వేదికపై అనుమతించవద్దు. అయితే అందుకు విరుద్ధంగా పాతబస్తీలో నిర్వహించిన బిజెపి సభలో పిల్ల లను వేదికపై రప్పించి వారితో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ విషయం తెలుసుకున్న నిరంజన్ ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదుతో పాటు సభలో పాల్గొన్న పిల్లల ఫోటోలను ఇతర ఆధారాలను అందించారు. వీటిని పరిశీలించిన సిఇఒ అమిత్ షాతో పాటు వేదికపై పాల్గొన్న మరో ఐదుగురు బిజెపి నేతలపై కేసు నమోదు చేయాలని హైదరాబాద్ పోలీసు కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డికి ఆదేశాలు జారీ చేయడంతో మొఘల్‌పురా పోలీ సులు కేసు నమోదు చేశారు.

వీడిన ఉత్కంఠ (మొదటి పేజీ తరువాయి)

కలెక్టరేట్ కార్యాలయానికి పెద్ద ఎత్తున ఎన్‌డిఎ కూటమిలోని నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు. అదే విధంగా గాంధీ కుటుంబానికి అత్యంత సన్నిహితుడైన కిషోరిలాల్ శర్మ కూడా ఆమేథీ లోక్‌సభ స్థానం నుంచి నామినేషన్ వేశారు. ఇదిలా ఉండగా, గురువారమే రాయ్‌బరేలి నుంచి తమ అభ్యర్థిగా దినేష్ ప్రతాప్‌ను ఎంపికచేసింది. 2019లో జరిగిన ఎన్ని కల్లో సోనియాచేతిలో ఆయన ఓటమి పాలయ్యారు.

విఠల్ ఎన్నిక చెల్లదు (మొదటి పేజీ తరువాయి)

జస్టిస్ కె.లక్ష్మణ్ శుక్రవారం సంచలన తీర్పు చెప్పారు. ఆదిలాబాద్ స్థానిక సంస్థల నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్సీగా 2022లో ఎన్నిక య్యారు. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున పాతిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి నామి నేషన్ దాఖలు చేశారు. అయితే, తన తన సంతకాన్ని ఫోర్జరీ చేసి నామినే షన్ ఉపసంహరణ చేయించారంటూ రాజేశ్వర్‌రెడ్డి ఆ వెంటనే హైకోర్టులో ఎలక్షన్ పిటిషన్ దాఖలు చేశారు. విఠల్ ఎన్నిక అక్రమమని, తానే ఎమ్మె ల్సీగా ఎన్నికైనట్లు ప్రకటించాలని కోరారు. పిటిషనర్ సంతకాన్ని ఫోర్జరీ చేశారో లేదో తేల్చేందుకు హైకోర్టు ఆ పత్రాలను కేంద్ర ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపింది. ఫోరెన్సిక్ ల్యాబరేటరీ నివేదికలో రాజేశ్వర్‌రెడ్డి సంతకాన్ని ఫోర్జరీ చేశారని తేలింది. ఈ వ్యవహారంపై ఇరుపక్షాల వాదనల తర్వాత హైకోర్టు గతంలోనే తీర్పును రిజర్వులో పెట్టింది. శుక్రవారం వెలువరిం చిన తీర్పులో దండె విఠల్ ఎమ్మెల్సీ ఎన్నిక రద్దుతోపాటు ఆయనకు రూ.50 వేలు జరిమానాను కూడా విధించింది.

పునాదులు (మొదటి పేజీ తరువాయి)

కొట్టివేసిన సందర్భంగా ధర్మాసనం రాజీ పద్ధతుల్లో వారికి నాలుగు మంచి మాటలు చెప్పింది. ''బలమైన వివాహబంధానికి పునాదులు సహనం, సర్దుబాటు ధోరణి, ఇతరులను గౌరవించడమే. జీవితభాగస్వాములు ఇద్దరూ పరస్పరంచేసే తప్పులను కొంతవరకూ భరించడం ప్రతి వివాహ బంధంలోనూ సహజసిద్ధంగా అంతర్గతంగా ఉండేదే. చిన్న చిన్న తగా దాలు, ఆగ్రహాలు, వైరుధ్యాలను భూతద్దంలో పెద్దవిగా చేసి దాంపత్య జీవి తాన్ని అసంతృప్తికి గురిచేసుకోకూడదు, సంసారాన్ని స్వర్గసీమగా మార్చు కోవాలి'' అని సుప్రీంకోర్టు ధర్మాసనం ఆ దంపతులకు మంచి మాటలు చెప్పింది. వివాహిత మహిళకు చెందిన సన్నిహిత బంధువులు, ఆమె తల్లి దండ్రులు సమస్యను పరిష్కరించడానికి బదులుగా పెద్ద సమస్యగా మార్చే స్తున్నారనీ, అల్పమైన సమస్యలను వారి చర్యల ద్వారా వివాహబంధాన్ని పూర్తిగా నాశనం చేసే పరిస్థితులకు తీసుకువస్తున్నారని న్యాయస్థానం అనే కసార్లు ఇప్పటికే స్పష్టం చేసింది. తల్లిదండ్రులు, బంధువులే పోలీసులుగా ఒక మహిళ తన మనసులో భావిస్తుందనీ, పోలీసులే సకల పాపాలకూ విరుగుడు మంత్రంగా భావిస్తుందని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఒక్క సారి ఆ విధంగా ఆమె సమస్యలు పోలీసుల దృష్టికి వెళ్ళిన తర్వాత భాగ స్వాములు ఆత్మపరిశీలన చేసుకోవడంద్వారా తిరిగి సర్దుబాటు చేసుకునే అవకాశాలు ఉన్నాగానీ ఒక్కొక్కసారి వారే పరిస్థితిని నాశనం చేస్తున్నారని ధర్మాసనం ఆవేదన వ్యక్తం చేసింది. అందువల్ల పోలీసు యంత్రాంగాన్ని కట్టకడపటి ప్రత్నామ్నాయంగా భావించాలని హితవు పలికింది.

ఘన నివాళ్లి (మొదటి పేజీ తరువాయి)

ఆందోళనకారుడుగా పార్టీ నాయకుడుగా ఆయన సేవలు మరవలేని సుధా కర్ రెడ్డి పేర్కొన్నారు. అతుల్ కుమార్ అంజాన్‌కు జోహార్లు అర్పిస్తూ ఆయ న సతీమణి భారతికి సానుభూతిని తెలియజేశారు. మాజీ ఎంపి అతుల్ కుమార్ అంజాన్ మరణం చాలా బాధకరమని సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ అన్నారు. తన సహచారుడుగా అత్యంత సన్నితంగా పని చేసిన ఆయన భౌతికంగా దూరంగా కావడం కలిచివేసిందన్నారు.

అంజాన్ మరణం సిపిఐకి తీరని లోటు : చాడ వెంకటరెడ్డి

అతుల్ కుమార్ అంజాన్ మృతి చెందడం అత్యంత బాధాకరమని, ఆయన మరణంసీపీఐకి తీరని లోటని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు. అంజాన్‌కు మృతి పట్ల సంతాపాన్ని ప్రకటించిన ఆయన వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు. సీపీఐ జాతీయ నాయత్వం ఆయన కుటుంబానికి ఎప్పుడూ అండగా ఉంటుందని చాడ వెంకటరెడ్డి తెలిపారు.

అంజాన్ సేవలు మరవలేనివి : కూనంనేని సాంబశివరావు

సిపిఐ జాతీయ కార్యదర్శి , ఆల్ ఇండియా కిసాన్ సభ జాతీయ ప్రధాన కార్యదర్శి అతుల్ కుమార్ అంజాన్ మరణం పట్ల సిపిఐ రాష్ట్ర కార్యదర్శి , ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. అంజాన్ మృతి పట్ల సిపిఐ తెలంగాణ రాష్ట్ర సమితి తరపున ప్రగాఢ సంతా పాన్ని, వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు. అదే విధంగా మహబూబాబాద్‌లో జరిగిన సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కెళ్ళపల్లి శ్రీనివాసరావు భాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారథి, కొత్తగూడెం జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, ములుగు జిల్లా తోట మల్లికార్జునరావు తదితరులతో కలిసి కూనంనేని నివాళి అర్పించారు.

నిరుపేదప్రజలకు తీరని లోటు : తెలంగాణ రైతు సంఘం

అతుల్ కుమార్ అంజాన్ మరణం దేశ రైతాంగానికి, నిరుపేద ప్రజలకు తీరని లోటని, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నేతలు అన్నారు. అతుల్ కుమార్ అంజన్ చిత్రపటానికి తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం వైవి కృష్ణా రావు కార్యాలయంలో రిటైర్డ్ ప్రొఫెసర్ సోమా మర్గ, రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ, మాజీ ఎమ్మెల్యే , ఉజ్జినియాదిగిరి రావు మాజి ఎమ్మెల్యే, ఎం వెంకటేశ్వర్లు, హరిబాబు, శారద హరిత తదితరులు పూలమాలాలు వేసి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘట్టించారు. అతుల్ కుమార్ కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు అనంతరం. అతుల్ కుమార్ అంజన్ ఆశయాలను సాధిస్తామని ప్రతిజ్ఞ చేశారు.

మగ్దుం భవన్‌లో నివాళి

సిపిఐ జాతీయ కార్యదర్శి అతుల్ కుమార్ అంజాన్‌కు సిపిఐ రాష్ట్ర కార్యా లయం మఖ్దూంభవన్‌లో పలువురు సిపిఐ నేతలు ఘనంగ నివాళ్లు అర్పిం చారు. గురువారం ఆయన చిత్రపాటానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పశ్య పద్మ, ఇటి నర్సింహ్మ, హైదరాబాద్ జిల్లా పార్టీ కార్యదర్శి ఎస్.చాయాదేవి, సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమీషన్ సభ్యులు వి. యాదగిరి రావు, డి.హెచ్.పిఎస్. నాయకులు ఎ. రాజ్కుమార్, శ్రీనివాసు నాయుడు, డాక్టర్ మర్ల సోముసుందర్, ఆఫీస్ కార్యదర్శి ఎ. గోవిందరావు, బోయ శ్రీరా ములు, శ్రీనివాసమూర్తి, అంజయ్య, నర్సింహ్మలు పూల మాలాలు వేసి శ్రద్ధాంజాలి ఘటించారు.

ప్రజాస్వామిక ఉద్యమానికి తీరని లోటు : ఎఐకెఎస్

చాలా కాలంగా క్యాన్సర్‌తో బాధపడుతున్న అతుల్ కుమార్ అంజన్ మృతి భాధాకరమని అఖిలభారత కిసాన్ సభ (ఎఐకెఎస్) నాయకులు హన్నన్ మొల్లా పేర్కొన్నారు. అతుల్ కుమార్ మృతి పట్ల ఆయన సంతాపాన్ని యన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

సిపిఐ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ సంతాపం

అఖిల భారత కిసాన్ సభ (ఎఐకెఎస్) జాతీయ ప్రధాన కార్యదర్శి,సిపిఐ జాతీయ కార్యదర్శివర్గ సభ్యులు అతుల్ కుమార్ అంజాన్ మరణంపట్ల సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ ప్రగాఢ సంతాపం తెలిపారు.అతుల్ కుమార్ అంజన్ విద్యార్థి దశ నుండే కమ్యూనిస్టు భావజాలంపట్ల ఆకర్షి తులై విద్యార్థి నాయకుడిగా పలు బాధ్యతలు అత్యంత సమర్ధవంతంగా నిర్వ ర్తించారన్నారు.

అతుల్ కుమార్ మరణం పేద ప్రజలకు తీరని లోటు

సీపీఐ జాతీయ కార్యదర్శి వర్గ సభ్యులు, అఖిల భారత కిసాన్ సభ జాతీయ ప్రధాన కార్యదర్శి అతుల్ కుమార్ అంజాన్ మృతి పట్ల సిపిఐ రాష్ట్ర కార్యా దర్శి వర్గ సభ్యులు ఎన్. బాలమల్లేష్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆయన మరణంలో దేశంలోని నిరు పేదల ప్రజలతో పాటు రైతాంగానికి తీరని లోటన్నారు. అతుల్ కుమార్ అంజాన్ మరణం పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

అంజాన్ కన్నుమూత

(మొదటి పేజీ తరువాయి)

అందుకున్న అంజాన్ 1995లో జరిగిన 16వ కాంగ్రెస్ (ఢిల్లీ)లో జాతీయ కార్యదర్శివర్గ సభ్యుడిగా ఎన్నికయ్యారు. చివరి వరకూ ఆయన అదే హోదాలో కొనసాగారు. అంజాన్ నాయకత్వంలో 'ప్రభుత్వ ప్రైవేటు పాఠశా లలు, కాలేజీలలో ఒకే రకమైన విద్యను విద్యార్థులకు అందించాలి. ఎలాంటి తేడా ఉండటానికి వీల్లేదు' అంటూ బెనారస్ నుండి డెహ్రాడూన్ వరకు సైకిల్ యాత్ర జరిగింది. డెహ్రాడూన్‌లో ధూన్ స్కూల్‌ను ఘెరావ్ చేసిన సమయంలో పోలీసు లాఠీ దెబ్బలకు తీవ్రంగా గాయపడ్డారు. 'జాబ్ లేదా జైల్' అన్న డిమాండ్‌పై దేశవ్యాప్తంగా జరిగిన విద్యార్థి యువకుల ఆందోళనలో అంజా న్‌ది ప్రముఖమైన పాత్ర. విద్యార్థి ఉద్యమాలతోపాటు, రైతాంగ పోరాటా ల్లోనూ ఆయన చురుగ్గా పాల్గొన్నారు. 1997లో అఖిల భారత కిసాన్ సభకు ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. 2001, 2006, 2010, 2016 సంవ త్సరాల్లో జరిగిన మహాసభల్లోనూ ఆ పదవిని నిలబెట్టుకున్నారు. రైతు సంక్షేమం పట్ల అంకితభావం ఉన్న అంజాన్, వారి అభ్యున్నతికి విశేషంగా కృషి చేశారు. స్వామినాథన్ కమిషన్‌లో రైతుల తరఫున ఉన్న ఏకైక సభ్యుడు ఆయనే కావడం గమనార్హం. రైతులు పండించే పంటకు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి) వంటి అనేక అ

పోలింగ్	ఏప్రిల్ 19	ఏప్రిల్ 26	మే 7	మే 13	మే 20	మే 25	జూన్ 1	ఓట్ల లెక్కింపు
సీట్లు	102	89	94	96	49	57	57	జూన్ 4

నాడు అభిమాని.. నేడు ప్రత్యర్థి

ఆసక్తి రేపుతున్న మోదీ–శ్యామ్ రంగీలా పోటీ

రాజస్థాన్‌లోని పిలిబంగా పట్టణ సమీపంలోని మనక్తేరి గ్రామానికి చెందిన శ్యామ్ రంగీలా ఒకప్పుడు ప్రధాని నరేంద్ర మోదీ వీరాభిమాని. తన మిమిక్రీ నైపుణ్యంతో అందరి దృష్టినీ ఆకట్టుకుంటున్న ఆయన చాలా సందర్భాల్లో కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీతోపాటు, మోదీని కూడా అనుకరించాడు. 'ది గ్రేట్ ఇండియన్ లాఫ్టర్ చాలెంజ్'తో ఆయన మిమిక్రీ మరింత ప్రాచుర్యం పొందింది. 2017లో మోదీ పాత్రతో రంగీలా కెరీర్ ఒక్కసారిగా కొత్త మలుపు తిరిగింది. సోషల్ మీడియాతోపాటు, వివిధ ప్లాట్‌ఫామ్స్‌లో ఆయన ప్రదర్శనలు జోరందుకున్నాయి. అయితే, మోదీకి అభిమానిగా ఉన్న రంగీలా, క్రమంగా తన వైఖరిని మార్చుకున్నాడు. ఈసారి సార్వత్రిక ఎన్నికల్లో వారణాసి నుంచి ఏకంగా మోదీపైనే పోటీకి దిగేందుకు సిద్ధమయ్యాడు. స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేయనున్నట్టు ప్రకటించిన రంగీలా, తనలో వచ్చిన మార్పు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పట్ల ప్రజల్లో ఉన్న అసంతృప్తికి నిదర్శనమని వ్యాఖ్యానిస్తున్నాడు. గత పదేళ్ల కాలంలో, దేశంలో చోటు చేసుకున్న మార్పులను హైలైట్ చేస్తూ, మోదీ వైఫల్యాలను ప్రజల దృష్టికి తీసుకెళతానని రంగీలా ప్రకటించాడు. మొత్తం మీద ఈ కమెడియన్, మిమిక్రీ కళాకారుడు ఎన్ని ఓట్లు సంపాదించుకుంటాడో చూడాలి.

వాక్ స్వాతంత్ర్యానికి కళ్లెం!

గత పదేళ్లుగా దేశంలో వాక్ స్వాతంత్ర్యానికి గండిపడిందని ప్రతిపక్ష పార్టీలు ఆరోపిస్తునే ఉన్నాయి. ఇక సార్వత్రిక ఎన్నికల వేళ పరిస్థితి మరింత విషమించింది. 'ప్రీ స్పీచ్ కలెక్టివ్ ఆర్గనైనేషన్' అధ్యయనం ప్రకారం, గత మూడు నెలల కాలంలో కనీసం 134 స్వేచ్ఛా ప్రసంగ ఉల్లంఘనలు జరిగాయి. దేశంలో స్వేచ్ఛా వాక్ స్వాతంత్ర్యం ప్రమాదకరమైన అగాధంలో పడిపోయింది. జర్నలిస్టులు, విద్యావేత్తలు, యూట్యూబర్లు, విద్యార్థులు.. ఇలా అన్ని వర్గాలకూ వాక్ స్వాతంత్ర్యం లేకుండాపోతున్నది. 'క్రాసింగ్ ది లైన్' పేరుతో విడుదలైన ఈ నివేదికలో వాస్తవ పరిస్థితులు దర్శనమిస్తున్నాయి. నిజంగానే పరిధులు దాటి మాట్లాడుతున్న వారిపై కేసులుపెట్టడం, చర్యలు తీసుకోవడం తప్పు కాదు. అది అవసరం కూడా. కానీ, విమర్శలను సహించలేక, సూచనలను స్వీకరించలేక, మత ఉన్మాదంతో ఊగిపోతూ, ప్రశ్నించే గొంతుకలను నొక్కడానికి జరుగుతున్న ప్రయత్నాలు మాత్రం క్షమార్హం కాదు. అరెస్టులు, సెన్సార్‌షిప్‌లు ఎవరి ప్రోద్బలంతో జరుగుతున్నాయన్నది బహిరంగ రహస్యం.కొంత మంది రాజకీయ ప్రత్యర్థులపై న్యాయ వ్యవస్థను కూడా ప్రయోగించడానికి మోదీ సర్కారు ప్రయత్నిస్తున్నదన్న విమర్శలు లేకపోలేదు. ఇప్పటివరకు జరిగిన 36 అరెస్టు కేసులు, 36 సెన్సార్షిప్ కేసులు, 24 ఇంటర్నెట్ నియంత్రణ కేసులు, 13దాడుల కేసులు, ఏడు న్యాయవిచారణ కేసులు దేశంలో వాక్ స్వాతంత్ర్యానికి కళ్లెం పడిందనే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి.

'గాంధీల' కంచుకోట రాయ్‌బరేలీ

దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ అల్లుడు, మాజీ ప్రధాని ఇందిరా గాంధీ భర్త, మరో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ తండ్రి ఫిరోజ్ గాంధీ లోక్‌సభకు జరిగిన తొలి ఎన్నికల్లో విజయం సాధించిన ఉత్తర ప్రదేశ్‌లోని రాయ్‌బరేలీ నియోజకవర్గం ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నది. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, రాజీవ్ గాంధీ కుమారుడు రాహుల్ గాంధీ ఈ నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని నిర్ణయించడంతో, చివరి క్షణాల వరకూ కొనసాగిన ఉత్కంఠకు తెరపడింది. ఫిరోజ్ గాంధీ ఈ నియోజకవర్గంలో వేసిన బలమైన పునాదులను ఆధారంగా చేసుకొని, ఆయన సతీమణి, మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 1967, 1971, 1980 సంవత్సరాల్లో ఈ నియోజకవర్గం నుంచి గెలుపొందారు, ఆ ఒరవడిని గాంధీ కుటుంబ సన్నిహితులు, స్నేహితులు కొనసాగించారు. ఇందిరా గాంధీ 1980లో రాయ్‌బరేలీతోపాటు తెలంగాణలోని మెదక్ నుంచి కూడా పోటీ చేశారు. రెండు స్థానాల్లోనూ గెలుపొందిన ఆమె, మెదక్ నుంచే కొనసాగాలని నిర్ణయించుకున్నారు. ఫలితంగా రాయ్‌బరేలీలో ఉప ఎన్నిక అనివార్యంకాగా, అరుణ్ నెహ్రూ పోటీచేసి, గెలిచారు. ఆ తర్వాత 1984 లోనూ ఆయన ఆ స్థానాన్ని పదిలం చేసుకున్నారు. దివంగత ప్రధాని రాజీవ్ గాంధీకి కుడిభుజంగా ఉన్న అరుణ్ నెహ్రూ నుండి, మరొక గాంధీ బంధువు షీలా కౌల్ వరకు, రాయ్‌బరేలీ నుంచి గాంధీ కుటుంబ సభ్యులు. సహాయకులు అనేకమంది లోక్‌సభకు ఎన్నికయ్యారు. ఫిరోజ్ గాంధీ మరణానంతరం 1960లో జరిగిన ఉప ఎన్నికలో కాంగ్రెస్‌కు చెందిన ఆర్‌పి సింగ్‌సింగ్, 1962లో మరో కాంగ్రెస్ నాయకుడు బైజ్ నాథ్ కురీల్ ఈ స్థానాన్ని దక్కించుకున్నారు. కాగా, ఇందిరా గాంధీ అత్త షీలా కౌల్ 1989, 1991 సంవత్సరాల్లో ఈ స్థానానికి ప్రాతినిధ్యం వహించారు. 1999లో, సోనియా గాంధీ రాయ్‌బరేలీ నియోజకవర్గానికి మారే వరకూ గాంధీలకు సన్నిహితంగా ఉండే మరో స్నేహితుడు సతీష్ శర్మ ప్రాతినిధ్యం వహించారు.

1977లో ఎమర్జెన్సీ నేపథ్యంలో, జనతా పార్టీకి చెందిన రాజ్ నారాయణ్ అప్పటి ప్రధాని ఇందిరా గాంధీని ఓడించారు. 1996, 1998 సంవత్సరాల్లో జరిగిన ఎన్నికల్లో బిజెపికి చెందిన అశోక్ సింగ్ గెలుపొందారు. ఈ మూడు సందర్భాలను మినహాయిస్తే, కాంగ్రెస్ పార్టీకి రాయ్‌బరేలీ నిరంతరం అండగా నిలిచింది.

సోనియా గాంధీ ఎన్నికల రాజకీయాలలోకి ప్రవేశించిన తర్వాత 1999లో పొరుగున ఉన్న అమేథీ లోక్‌సభ స్థానం నుండి పోటీచేశారు. ఆ స్థానం నుంచి అంతకు ముందు ఆమె భర్త, రాజీవ్ గాంధీ ప్రాతినిధ్యం వహించారు. కాగా, తన కుమారుడు రాహుల్ గాంధీ రాజకీయ అరంగేట్రం కోసం 2004లో అమేథీ నుంచి రాయ్‌బరేలీకి మారారు. అప్పటి నుంచి 2019 మధ్య నాలుగు సార్లు ఆమె రాయ్‌బరేలీ నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. అయితే క్రమంగా ప్రత్యర్థులపై సోనియా గెలుపు తేడాలు తగ్గడం మొదలైంది. ఆమె 2019 ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి స్మృతి ఇరానీ చేతిలో సుమారు 50,000 ఓట్ల తేడాతో పరాజయాన్ని చవిచూశారు.

ఈ పరిణామాల నేపథ్యంలో, గత ఎన్నికల్లో వాయనాడ్‌తోపాటు అమేథీలో కూడా పోటీ చేసిన రాహుల్‌ను ఇప్పుడు, రాయ్‌బరేలీకి మార్చడంలో వెనుక ఉన్న రాజకీయ కోణం ఏమిటనేది ఆసక్తి రేపుతున్నది. రాయ్‌బరేలీ ప్రజలకు ఎంతో భావోద్వేగ వీడ్కోలు సందేశాన్ని పంపిన సోనియా గాంధీ, తన కుటుంబానికి ఎప్పుడూ అండగా ఉంటారన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ఆ సెంటిమెంట్ రాహుల్ గాంధీకి కలసి రావచ్చని కాంగ్రెస్ వర్గాలు ఆశిస్తున్నాయి. ఓటర్లు ఏ విధంగా స్పందిస్తారో చూడాలి.

మూడో దశకు యుపి రెడీ

ఉత్తరప్రదేశ్ (యుపి) మరోసారి ఓటింగ్‌కు సిద్ధమవుతున్నది. దేశంలోని మొత్తం 80 స్థానాలకుగాను, గత నెల 19న జరిగిన మొదటి విడతలో 8, ఆతర్వాత 26వ తేదీ నాటి రెండో విడతలో మరో 8 స్థానాలకు పోలింగ్ జరిగింది.

ఈనెల 7న మూడో విడతలో 10 నియోజకవర్గాలు, సంభాల్, హత్రాస్, ఆగ్రా, ఫతేపూర్ సిక్రీ, ఫిరోజాబాద్, మైన్‌పురి, ఎటా, బదౌన్, బరేలీ, అయోన్లాలో ఎన్నికలు జరుగుతాయి. కేంద్రంలో ఏ పార్టీ అధికారంలోకి వచ్చేదీ నిర్ణయించే బలమైన రాష్ట్రాల జాబితాలో యుపి అగ్రస్థానంలో ఉంది. అందుకే, అక్కడ పరిస్థితులు ఎలా ఉన్నాయనే అంశం నుంచి పోలింగ్ సరళి వరకూ ప్రతి అంశం పైనా ఆసక్తి నెలకొనడం సహజం. రాష్ట్రంలో బలంగా ఉన్న బిజెపితో కాంగ్రెస్ నేతృత్వంలోని 'ఇండియా' కూటమి ఢీ కొంటున్నది. ఇటీవల కాలంలో ప్రధాని నరేంద్ర మోదీ, యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్‌ల గ్రాఫ్ పడిపోతున్నదని, ఇది 'ఇండియా'కు అనుకూలించే అంశమని అంటున్నారు. మాజీ ముఖ్యమంత్రి మాయావతి నేతృత్వంలోని బహుజన సమాజ్ పార్టీ (బిఎస్‌పి) అధికారంలోకి వచ్చే అవకాశం దాదాపుగా లేదు. అయితే, ఈ పార్టీ ఎన్ని సీట్లు సంపాదించుకుంటుంది? ఎవరి ఓట్లు చీల్చుకుంటుం ది? అనేది చూడాలి. కాగా, మొదటి దశలో సహారాన్‌పూర్, కైరానా, ముజఫర్ నగర్, బిజ్నోర్, నగీనా, మొరాదాబాద్, రాంపూర్, పిలిభిత్ నియోజకవర్గాల్లో పోలింగ్ జరగ్గా, కేవలం 57.61 శాతం ఓటింగ్ సాధ్యమైంది.ఇక రెండో దశలో మీరట్, ఘజియాబాద్, అమ్రోహా, బాగ్పత్, గౌతమ్ బుద్ధ నగర్, బులంద్‌షహర్, అలీఘర్, మథురలలో పోలింగ్ జరిగింది. ఈ దశలో దాదాపు 57 శాతం ఓటింగ్ నమోదైంది. రెండు పర్యాయాలు ఓటింగ్ చాలా నిరాశాజనకంగా ఉండగా, మూడో విడత పుంజుకునే అవకాశం ఉండవచ్చని అంటున్నారు. వివిధ రాజకీయ పార్టీలు కూడా ఇదే ఆశతో ఉన్నాయి. ఓటర్ల ఆలోచనలు, అభిప్రాయాలు మాత్రం గోప్యంగానే ఉన్నాయి.

పైన జై శ్రీరాం... లోపల రిజర్వేషన్లకు రాం రాం..

మంత్రి పొన్నం ప్రభాకర్

ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి: బిజెపి పైన జై శ్రీరాం అంటూనే లోపల రిజర్వేషన్లకు రాంరాం చెప్పే కుట్ర చేస్తోందని రాష్ట్ర బిసి, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కరీంనగర్ పట్టణంలోని రేకుర్తి చౌరస్తాలో ఎన్నికల ప్రచారం లో భాగంగా ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్ కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావు, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్‌లతో కలిసి మాట్లాడారు. ప్రజలందరి ఆశీర్వాదంతోనే రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందన్నారు.

గత పదేళ్లలో కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఎంతమందికి డబుల్ బెడ్‌రూంలు కట్టించారని ప్రశ్నించారు. ఎన్నికలు అయిపోగానే గత పదేళ్లలో ఇవ్వని రేషన్ కార్డులు ఇస్తామన్నారు. కొత్త పెన్షన్లు, పాత పెన్షన్లు రూ.4 వేలకు పెంచుతామన్నారు. నియోజకవరగానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని తెలిపారు. బిజెపి, బిఆర్ఎస్‌లకు ఓటు వేసి వృధా చేసుకోవద్దన్నారు. జిల్లా మంత్రి గా, ఎమ్మెల్యేలతో పాటు రాజేందర్ రావు అభివృద్ధిలో సహకారంగా ఉంటారని, ఎంపిగా గెలిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. బిఆర్ఎస్ అభ్యర్థికి వినోద్ కుమార్ కు ఓటు వేస్తే మోరీలో వేసినట్లే నన్నారు. బండి సంజయ్ ఈ నియోజకవర్గానికి , రేకుర్తికి ఏం చేశారో చెప్పాలన్నారు. అవినీతికి పాల్పడినందుకే రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి తొలగించారన్నారు. గత ఎన్నికల్లో బార్య మంగళ సూత్రాలు అమ్ముకున్నానని చెప్పిన బండి సంజయ్‌కు ఇప్పుడు వేల కోట్ల ఎలా సంపాదించారో చెప్పాలన్నారు. తామంతా రామ భక్తులమేనని, రాముడి పేరు చెప్పి బిజెపి ఓట్లు అడగడం కన్నా చేసిన అభివృద్ధి చెప్పి ఓట్లు అడగాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాజేందర్‌రావును ఎంపిగా గెలిపించాలని కోరారు.

ఇంటింటికీ కాంగ్రెస్ గ్యారంటీలు

డా.మల్లు రవి

ప్రజాపక్షం/అయిజ : బూత్ లెవల్లో ఇంటింటికి కాంగ్రెస్ కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్ళి కాంగ్రెస్ 6 గ్యారంటీలను వివరించాలని కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి డా.మల్లు రవి పేర్కొన్నారు. శుక్రవారం అయిజ మున్సిపాలిటీ కేంద్రంలో ఆర్.శ్రీధర్ అధ్యక్షతన రైతు సంఘం అధ్యక్షులు మేకల నాగిరెడ్డితో కలసి కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు.

అనంతరం ఎంపి అభ్యర్థి డా, మల్లు రవి మాట్లాడుతూ ప్రతి కులాన్ని, ప్రతి మతాన్ని సమానంగా చూసేది ఒక్క కాంగ్రెస్ పార్టీయే నని బిసి,ఎస్సీ,ఎస్టీ, మైనార్టీల ప్రభుత్వమని అన్నారు. బిజెపి ధనవంతుల పార్టీ అని మతాన్ని అడ్డం పెట్టుకొని రాజ్యాంగాన్ని తుంగలో తొక్కాలని చూస్తుందని అన్నారు. వారికి ఓటు వేస్తే దేశంలో క్రిస్టియన్లు ,ముస్లింలు,బుద్ధిస్టులు, సిక్కులు ఉండరాదని హింసను ప్రోత్సహించి మను ధర్మ శాస్త్రాన్ని రాజ్యాంగాన్ని అమలు చేస్తారని అన్నారు. ఏఐసిసి సెక్రెటరి సంపత్ ఓడి పోయి ఉండవచ్చు కానీ ఆయన ప్రజా నాయకుడు అలంపూర్ ప్రజలకు ఏ కష్టం వచ్చిన ముందు ఉండి నేరుగా సి.యం రేవంత్ రెడ్డితోనే కూర్చొని సాధించుకుంటాడని అన్నారు. అలంపూర్ నియోజక వర్గంలో సంపత్ మాట ప్రకారం ఎంపి అభ్యర్థిగా నన్ను గెలిపించాలని కోరారు. అప్పుడే ఇయనకు రాజీవ్ గాంధీ, కర్లే,సి.యం రేవంత్ దగ్గర మరింత బలం పెరుగుతుందని అన్నారు. అనంతరం సంపత్‌కుమార్ మాట్లాడుతూ ఏ కష్టం వచ్చిన నియోజక వర్గంలో నేనున్నానని అన్నారు. ఇప్పటికైన ప్రతి సమస్యను తీరుస్తున్నాను అంటే అంటే అది సంపత్‌కు ఉన్న మంచితనంతో అధికారులు పనులు చేస్తుంన్నారు. ఐనా ఇంకా దైర్యం చాలడంలేదు ఇప్పుడు ఎంపి అభ్యర్థి మల్లు రవిని మన నియోజక వర్గంలో భారీ మెజార్టీతో గెలిపిస్తే అధిష్టానం దగ్గర నేరుగా పోయి ప్రతి సమస్యను తీరుస్తానని అన్నారు.

గెలిచేది ఇండియా కూటమే

పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

ప్రజాపక్షం/హుజూర్‌నగర్: 18వ పార్లమెంట్ ఎన్నికల్లో గెలిచేది ఇండియా కూటమినేనని రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో సిపిఐ బలపర్చిన నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ సిపిఐ ఉమ్మడి నల్లగొండలో నియోజకవర్గాలైన హుజూర్‌నగర్, కోదాడ, మిర్యాలగూడ, సూర్యాపేట జిల్లాల సిపిఐ జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఇండియా కూటమి బిజెపి,బిఆర్ఎస్‌కు వ్యతిరేకం గా పోరాటం చేస్తుందన్నారు. తనకున్న అనుభవం సర్వేల ప్రకారం ఇండియా కూటమి విజయం సాధించబోతుందని రాహుల్‌గాంధీ ప్రధాని అవుతున్నారన్నారు. కేంద్రంలో పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిజెపి పార్టీ పేదలకు, దేశ ప్రజలకు ఏం చేసేందుకు చెప్పేందుకు ఏమీలేక మతపరమైన విభజనలతో ఓటు రాజకీయాల కోసం ప్రయత్నం చేస్తుందన్నారు. దేశం కోసం త్యాగాలు చేసింది గాంధీ కుటుంబమేనని ప్రాణాలు కూడా అర్పించారన్నారు. పది సంవత్సరాలు రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ తాము రాజులమని, తాము చేస్తున్నదని రాజకరికమని భావించారన్నారు. ఎన్నికల తరువాత బిఆర్ఎస్ పార్టీ నామరూపాలు లేకుండా పోతుందన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజలు దేశంలోని 542 స్థానాలలో నల్లగొండ స్థానానికి జరుగుతున ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థికి 5 లక్షలకు పైగా మెజార్టీ ఇచ్చి చరిత్రను సృష్టించాలన్నారు. సిపిఐ కాంగ్రెస్‌ది సహజమైన బంధమని రెండు పార్టీలు నిరుపేదల కోసమే పనిచేస్తాయన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో మద్దతు ఇచ్చినందుకు సిపిఐ పార్టీకి ధన్యవాదాలు తెలియజేశారు.

పేదలకు అండగా ఉండాలనే కాంగ్రెస్‌కు మద్దతుః సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి

పేదలకు అండగా ఉండాలనే కాంగ్రెస్‌కు సిపిఐ మద్దతు ఇచ్చిందని సిపిఐ జాతీయ సమితి సభ్యు లు పల్లా వెంకటరెడ్డి అన్నారు. కేంద్రంలో రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకంగా ప్రజాస్వామ్య, లౌకిక, సామ్యవాద, సమానత్వ భావాలకు విరుద్ధంగా పనిచేస్తున్న బిజెపికి వ్యతిరేకంగా సిపిఐ పోరాడుతుందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమి విజయం సాధిస్తుందని అనేక రాజకీయ సర్వేలు తెలుపుతున్నాయన్నారు. కమ్యూనిస్టులు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి పార్లమెంట్ ఎన్నికల్లో సిపిఐ బలపర్చిన కాంగ్రెస్ అభ్యర్థుల విజయంకోసం ప్రచారం చేయాలన్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణకు కలసి పనిచేయాలి : మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి

ప్రజాస్వామ్య పరిరక్షణకు, మానవ హక్కుల రక్షణ కోసం కాంగ్రెస్, సిపిఐలు కలసి పనిచేయాలని మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి అన్నారు. కేంద్రంలోని బిజెపి మతతత్వ, నియంతృత్వ విధానాలను మొదటి నుండి వ్యతిరేకిస్తుందని కమ్యూనిస్టులే అన్నారు. ఉమ్మడి నల్లగొండలో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించి ఇండియా కూటమికి గొప్ప పేరు తేవాలని ఆనాటి రావి నారాయణరెడ్డి సాధించిన మెజార్టీ స్ఫూర్తితో కాంగ్రెస్, సిపిఐ నాయకులు కలసి పనిచేయాలన్నారు.

ప్రజాస్వామ్యంలో ప్రజలదే గెలుపు : ఎంపి అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి

ఇండియా కూటమి గెలుపు ప్రజాస్వామ్యంలో ప్రజల గెలుపునే సూచిస్తుందని ఎంపి అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఉభయ కమ్యూనిస్టు పార్టీలు తనకు మద్దతు ఇవ్వడం అభినందనీయమన్నారు. ఎన్నికలు దగ్గరకు వస్తున్న తరుణంలో కూటమి అభ్యర్థి విజయానికి నిరంతరం ఐక్యమత్యంతో సిపిఐ, కాంగ్రెస్ పార్టీ నాయకులు పనిచేయాలన్నారు.

ప్రజా సమస్యలు విస్మరించిన ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి : సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్

ప్రజాసమస్యలు విస్మరించి మతరాజకీయాలకు పాల్పడుతున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్, గన్నా చంద్రశేఖర్‌లు అన్నారు. దేశంలో ఇద్దరి కోసం ఇద్దరు అన్నట్లు ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్‌షాలు కార్పొరేట్ అధిపతులైన అదానీ,అంబానీల కోసమే దేశసంపదను దోచిపెడుతున్నారన్నారు. సిపిఐ సూర్యాపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, అనంతు మల్లీశ్వరీ, రాష్ట్ర మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఉస్తేల సృజన, సిపిఐ జిల్లాల కార్య వర్గసభ్యులు బంటు వెంకటేశ్వర్లు, మేకల శ్రీనివాసరావు, మండవ వెంకటేశ్వర్లు, ధూళిపాళ ధనుంజయనాయుడు, కంబాల శ్రీనివాస్, పోకల వెంకటేశ్వర్లు,బద్దం కృష్ణారెడ్డి,దేవరం మల్లీశ్వరీ, షేక్ లతీఫ్, ఉస్తేల నారాయణరెడ్డి, సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు,రెమిడాల రాజు, జడ శ్రీనివాస్, ఉప్పతల కోటమ్మ, రేగడి లింగయ్య, చిలకరాజు శ్రీనివాస్, కొప్పోజు సూర్యనారాయణ, దొంతగాని సత్యనారాయణ, సయ్యద్, లింగానాయక్, గోపగాని వెంకటేశ్వర్లు, చేపూరి కొండలు,ఏ.లక్ష్మీ పాల్గొన్నారు.

పదేళ్ల పాలనలో మోదీ చేసిందేమీ లేదు

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఇటి నరసింహ్మ

ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధిః ప్రజాస్వామ్య పరిరక్షణకు ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని సిపిఐ బలపరిచిన ఇండియా కూటమి కోరింది. జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కార్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సిపిఐ బలపరచిన ఇండియా కూటమ అభ్యర్థి సురేష్ షెట్కార్ విజయాన్ని కాంక్షిస్తూ జహీరాబాద్ పట్టణంలోని ఏపిఎస్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో సిపిఐ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహిచారు. ఈ సమావేశానికి సిపిఐ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి సయ్యద్ జలాలుద్దీన్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటి నరసింహ హాజరై మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణకై ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. పదేళ్ల పాలన బిజేపి నరేంద్రమోడీ ప్రభుత్వం కేవలం మతోన్మాద ఏజెండాను ముందుకు తీసుకొస్తూ కార్పోరేట్ చెట్లకు ఊడిగం చేసిందే తప్ప సామాన్య,మద్యతరగతి ప్రజానీకానికి ఏ ఒక్క సమస్య పరిష్కరించిన పాపాన పోలేదన్నారు. రైతులు కనీస మద్దతు కోసం నాలుగు నల్ల చట్టాలను రద్దు చేయాలని, పోరాడితే వారిపై కాల్పులు, భాస్పాయువు, ఉపయోగాలు సంవత్సర పాటు నిర్బందాన్ని ఉపయోగించి వారి ఉసురు పోసుకుందన్నారు. ఇండియా కూటమి అధికారంలోకి రావడం ఖాయమని అందుల భాగంగానే భారత కమ్యూనిస్టు పార్టీ జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ షెట్కార్ మద్దతు ప్రకటిస్తూనే ఎన్నికల జరిగేంత వరకు కూడా గెల్పె లక్ష్యంగా తమ కార్యకర్తలని, శ్రేణుల్ని ప్రజాసంఘాల నాయకుల్ని ప్రజల్లోకి పంపి ఖచితంగా జహీరాబాద్ పార్లమెంటు సీటును కైవసరం చేసుకునే విషయంగా పని చేస్తారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉజ్వల రెడ్డి, భాస్కర్ సిపిఐ నాయకత్వం ఎప్పుడు ప్రజా శ్రేయస్సు కోరుకుంటుందన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే నరసింహులు, రుబీనా, బేగం, ఆనంద్, మహబూబ్, ఖాన్, సయ్యద్ తాజుద్దీన్ కాంగ్రెస్ నాయకులు అత్తర్ శేఖర్ సిపిఎం నాయకులు సయ్యద్ ఖాజా మోయిన్, ఇన్ పాప్ జిల్లా అద్యక్షులు అశోక్, ఇన్సాప్ జిల్లా అధ్యక్షుడు అశ్వక్, రాఘవేంద్ర సంఘం పూజ గీత సీమ భవాని తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయం

వరంగల్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య

ప్రజాపక్షం/హన్మకొండ ప్రతినిధి : రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయమని వరంగల్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య అన్నారు. శుక్రవారం గ్రేటర్ వరంగల్ పరిధి 65వ డివిజన్‌లోని ఎర్రగట్టు గుట్ట ప్రాంతంలోని కేఎల్ఎన్ కన్వెన్షన్‌లో వర్ధన్నపేట ఎమ్మెల్యే ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన హసన్‌పర్తి మండల బూత్ కమిటీల సమావేశంలో స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరితో కలిసి వరంగల్ పార్లమెంటు అభ్యర్థి కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా కడియం కావ్య మాట్లాడుతూ.. కేంద్రంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయమన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో బూత్ కమిటీ సభ్యులే కీలకమన్నారు. ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి కాంగ్రెస్‌కు ఓటు వేయించే బాధ్యతను తీసుకోవాలన్నా రు. మీ ఇంటి బిడ్డగా నిండు మనస్సుతో ఆశీర్వదించి భారీ మెజార్టీతో ఇప్పించాలని కోరారు. ఎమ్మెల్యే కడియం శ్రీహర

ప్రజాపక్షం
శనివారం, మే 04

జోహార్ కామ్రేడ్ అంజాన్

గర్జించే ఒక కమ్యూనిస్టు గళం శాశ్వతంగా మూగబోయింది. విద్యార్థి నాయకునిగా దేశ మంతటా సంచరించి ఎందరి అభిమానాన్నో చూరగొన్న నేతను రైతురంగం ఆకర్షించ టమూ ఆశ్చర్యకరమే. అఖిల భారత కిసాన్‌సభ ప్రధాన కార్యదర్శిగా 1997 నుండి జాతీ యస్థాయిలో పనిచేయటమేగాక, వ్యవసాయోత్పత్తులకు గిట్టుబాటుధర నిర్ణయం సమ స్యపై నియమించబడిన డాక్టర్ ఎం.ఎస్.స్వామినాథన్ జాతీయ రైతు కమిషన్‌లో ఏకైక రైతు ప్రతినిధి అతడు. అతడే భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ కార్యదర్శివర్గ సభ్యుడైన అతుల్ కుమార్ అంజాన్. బహుభాషా కోవిదుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన అంజాన్ సంవత్సరకాలంగా అనారోగ్యంపాలై లక్నోలో ఒక ఆసుపత్రిలో శుక్రవారం ఉదయ రేఖలు ప్రవేశిస్తున్న వేళ కన్నుమూశారని తెలియజేయటానికి విచారిస్తున్నాం. ఆయన వయస్సు 70 సంవత్సరాలు. సిపిఐలో 1964లో చీలిక అనంతరం జాతీయ నాయకత్వ స్థానాల్లోకి ఎదిగినవారిలో ఎన్నదగిన కార్యదక్షుడు అంజాన్.

పుట్టింది స్వాతంత్ర్య సమరయోధుని కుటుంబంలో. ఆయన తండ్రి డాక్టర్ ఎ.పి.సింగ్ హిందూస్థాన్ సోషలిస్టు రిపబ్లికన్ అసోసియేషన్ (హెచ్ఎస్ఆర్ఎ) కార్యకలాపాల్లో పాల్గొన్న విప్లవకారుడు; బ్రిటీష్ జైళ్లలో దీర్ఘకాలం గడిపారు. తండ్రి భావాలను పుణికిపు చ్చుకున్న అతుల్ కుమార్ అంజాన్ 20 ఏళ్ల ప్రాయంలోనే నేషనల్ కాలేజి స్టూడెంట్స్ యూనియన్ అధ్యక్షునిగా ఎన్నికై విద్యార్థిలోకం దృష్టిని ఆకర్షించారు. లక్నో యూనివర్శిటీ స్టూడెంట్స్ యూనియన్ అధ్యక్షునిగా వరుసగా నాలుగు పర్యాయాలు ఎన్నికైనారు. యూనివర్శిటీ విద్యార్థిగా ఉండగా, 1960వ దశకం చివర్లో కమ్యూనిస్టుపార్టీ సభ్యత్వం స్వీకరించారు. ఉత్తరప్రదేశ్‌లో ప్రసిద్ధ పోలీస్ – పిఎసి తిరుగుబాటు నాయకుల్లో ఒకరైన అంజాన్ తమ రాజకీయ ప్రస్థానంలో నాలుగు సంవత్సరాల తొమ్మిది మాసాలు జైలు జీవితం అనుభవించారు.

విద్యార్థి ఉద్యమాలకు నాయకత్వం వహించగలిగిన ఆయన సామర్థ్యం, అంకితభావం ఆయన్ను 1979లో ఎఐఎస్ఎఫ్ అధ్యక్షునిగా ఎన్నికచేసింది. 1985వరకు ఆ బాధ్యతలో కొనసాగారు.

1989లో కోల్‌కత పార్టీ కాంగ్రెస్‌లో సిపిఐ జాతీయ సమితికి, 1992లో హైదరాబాద్ కాంగ్రెస్‌లో జాతీయ కార్యవర్గానికి ఎన్నికైన అంజాన్, 1995లో ఢిల్లీ పార్టీ కాంగ్రెస్‌లో జాతీయ కార్యదర్శివర్గానికి ప్రమోషన్ పొందారు. 1997లో ఎఐకెఎస్ (కిసాన్ సభ) త్రిస్సూర్ మహాసభలో అంజాన్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికై అదే బాధ్యతలో కొనసాగుతున్నారు.

రైతాంగ సమస్యలపై ముఖ్యంగా అత్యంత వివాదాస్పదంగా ఉన్న పంటల గిట్టుబాటు ధరల నిర్ణయం తీరుకు ఒక శాస్త్రీయ పద్ధతి అన్వేషణకై యుపిఎ ప్రభుత్వం ప్రసిద్ధ వ్యవ సాయ శాస్త్రవేత్త డాక్టర్ ఎం.ఎస్.స్వామినాథన్ ఛైర్మన్‌గా నియమించిన జాతీయ రైతు కమి షన్‌లో ఏకైక రైతు ప్రతినిధిగా అంజాన్‌ను నియమించటం దేశ రైతు ఉద్యమాల్లో ఎఐకెఎస్ పాత్రకు, అంజాన్ సమర్థతకు సరైన గుర్తింపు. ఆ కమిషన్ సిఫారసులను వ్యతిరేకించిన పార్టీ లేదు, కాని సక్రమంగా అమలు జరిపిన ప్రభుత్వం లేదు. ఆ సిఫారసుల ప్రాతిపది కపైనే పంటలకు కనీస మద్దతు కొరకై దేశ రైతాంగం ఢిల్లీ సరిహద్దుపై సంవత్సరంపైగా చరిత్రాత్మక పోరాటం జరిపింది. రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేసుకుంటూ కనీస మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పిస్తామని ఇచ్చిన హామీని అమలు చేయకుండా ప్రధాని నరేంద్రమోదీ దేశ రైతాంగాన్ని మోసం చేసినందుకు నిరసనగా సంయుక్త కిసాన్ మోర్చా నాయకత్వంలో రైతాంగం ఆందోళన కొనసాగుతుంది. ఈ ఎన్నికల్లో రైతు వ్యతిరేక, మతో న్మాద బిజెపిని ఓడించటం అంజాన్‌కు, రైతు ఉద్యమం సందర్భంలో అసువులు బాసిన రైతు సోదరులకు నిజమైన నివాళి కాగలదు.

అమర్ రహే కామ్రేడ్ అతుల్ కుమార్ అంజాన్!
అందుకో మా విప్లవ జోహార్లు!!

ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటే ఆయుధం..

గతంలో ఎన్నడూ లేనంతగా మన దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడింది. రాజ్యాంగం స్ఫూర్తికి విఘాతాలు... లౌకిక వాదంపై దాడులు... మతాల వారీగా విభజనలు పెచ్చరిల్లాయి. ఇలాంటి పరిస్థితుల్లో, రాబోయే లోక్‌సభ ఎన్నికలు అత్యంత ప్రధాన్యతను సంతరించుకున్నాయి. 18 ప్రతిపక్ష పార్టీలతో కూడిన 'ఇండియా' కూటమికి అనుకూలంగా తీర్పునిచ్చి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలా? లేక గత పదేళ్లుగా కొనసాగుతున్న నిరంకుశ, మతతత్వ పాలనకు పట్టం కట్టాలా? అన్నది ఓటర్లే తేల్చుకోవాలి. ఇప్పుడు ఎంత విజ్ఞతను ప్రదర్శించి నిర్ణయం తీసుకుంటే, దేశ భవిష్యత్తు అంత ఉత్తమంగా ఉంటుంది. మన దేశంలో ఇప్పటికే ప్రజాస్వామ్యం అంపశయ్యపైకి చేరుకుంది. మతవాద ఉక్కుపాదాల కింద లౌకికవాదం నలిగిపోతున్నది. ఏకపక్ష నిర్ణయాలు అమలు పరచడానికి, మత పరంగా సమాజాన్ని నిలువునా చీల్చేదానికి కేంద్రంలోని ఆర్ఎస్ఎస్ బిజెపి ప్రభుత్వం ఎంతమాత్రం సందేహించడం లేదు. ప్రశ్నించే గొంతుకను నొక్కేయడానికి సందేహించడం లేదు. పాలనా యంత్రాంగం, పోలీసు వ్యవస్థ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి), కేంద్ర దర్యాప్తు సంస్థలు, ఆదాయపన్ను శాఖ... ఇలా అన్నింటినీ గుప్పిట్లో పెట్టుకొని, ప్రత్యక్షంగా ప్రతిపక్షాలపైన, పరోక్షంగా ప్రజాస్వామ్యంపైన దాడులు చేయించడం నిత్యకృత్యమైంది. చివరికి న్యాయ వ్యవస్థనూ గుప్పిట్లో పెట్టుకోవడానికి శక్తివంచన లేకుండా ప్రయత్నిస్తునే ఉంది. దేశం మొత్తం అల్లకల్లోలంగా ఉన్నప్పటికీ, బిజెపి సర్కారుకు వంతపాడుతున్న మీడియా సంస్థలు ఎవరికీ అవసరం లేని, అర్థంకాని గణాంకాలను చూపిస్తూ, దేశం అభివృద్ధి పథంలో దూసుకెళుతున్నదంటూ చప్పట్లు కొట్టి నవ్వుతున్నాయి. దీనితో ప్రజలు అయోమయానికి గురవుతున్నారు. వెంటిలేటర్ మీద ఉన్న భారత ప్రజాస్వామ్యానికి కొత్త ఊపిరి ఊదడానికి ఎవరు ప్రయత్నిస్తున్నారంటే, ప్రతిపక్ష పార్టీలే అని సమాధానం ఇవ్వక తప్పదు. బ్యూరోక్రసీ.. మీడియా.. న్యాయవ్యవస్థ.. కార్పొరేట్ ప్రపంచం.. సామాన్య ప్రజానీకం... ఎవరు ప్రజాస్వామ్య పరిరక్షణను కోరుకుంటున్నారు? ఢిల్లీ మాజీ ఉపముఖ్యమంత్రి, మరో ఇద్దరు మంత్రులు, ఒక సీనియర్ నాయకుడు ఇప్పటికే జైల్లో ఉన్నారు. ఇప్పుడు ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌ను సైతం కటకటాల్లోకి నెట్టి ఇడి చోద్యం చూస్తున్నది.

బిఆర్ఎస్ నాయకురాలు, తెలంగాణ ఎమ్మెల్సీ కవిత... జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్.. ఇలా సిబిఐ, ఇడి కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వివిధ ప్రతిపక్ష పార్టీల నాయకుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్నది. ఎంతో మంది సామాజిక కార్యకర్తలు, జర్నలిస్టులు, ప్రజాస్వామ్య వాదులు లెక్కలేనన్ని కేసులు ఎదుర్కొంటున్నారు. మొత్తం మీద ఏదో కారణంతో ఎవరైనా.. ఎప్పుడైనా అరెస్టయ్యే ప్రమాదం లేకపోలేదు. బిజెపి ఎంపి అభ్యర్థి, సినీ నటి కంగనా రనౌత్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ, కాంగ్రెస్ నాయకురాలు, అధికార ప్రతినిధి సుప్రియా శ్రీనతేకు భారత ఎన్నికల కమిషన్ (ఇసిఐ) నోటీసులు పంపింది. ఇదే అదనుగా, ఆమెను అరెస్టు చేసి జైల్లో పెట్టించాలని కొన్ని శక్తులు ప్రయత్నించడంలో ఆశ్చర్యం లేదు. నిజానికి సోషల్ మీడియాలోని తన ఖాతా నుంచి మరెవరో ఆ వ్యాఖ్యలు చేశారని సుప్రియ అంటున్నారు. కంగనకు క్షమాపణ కూడా చెప్పారు. అయితే, ఆమె వివరణను పట్టించుకునేది ఎవరు? ఇక, ఉపన్యాసాల్లో 'హిందు', 'భారత్ మాత' వంటి పదాలు వాడినందుకు మహారాష్ట్రలో శివసేన (యుబిటి) నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాకరేకు భారత ఎన్నికల కమిషన్ (ఇసిఐ) నోటీసులు జారీ చేసింది. రిజర్వేషన్ల అంశంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షాపై ఫేక్ వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుండగా, తెలంగాణ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ నాయకుడు రేవంత్ రెడ్డికి ఢిల్లీ పోలీసులు నోటీసులు పంపారు. ట్యాక్స్ రిటర్న్స్‌లో పాత పాన్‌కార్డు నెంబర్‌ను వేశారని పేర్కొంటూ, ఏకంగా 11 కోట్ల రూపాయల పన్ను బకాయిలు కట్టాలని ఆదేశిస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)కి ఐటి శాఖ నోటీసు పంపింది. తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి ఒకటికాదు.. రెండు కాదు.. ఏకంగా 15 నోటీసులు పంపింది. 1,800 కోట్ల పన్ను బకాయిపై కాంగ్రెస్‌కు తాఖీదునిచ్చింది. అంతకు ముందు, కాంగ్రెస్ నుంచి ఆదాయపు పన్ను శాఖ తన బకాయిలను రికవరీ చేయాలనుకుంటున్నందున, ఆ పార్టీ అన్ని బ్యాంకు ఖాతాలను సీజ్ చేరు. అంతే కాదు, పార్టీకి సమాచారం ఇవ్వకుండా, కాంగ్రెస్ ఖాతాల నుండి ఆదాయపు పన్ను శాఖ ఖాతాకు డబ్బు బదిలీ చేయమని బ్యాంకులను ఒత్తిడి చేయడం కూడా జరిగింది. ఇది సహజ న్యాయ నిబంధనలకు విరుద్ధం. ఒక వ్యక్తి లేదా సంస్థ లేదా పార్టీకి సంబంధించిన డబ్బును ఒక ప్రభుత్వ శాఖ ఏ విధంగా విత్‌డ్రా చేసుకుంటుంది? అందుకు అనుసరించే విధివిధానాలు ఏమిటి? ఏఏ చట్టాల్లో ఇలాంటి అవకాశం ఉంది? మీడియా సంధించాల్సిన...ఐటి శాఖ సమాధానం చెప్పాల్సిన ప్రశ్నలివి. కానీ, కేంద్ర ప్రభుత్వ గుప్పిట్లో ఉన్న మీడియా ఈ పరిణామాలపై అసలు ఆసక్తే ప్రదర్శించలేదు. ఎన్నికల ప్రచారానికి అన్ని పార్టీలు తమతమ వనరులను సమకూరుస్తున్న వేళ, వాటిని ఆర్థికంగా దెబ్బతీయాకి ఐటి శాఖ హడావుడి నిర్ణయాలు తీసుకుంటున్నట్టు కనిపిస్తోంది. ఇప్పుడు కాంగ్రెస్ కార్యాలయాల్లో పని చేసే సిబ్బందికి జీతాలు లేవు. ఎన్నికల ప్రచారానికి కూడా డబ్బు లేదు. కరపత్రాలు లేదా పోస్టర్లు ముద్రించడానికి తగిన మొత్తాలు లేవు. కాంగ్రెస్‌ను ఆర్థికంగా దెబ్బతీసి, రానున్న లోక్‌సభ ఎన్నికల్లో లబ్ధి పొందడానికి బిజెపి ప్రయత్నిస్తున్నదన్న విమర్శలు ఉన్నాయ.

కాంగ్రెస్‌తోపాటు చాలా పార్టీలు తమతమ అభ్యర్థుల కోసం రంగంలోకి దిగాల్సిన తరుణంలో, ఆయా పార్టీల నేతలను వివిధ దర్యాప్తు సంస్థలు ఒకదాని తర్వాత ఒకటి పిలిపిస్తున్నాయి. విచారణకు హాజరు కావాలని నోటీసులు పంపుతున్నాయి. దర్యాప్తు సంస్థల ముందుకు వెళ్లడానికి పుణ్యకాలం గడిచిపోతే, వీరంతా ఓటర్ల వద్దకు వెళ్లేది ఎప్పుడు? ప్రచారం చేసేది ఎన్నడు? దర్యాప్తు సంస్థలు.. ఐటి నోటీసులు, తాఖీదులు, కేసులు రొటీన్‌లో భాగమా లేక వేధింపుల కాలమా? ప్రజలు జరుగుతున్న ఈ తతంగాన్ని చూస్తూ మౌనంగా ఉండాల్సిందేనా? మీడియా ఆవేశం తెచ్చుకోకుండా, స్పందించకుండా ప్రేక్షక పాత్ర పోషించాల్సిందేనా? భారత ఎన్నికల కమిషన్ (ఇసిఐ) కనీసం ఎన్నికల సమయంలో ఈ ఏజెన్సీలను నిలువరించలేదా? కాంగ్రెస్ కోర్టును ఆశ్రయించింది కాబట్టి, ఎన్నికలు ముగిసే వరకూ బకాయిలను బలవంతంగా వసూలు చేయబోమని ఐటి శాఖ ప్రకటించింది. కాంగ్రెస్‌కు కొద్దిపాటి ఊరట లభించింది. ఏడు దశల్లో లోక్‌సభ ఎన్నికలు జరగనుండగా, గతనెల 19న మొదటి, 26న రెండో విడత పోలింగ్ పూర్తయింది. ఈనెల 7న మూడో దశ పోలింగ్ జరగనుంది. ఈ పరిస్థితుల్లో, ఓటర్లు అప్రమత్తంగ వ్యవహరించాలి. తమ వద్ద ఉన్న ఓటు అనే బ్రహ్మాస్త్రాన్ని ఉపయోగించి, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి. ఇప్పటికే, కేంద్ర ప్రభుత్వం నుంచి ఒక్కో ప్రతిపక్ష పార్టీ ఒక్కో రకమైన సమస్యను ఎదుర్కొంటున్నది. ఐటి, సిబిఐ, ఇడి లేదా ఇతర ఏజెన్సీలు ఏవైనా వాటి పని అవి చేసుకోవచ్చు. ఎవరూ కాదనరు. అడ్డు చెప్పరు. కానీ, హఠాత్తుగా ఎన్నికల ముందు ఈ విధంగా దాడులు చేయడం, నోటీసులు పంపడం, జైళ్లలోకి నెట్టడం ఎంత వరకూ సమర్థనీయం? ఎన్నికల కారణంగా అవినీతికి పాల్పడిన వారిని వదిలిపెట్టడం మంచిది కాదు. నిజమే. కానీ, కేవలం ప్రతిపక్ష పార్టీ నాయకులపై మాత్రమే ఎందుకంత శ్రద్ధ? ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందు ఎలక్టోరల్ బాండ్ల పథకాన్ని సుప్రీం కోర్టు కొట్టివేసింది. ఈ అంశం ఐదేళ్లుగా పెండింగ్‌లో ఉంది. అయితే, ఇది రాజ్యాంగ విరుద్ధమని కోర్టు ప్రకటించడానికి ముందే బిజెపి పెద్దఎత్తును డబ్బు పోగేసుకుంది. ఆర్థిక బలంలో ప్రతిపక్ష పార్టీలు ఏవీ బిజెపి ముందు నిలబడలేవన్నది నిజం. వాటి వద్ద ఉన్న కొద్దోగొప్పో మొత్తాలను ఇప్పుడు ఏజెన్సీలు స్వాధీనం చేసుకుంటున్నాయి. మరోవైపు ఎన్నికలు వచ్చేశాయి. పోటీ చేసే అవకాశం ఎవరికైనా ఉంటుంది. బిజెపి, దాని మిత్రపక్షాలు రెట్టించిన ఉత్సాహంతో ఎన్నికల గోదాలోకి దిగుతుండగా, ప్రతిపక్ష పార్టీలు మాత్రం దిక్కుతోచని స్థితిలో ఎన్నికలకు సమాయత్తమవుతున్నాయి. ఇదే అలసుగా చేసుకొని, బిజెపికి ఏ పార్టీ సాటిరాదంటూ మీడియాలో ఒక వర్గం ప్రచారం చేస్తున్నది. గత పదేళ్లుగా మీడియాలోని ఈ వర్గం ప్రతిపక్షాలకు వ్యతిరేకంగా, బిజెపికి అనుకూలంగా పని చేస్తున్నది. ప్రతిపక్ష పార్టీల అభిప్రాయాల్లో ప్రజల్లోకి వెళ్లే అవకాశాలను గణనీయంగా తగ్గించింది. మరోవైపు అధికార పార్టీ తనకు ఎదురులేదన్న ధీమాతో నిరంకుశంగా మారుతున్నది. సైన్యం కూడా బిజెపి భాషలో మాట్లాడటం ప్రారంభించడం చూసి ఆర్మీ మాజీ అధికారులు ఆశ్చర్యపడుతున్నారు. ఆందోళన చెందుతున్నారు. ఈ పరిస్థితి గతంలో ఎన్నడూ లేదు. ఈ నేపథ్యంలో ప్రజాస్వామ్యం బలపడాలంటే స్వచ్ఛమైన, నిష్పక్షపాతమైన ఎన్నికలు అవసరం. అత్యంత నిరంకుశ పాలకురాలిగా ముద్రపడిన ఇందిరా గాంధీ కూడా, తాను విధించిన ఎమర్జెన్సీని ఎన్నికల సమయంలో ఎత్తివేసి, ప్రతిపక్ష నేతలందరినీ విడుదల చేశారు. అప్పట్లో ఆమె అనుకొని ఉంటే, ప్రతిపక్ష నేతలను జైల్లోనే ఉంచి, ఎన్నికలు నిర్వహించగలిగి ఉండేవారు. అయితే, అలా చేయలేదు. కానీ, నేడు నేడు ప్రతిపక్షం జైలులో లేక ఏజెన్సీల కార్యాలయాల్లో ఉంది. ఒకవైపు ప్రతిపక్షాల గొంతు నొక్కుతూ, మరోవైపు బిజెపికి తిరుగులేదని, ప్రధాని నరేంద్ర మోడీ హవా వీస్తున్నదని ప్రచారాలు చేసుకోవడం దురదృష్టకరం. ప్రవర్తనా నియమావళి అమల్లో ఉన్నప్పుడే ప్రధాని భూటాన్‌లో పర్యటించారు. ఆయనతో పాటు బిజెపి కూడా ప్రభుత్వ ఖర్చుతో ప్రచారం నిర్వహిస్తూ ఉంటుంది. ఇలాంటి సంక్లిష్టమైన స్థితిలో, నిష్పాక్షిక ఎన్నికలపై ప్రజలే ఆసక్తి చూపాలి. ప్రజాస్వామ్యంలో తమకు ఎలాంటి వాటా లేనందున ఉన్నతవర్గాలు ఈ విషయంలో పట్టీపట్టనట్టు వ్యవహరిస్తాయి. కాబట్టి, ప్రజాస్వామ్యం ప్రజలకే కావాలి. పరిస్థితుల తీవ్రతను గుర్తించినా, గుర్తించలేకపోయినా, ప్రతిపక్ష పార్టీలపై జరుగుతున్న దాడుల గురించి వారికి తెలుసు. మరోసారి అధికారంలోకి రావడానికి బిజెపి అనుసరిస్తున్న విధానాలూ తెలుసు.

కార్పొరేట్ శక్తులు తమ లాభార్జన కోసం ప్రజాస్వామ్యాన్ని వర్తకం చేయవచ్చు. కానీ, ప్రజలు మాత్రం మౌన ప్రేక్షకుల్లా ఉండకూడదు. దేశంలో ప్రజాస్వామ్య హత్యకు వారు మూగ సాక్షులు కాదు.. చురుకైన, ఉద్వేగభరితమైన, నిర్ణయాత్మకమైన సహచరులు.

చంద్రం

ఎం. కోటేశ్వరరావు

పేరు మార్చం, ఎర్రజెండాను వదలం

ఆస్ట్రియన్ కమ్యూనిస్టులు

సోవియట్ యూనియన్ పతనం కాగానే అనేక దేశాల్లో కమ్యూనిస్టులు కొందరు ఎర్ర జెండాలను పక్కన పడేశారు, మరికొన్ని చోట్ల పేర్లు మార్చుకున్నారు. కమ్యూనిస్టు గతానికి సిగ్గుపడాల్సిన అవసరం లేదంటూ అదే పేరును కొనసాగించిన వాటిలో మధ్య ఐరోపాలోని ఆస్ట్రియన్ కమ్యూనిస్టు పార్టీ ఒకటి. ఇటీవల జరిగిన ఎన్నికల్లో పార్టీకి వస్తున్న ఆదరణను చూసి పేరు మార్చుకుంటే ఇంకా ఎక్కువ మద్దతు పెరుగుతుందేమో అన్న ఆశతో కొందరు మరోసారి ఆ ప్రస్తావనను చేసిన పూర్వరంగంలో అలాంటి మార్పు అవసరం లేదని పార్టీ చరిత్రకారుడు మాన్‌ఫ్రెడ్ మగ్రార్ తాజాగా జాకోబిన్ పత్రిక ఇంటర్వ్యూలో పునరుద్ఘాటించాడు. ఆటుపోట్లను ఎదుర్కొన్న వాటిలో ఆస్ట్రియన్ కమ్యూనిస్టు పార్టీ (కెపిఓ) ఒకటి.ఐరోపాలో మరోమారు కమ్యూనిస్టు వ్యతిరేకతను రెచ్చగొడుతున్న నేపథ్యంలో ఎన్నికలలో ఆస్ట్రియన్ కమ్యూనిస్టులు పొందిన విజయాలను చూసిన తరువాత పార్టీ పేరు మార్చాలని కొందరు కోరారు. 2021లో జరిగిన ఎన్నికలలో దేశంలో రెండవ పెద్ద పట్టణమైన గ్రాజ్ మేయర్‌గా పార్టీ నాయకురాలు ఎకె కాహర్ ఎన్నికయ్యారు. ఆమె 2023 ప్రపంచ ఉత్తమ మేయర్‌గా ఎన్నికైంది.

తాజాగా నాలుగో పెద్ద నగరమైన సాల్జ్‌బర్గ్‌లో కమ్యూనిస్టు అభ్యర్థి కే మైఖేల్ డాంకల్ ఉప మేయర్‌గా గెలిచాడు. అక్కడి నిబంధనల ప్రకారం ప్రత్యక్ష ఎన్నికలలో 50శాతం పైగా ఓట్లు తెచ్చుకున్నవారు మేయర్‌గా, రెండోవారు ఉపమేయర్ అవుతారు. మార్చినెల పదిన జరిగిన ఎన్నికల్లో సోషల్ డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థికి 29.4, డాంకల్‌కు 28శాతం ఓట్లు వచ్చాయి. గెలుపుకు అవసరమైన 50శాతం పైగా ఓట్లను తెచ్చుకోవటంలో బహుముఖ పోటీలో ఎవరూ లేకపోవటంతో తొలి రెండు స్థానాల్లో ఉన్న వారి మధ్య మార్చి 24వ తేదీన తుది ఎన్నిక జరిగింది. దానిలో డాంకల్‌కు 36.9శాతం ఓట్లు వచ్చాయి. కమ్యూనిస్టు వ్యతిరేక పార్టీలు సోషల్ డెమోక్రటిక్ అభ్యర్థికి మద్దతు ఇవ్వటంతో 63.1శాతం ఓట్లతో మేయర్‌గా గెలిచాడు. ఆస్ట్రియా జనాభా 90లక్షలు. మితవాదశక్తులదే ఆధిపత్యం. అయినప్పటికీ కమ్యూనిస్టులకు మద్దతు పెరగటం ఒక మంచి పరిణామం.

ఈ క్రమంలోనే పేరు మార్చుకుంటే జనం ఆదరణ పెరుగుతుందనే సూచనలు ఎక్కువగా వస్తున్నాయి. కమ్యూనిస్టులంగానే ఇప్పటి వరకు ఎన్నికల్లో పోటీ చేశామని తమ గురించి తెలిసే జనం తమకు ఓట్లు వేస్తున్నారని పార్టీ నేతలు స్పష్టం చేశారు.

ఇప్పుడు ఆస్ట్రియన్ కమ్యూనిస్టు పార్టీ అనుసరిస్తున్న నిర్దిష్ట విధానాలు, అభ్యర్థుల విశ్వసనీయతనే జనం చూస్తున్నారు. ప్రచ్ఛన్న యుద్ధ కాలం నాటి కమ్యూనిస్టు వ్యతిరేక పడికట్టు పదాలు, దుర్భలమలు ఇప్పుడు లేవు. కమ్యూనిస్టులు జాతీయ పార్లమెంటులో అడుగుపెట్టిన తరువాత జర్నలిస్టులు, వ్యాఖ్యాతలు కూడా గుర్తించుతారు. అత్యంత కష్ట కాలంలోనే పార్టీపేరులో కమ్యూనిస్టు పదాన్ని తొలగించలేదు. గతంలో పార్టీలో కూడా అంతర్గతంగా పేరు మార్పు గురించి మాట్లాడిన వారు ఇప్పుడు మౌనంగా ఉన్నారు.చారిత్రక నేపథ్యం, అనేక అంశాలను చర్చించిన తరువాత పార్టీ పేరు మార్చాల్సిన అవసరం లేదని భావించుతున్నాము. కొన్ని సోషలిస్టు దేశాలతో కొన్ని సమస్యలున్నప్పటికీ పెట్టుబడిదారీ విధానానికి ప్రత్యామ్నాయం సోషలిజం తప్ప మరొక ప్రత్యామ్నాయం లేదన్న సానుకూల అభిప్రాయం జనంలో కూడా ఉంది, కమ్యూనిస్టులు దాన్నేమీ దాచటం లేదు అని మాన్‌ఫ్రెడ్ మగ్రార్ చెప్పాడు.

పలుచోట్ల రివల్యూషనరీ కమ్యూనిస్టు పార్టీ ఏర్పాటు !

దశాబ్దాల తర్జనభర్జనల తరువాత అనేక దేశాలలో రివల్యూషనరీ కమ్యూనిస్టు పేరుతో మరో కొత్త పార్టీ అవతరించింది. దాని విధానాలు, సిద్ధాంత వైఖరులు ఎలా ఉండేది ఇంకా వెల్లడి కావాల్సి ఉన్నప్పటికీ కమ్యూనిజానికి కాలం చెల్లిందని ప్రచారం చేస్తున్న రోజుల్లో మరో పార్టీ ఉనికిలోకి రావటం చిన్న విషయమేమీ కాదు. ఈ పార్టీ గురించి పత్రికల్లో రాజకీయ, మీడియా వర్గాల్లో గందరగోళం, ఆగ్రహం వెల్లడైంది. ''అంతర్జాతీయ మార్క్సిస్టు ధోరణులు'' (ఐఎండి)అనే సంస్థకు చెందిన వారు వివిధ దేశాలలో పార్టీ శాఖలను ఏర్పాటు చేసేందుకు పూనుకున్నారు. త్వరలో ప్రథమ మహాసభలు జరిపేందుకు నిర్ణయించారు. కమ్యూనిస్టు భావజాలాన్ని అంగీకరించటంతో సరిపోదని కారల్ మార్క్స్ చెప్పినట్లు పెట్టుబడిదారీ విధానాన్ని తొలగించి కమ్యూనిస్టు వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు ఒక పార్టీ అవసరమన్న అవగాహన మేరకు అలాంటి పార్టీని అనేక దేశాల్లో ఏర్పాటు చేస్తున్నట్లు ఐఎండి పేర్కొన్నది.

సోషలిస్టు దేశాల్లో మత స్వేచ్ఛ!

సోషలిస్టు దేశాలు మతాన్ని అణచివేస్తాయన్నది ప్రపంచంలో ఒక తప్పుడు ప్రచారం. కమ్యూనిస్టులు ఏ దేశంలోనూ ఒక చర్చి, మసీదు, గుడిని కూల్చివేసిన చరిత్ర లేదు. మతాలకు చెందిన అనేక చారిత్రక కట్టడాలను ప్రతిచోటా పరిరక్షించుతున్నారు తప్ప పడగొట్టటం లేదు. కమ్యూనిస్టుల మీద ఉన్న అనేక తప్పుడు ప్రచారాలు, అపోహలను తొలగించుకుంటూ మత సంస్థలు కమ్యూనిస్టు దేశాలతో సంబంధాల కోసం చూస్తున్నాయి.

వియత్నాం జనాభాలో ఆరుశాతం మంది కాథలిక్కులు ఉన్నారు. అక్కడ మతాన్ని అవలంభిస్తున్నట్లు చెప్పుకున్న మొత్తం జనాభా పన్నెండు శాతం ఉన్నట్లు 2019 లెక్కలు వెల్లడించాయి. వాటికన్ విదేశాంగ మంత్రి ఆర్చిబిషప్ పాల్ రిచర్డ్ గలాఘర్ నాయకత్వంలో ఒక బృందం ఏప్రిల్‌లో ఆరు రోజుల పాటు పర్యటించింది. ఈ ఏడాది పోప్ ఫ్రాన్సిస్ కూడా పర్యటనకు వస్తారన్న వార్తల పూర్వరంగంలో వారు వచ్చారు.

వియత్నాంలో కమ్యూనిస్టులకు వ్యతిరేకంగా క్రైస్తవమత పెద్దలు జపాన్, ఫ్రాన్స్, అమెరికాతో కలసి నిర్వహించిన ప్రజా వ్యతిరేక పాత్ర తెలిసిందే. ఈ కారణంగా వాటికన్ ప్రతినిధులను దశాబ్దాలుగా అక్కడికి అనుమతించటం లేదు. గతేడాది ప్రభుత్వం ఆ నిషేధాన్ని ఎత్తివేసిన తరువాత వాటికన్ ప్రతినిధులు వచ్చారు. దశాబ్దాల తరువాత గత డిసెంబరులో వియత్నాంలో వాటికన్ తన శాశ్వత ప్రతినిధిని నియమించింది. ఈ ఏడాది జనవరిలో పోప్ కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధులతో భేటీ అయ్యారు.

గ్రీకు కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి దిమిత్రిస్ కౌట్‌సౌంపస్ నాయకత్వంలో ఒక ప్రతినిధి వర్గం అమెరికాలోని ఆర్చిబిషప్ ఎపిడోఫరోస్‌ను ఏప్రిల్ 26న కలుసుకున్నారు. గ్రీకు అమెరికన్ల గురించి, గ్రీసులోని చర్చికి సంబంధించిన అంశాలు వారిమధ్య చర్చకు వచ్చాయి.మతాధికారి అయిన కౌట్‌సౌంపస్ తాత 1944లో నాజీల ఆక్రమణకు వ్యతిరేకంగా పోరాడిన తీరును, ఆ వారసత్వ కొనసాగింపుగా గ్రీకు దేశం కోసం పనిచేయాలని ఆర్చిబిషప్ అభిలషించారు.

నిప్పులతో చెలగాటం ఆడే విధుల్లో అగ్నిమాపక దళ వీరులు

తమ ప్రాణాలను ఫణంగా పెట్టి ధైర్యమనే ఉష్ణబంధక కవచం తొడుక్కొని మంటలను ఆర్పుతూ ప్రజలనే కాకుండా వారి ఆస్తిపాస్తులను కూడా కాపాడే మహత్తర విధులను నిర్వహించే అగ్నిమాపకదళ సైనికులకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేయాలనే సంకల్పంతో జె జె ఎడ్మండ్‌సన్ స్థాపించిన 'అంతర్జాతీయ అగ్నిమాపకదళ దినోత్సవాన్ని' ప్రతి ఏటా 04 మే రోజున ప్రపంచదేశాలు నిర్వహిస్తున్నాయి. 04 జనవరి 1999న ఆస్ట్రేలియాలోని విక్టోరియా అడవుల్లో మంటలను ఆర్పే క్రమంలో ఐదుగురు అగ్నిమాపక సిబ్బంది ప్రాణాలు కోల్పోవడంతో వారి అద్వితీయ సేవలకు గుర్తుగా 04 మే రోజున ఈ దినోత్సవం పాటిస్తున్నారు.

సెయింట్ ఫ్లోరియన్స్ స్మారక దినం: ప్రపంచ తొలి రోమన్ బటాలియన్ అగ్నిమాపకదళ కమాండర్‌గా సేవలు అందించిన సేయింట్ ఫ్లోరియన్ స్మారకార్థం ఈ రోజున 'సేయింట్ ఫ్లోరియన్స్ డే'గా కూడా పాటించబడుతున్నది. పట్టణ, గ్రామ, పర్యావరణ, రక్షణ రంగ, పారిశ్రామిక, ఏవియేషన్, మోటార్ స్పోర్

కార్పొరేట్లకు దేశసంపద...

ప్రజాపక్షం/నల్లగొండ ప్రతినిధి: మోదీ ప్రభుత్వం దేశ సంపదనంతా ఆదాని, అంబానీలకు దోచిపెడుతుందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. నల్లగొండఖమ్మంవరంగల్ పట్టబద్ధుల ఎంఎల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న నామినేషన్ సందర్భంగా శుక్రవారం నల్లగొండలోని ఏచూరి గార్డెన్స్ లో జరిగిన సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో బిఆర్ఎస్ పదేళ్లు అధికారంలో ఉండి చేసిన అభివృద్ధి ఏమీ లేదని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాసంక్షేమమే ధ్యేయంగా ముందుకు పోతుందని అన్నారు. ఇచ్చిన 5 గ్యారంటీలలో ఇప్పటికే ఐదు గ్యారంటీలను అమలు చేస్తున్నామని అన్నారు. అధికారం కోల్పోయిన తర్వాత కెసిఆర్,కెటిఆర్‌లు మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత ఆ పార్టీ నాలుగు ముక్కలవుతుందని వ్యాఖ్యానించారు. అధికారంలో ఉన్నప్పుడు కెసిఆర్ ప్రజల సొమ్మును దోచుకోవడంతో కుటుంబం అంతా చిన్నాబిన్నమై కూతురు కవిత జైలుకెళ్ళిందని, వారు కూడా జైలుకెళ్లక తప్పదని అన్నారు.

తన ఒకటిన్నర కోటి ఆస్థిని ప్రభుత్వానికి రాసిస్తున్నా : ఎంఎల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ఎంఎల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ ఎంఎల్సీగా ఒక్క అవకాశం ఇస్తే దేశ, రాష్ట్ర రాజకీయాలలో సమూల మార్పులు తీసుకువస్తానని స్పష్టం చేశారు. గత పట్టభద్రుల ఎంఎల్సీ ఎన్నికల్లో పల్లా రాజేశ్వర్ రెడ్డి దొంగ ఓట్లతో, అవినీతి సొమ్ముతో గెలుపొందాడని విమర్శించారు. డిసిసి అధ్యక్షుడు కెతావత్ శంకర్ నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎంఎల్‌సిలు వేముల వీరేశం, బత్తుల లక్ష్మారెడ్డి, కుందూరు జైవీర్ రెడ్డి, మాజీ ఎంఎల్సీ రాము లు నాయక్, సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం పాల్గొని ప్రసంగించగా, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లొడంగి శ్రవణ్ కుమార్, కార్యవర్గ సభ్యులు పబ్బు వీరస్వామి, వి. లెనిన్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, గుత్తా అమిత్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, జెడ్పీటిసి వంగూరి లక్ష్మయ్య, తిప్పర్తి జడ్పిటిసి పాశం రామ్ రెడ్డి, చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన వెంకటరెడ్డి, జూకూరి రమేష్, పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అబివృద్ధి సాధ్యం

ఎంఎల్ఎ రాజగోపాల్‌రెడ్డి

ప్రజాపక్షం/ చండూరు: మునుగోడు ఎంఎల్ఎ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సమక్షంలో శుక్రవారం బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు జరిగాయి. నాయకులకు కార్యకర్తలకు కండువాలు కప్పి ఆయన సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్‌లో చేరిన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ తరుపున స్వాతగం ఫలికారు. బిజెపి బిఆర్ఎస్ ఒక్కటేనని, బిఆర్ఎస్‌కు ఓటువేస్తే అది బిజెపికి వేసినట్లేలేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీ భువనగిరి అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపు కోసం నాయకులు ,కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి మునుగోడు నియోజకర్గం నుంచి లక్ష ఓట్ల మెజార్టీ సాదించే దిశగా ప్రతి ఒక్కరూ పని చేయాలని సూచించారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో చండూరు మున్సిపల్ 2 వార్డు కౌన్సిలర్ మంచుకొండ కీర్తి సంజయ్, పన్నాల లింగయ్య యాదవ్, గండు వెంకట్‌గౌడ్, బుచ్చాల ప్రవీణ్, మాదగోని శేఖర్, డీలర్ వెంకటేశం, మనోహర్ ఉన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్‌గౌడ్, దోటి వెంకటేశ్ యాదవ్, గండూరి జనార్ధన్, బ్రహ్మం, మల్లేష్ పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీగా తీన్మార్ మల్లన్నను గెలిపించాలి

షేక్ కైసర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు

ప్రజాపక్షం/ సంస్థాన్ నారాయణపురం : 27న జరిగే ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మీ అమూల్యమైన మొదటి (1) ప్రాధాన్యత ఓటు వేసి తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్ కోరారు. తీన్మార్ మల్లన్న పేద ప్రజల కష్టాలు తెలిసిన వ్యక్తి. నిరుద్యోగుల బాధలు, ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగుల ఇబ్బందులు చూసిన వ్యక్తిగా పేద పిల్లల కష్టసుఖాల్లో అండగా నిలిచి వారికి అన్నీ తానే ఆసరాగా నిలిచిన వ్యక్తి మల్లన్నని ఆయన అన్నారు. ఇలాంటి పోరాటపటిమా ప్రశ్నించే తత్వం ఉన్న తీన్మార్ మల్లన్న మీ గొంతును చట్టసభలో వినిపించి మీ అభివృద్ధికి బాటలు వేయాలంటే పట్టభద్రులంత కలిసి రానున్న పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నకి మీ మొదటి ప్రాధాన్యత (1)ఓటును వేసి గెలిపించాలని అన్నారు.

బిజెపిని ఓడించేందుకు యువత ఏకం కావాలి

ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్: గత పదేళ్లుగా యువత, నిరుద్యోగులను మోసం చేస్తున్న మతోన్మాద బిజెపిని ఓడించేందుకు యువత ఐక్యం కావాలని ఎఐవైఎఫ్ పట్టణ కార్యదర్శి ఎడెల్లి శ్రీకాంత్ అన్నారు. ఎఐవైఎఫ్ 65వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని ధర్మభిక్షం భవన్ ఎదుట సంఘం జెండాను మాజీ డివిజన్ నాయకులు దంతాల రాంబాబు ఎగురవేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ 1959 మే 3న దేశ రాజదానిలో ఆవిర్భవించిన ఎఐవైఎఫ్ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని పోరాడి సాధించిందని గుర్తు చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థుల గెలుపుకు యువత కృషి చేయాలి. సంఘం పట్టణ అధ్యక్షులు బూర సైదులు, మాజీ నాయకులు బూర వెంకటేశ్వర్లు, నిమ్మల ప్రభాకర్, ఎండి పాషా, గౌస్ బాషా, తాళ్ళ సైదులు, నిమ్మల శేఖర్, నాగరాజు, రవి పాల్గొన్నారు.

పదేళ్ళలో మూడువేల కోట్లతో అభివృద్ధి

మాజీ ఎంపి బడుగుల లింగయ్య యాదవ్

ప్రజాపక్షం/సూర్యాపేట: సూర్యాపేట నియోజకవర్గాన్ని గత పదేళ్ళలో మాజీ మంత్రి, సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి మూడువేల కోట్లతో అభివృద్ధి చేశారని మాజీ ఎంపి బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేసంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు నియోజకవర్గంలో అభివృద్ధి జరగలేదని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. పట్టణ ప్రజలకు కాంగ్రెస్ నాయకులు ముసి మురికి నీరు తాపిస్తే మీషన్ భగీరథతో జగదీష్ రెడ్డి కృష్ణజలాలను అందించారని చెప్పారు. మాజీ మంత్రి జనారెడ్డికి అభివృద్ధిపై చర్చకు రావాలని జగదీష్ రెడ్డి చెప్పారే తప్పా ఎక్కడ కూడా కించపరిచేలా వాఖ్యలు చేయలేదన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, మాజీ గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, పట్టణ కార్యదర్శి బూరబాలసైదులుగౌడ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చామల గెలుపు తథ్యం

ప్రజాపక్షం/ఆలేరు : భువనగిరి పార్లమెంటు అభ్యర్థి శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు తథ్యమని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు చేసిన అభివృద్ధి ఏ విధంగా ఉందో కళ్ళకు కట్టిన విధంగా చూస్తున్నారని తెలిపారు. అధికారం రాకముందు ఆరు గ్యారెంటీలు ఉండగా ఐదు గ్యారంటీలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే ఉందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి వారిని గెలిపిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ అశోక్, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వరరాజు, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు గాజుల దశరథ, గ్రామ శాఖ అధ్యక్షుడు జనగాం శ్రీపాల్ రెడ్డి, నాయకులు దూసరి మురళి, శంకరయ్య, బిక్షపతి, గణేష్ పాల్గొన్నారు.

వార్తకు ఫోటో ఉంది

ప్రజాసంక్షేమం కోసమే ఆరు గ్యారంటీలు

ప్రజాపక్షం/గంగాధర: కరీంనగర్ జిల్లా రామడుగు మండలంలోని వెదిర, వెలిచాల, కొక్కెరకుంట, వన్నారం, రుద్రారం, రంగసాయిపల్లె గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి రాజేందర్‌రావుకు మద్దుతుగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శుక్రవారం ఎన్నికల పర్చారాన్ని నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసంక్షేమం కోసమే ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలను ఖచ్చితంగా అమలు చేసి తీరుతామన్నారు. ఇప్పటికే ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, 500లకే సిలిండ్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందజేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. వచ్చే ఆగస్టు 15లోగా మిగిలిన గ్యారంటీలను అమలు చేయడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమన్నారు. గత ఐదేళ్లలో అవకాశమిచ్చిన బండి సంజయ్ కులమతం పేరుతో పబ్బం గడిపి అభివృద్ధిని పక్కనపెట్టారని, ఈ సారి కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావుకు అవకాశమిస్తే అభివృద్ధి పథంలో నిలుపుతామన్నారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొమ్మరవేని తిరుపతి, ఎంపిపి జవ్వాజి హరీష్, సింగిల్ విండో చైర్మన్ ఒంటెల మురళీ కృష్ణారెడ్డి, వెన్నం రాజమల్లయ్య, పులి ఆంజనేయులు గౌడ్, బండపల్లి యాదగిరి, నేరెళ్ల ఆంజనేయులు, కాడె శంకర్, తాజా మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులున్నారు.

ఇద్దరు మంత్రులున్నా రైతులకు సాగునీరివ్వలే

మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి



ప్రజాపక్షం/ సూర్యాపేట(పెన్‌పహాడ్): ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఇద్దరు మంత్రులు ఉన్న రైతులకు సాగునీరివ్వలేదని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని దూపహాడ్‌లో పార్లమెంట్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలు కారే కావాలి కేసిఆర్ సారే రావాలని అని కోరుకుంటున్నారని చెప్పారు. బిఆర్ఎస్ పాలనలోనే రెండు పంటలకు సంపూర్ణంగా సాగునీటి తోపాటు మిషన్ భగీరథ ద్వారా తాగునీరు అందించామన్నారు. అమలు కాని హామీలను ప్రజలకు ఇచ్చి అధికారంలో వచ్చిన కాంగ్రెస్ పార్టీ అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నెమ్మాది భిక్షం, మండల పార్టీ అధ్యక్షులు దొంగరి యుగేందర్,ఇస్లావత్ రామచంద్రు నాయక్, బిట్టు నాగేశ్వర్ రావు, మండల బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల జోలికి వస్తే ఫుట్‌బాల్ ఆడుతా

మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి

ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్: ప్రజల జోలికి వెళ్లి ఇబ్బందులకు గురి చేస్తే ఫుట్‌బాల్ ఆడుతానని మాజీ మంత్రి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జీ రాంరెడ్డి దామోదర్ రెడ్డి మాజీ డిసిఎంఎస్ చైర్మన్ వట్టే జానయ్య యాదవ్‌ను పరోక్షంగా హెచ్చరించారు. భూకబ్జాలు చేస్తూ సామాన్యులను ఇబ్బందులు పెడుతున్న అతడిని జైలుకు పంపేంత వరకు వదిలి పెట్టే ప్రసక్తే లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం మండల పరిధిలోని గాంధీనగర్‌లో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీరారెడ్డిని గెలిపించాలని కోరుతూ రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ గాంధీనగర్ ను జానయ్య గాడ్సే నగర్‌గా మార్చారని దానిని తిరిగి గాంధీనగర్‌గా మార్చుతానన్నారు. గ్రామంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం కృషి చేస్తానని చెప్పారు. ఆ నాయకున్ని చూసి ఎవ్వరు కూడా భయపడాల్సిన అవసరం లేదని మనోధైర్యాన్ని ప్రజలకు కల్పించారు. ఇప్పటికే అతడిపై అనేక కేసులు ఉన్నాయని వాటి నుండి బయట పడేందుకు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు తన వద్దకు కొంత మందిని పంపి సంప్రదింపులు జరిపితే నిరాకరించానని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ రౌడి, గుండాయిజాలను ప్రోత్సహించదని స్పష్టం చేశారు. గాంధీనగర్ ప్రజలకు ఏ చిన్నపాటి సమస్య వచ్చిన నేరుగా తన ఇంటికి తలపులు తడితే కంటికి రెప్పలా కాపాడుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేణారెడ్డి, మాజీ సర్పంచ్ ఉగ్గం బుచ్చిరాములు, స్థానిక నాయకులు ఎండి ఖలీల్, రహమాన్, షెక్ రషీద్, ఉప్పలయ్య, రూబెన్, వీరయ్య, వీరారెడ్డి, సైదులు, గంగరాజు, భాను, భీష్మ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు పటిష్టమైన భద్రత

ప్రజాపక్షం/సూర్యాపేట: పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు పటిష్టమైన భద్రత ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పి బికె రాహుల్ హెగ్డే అన్నారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎన్నికల నిర్వహణ, బందోబస్తుపై నల్గొండ పార్లమెంట్ జనరల్ అబ్సర్వర్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్ వెంకట్రావ్‌తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలను ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించేందుకు పటిష్టమైన భద్రత, ఈవిఎం స్ట్రాంగ్ రూంలు, ఎన్నికల కౌంటింగ్ కేంద్రాల వద్ద ఎన్నికల నిబంధనల ప్రకారం పోలీస్ బందోబస్తు, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవిఎంలను భద్రపర్చినట్లు తెలిపారు. సమస్యాత్మకమైన ప్రాంతాల్లో నిఘా ఉంచామని, పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అంతరాష్ట్ర, జిల్లా సరిహద్దులతో పాటు ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టులను ఏర్పాటు చేసి అక్రమ మద్యం, నగదు, ఆభరణాలను సీజ్ చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల విధుల నిర్వహణపై ఇప్పటికే పోలీస్ సిబ్బంది శిక్షణ ఇచ్చినట్లు పేర్కొన్నారు. అనంతరం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ మాట్లాడుతూ ఎన్నికల సామాగ్రి, ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి రక్షణ కల్పిస్తున్నట్లు తెలిపారు. సమస్యాత్మకమైన ప్రాంతాల్లో భద్రత సిబ్బంది కేటాయింపు, విధుల్లో కమ్యూనికేషన్ వ్యవస్థ, ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బంది మధ్య సమన్వయం చాలా ముఖ్యమని సూచించారు. పోలీసు పరశీలకులు అమోగ్ జీవన్ గోవాకర్, జనరల్ పరిశీలకులు మనోజ్ కుమార్ మానిక్ రావు, ట్రైని ఐపిఎస్ అధికారి రాజేష్ మీనా, స్పెషల్ బ్రాంచ్ ఇన్ స్పెక్టర్ వీరరాఘవులు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీ సంతకం ఫోర్జరీ చేస్తే నాకు కాంగ్రెస్ 'బి' ఫామ్ ఇస్తుందా?

ప్రజాపక్షం/భువనగిరిరూరల్: రాహుల్ గాంధీ సంతకం ఫోర్జరీ చేస్తే నాకు కాంగ్రెస్ బి ఫామ్ ఇస్తుందా అని కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. భువనగిరి జిల్లా కేంద్రంలో దీప్తి హోటల్లో మీడియా సమావేశం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడారు. నేను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అత్యంత సన్నితుడు అయితే భువనగిరి పార్లమెంట్ ప్రజలకు మంచిదేగా, ఈ ప్రాంతం అభివృద్ధి జరుగుతుందన్నారు. బుర నర్సయ్య గౌడ్ ఎంపీగా ఉన్న సమయంలో నువ్వు తెచ్చిన నిధుల పైన శ్వేతాపత్రం విడుదల చేయాలన్నారు. బూర నర్సయ్య గౌడ్ ప్రచారంలో ఏడూ నియోజకవర్గంలో పోటీ చేసిన అభ్యర్థులు ఎందుకు ప్రచారంకి రావడం లేదన్నారు. కులం , మతం అడ్డుపెట్టుకుని రాజకీయాలు చేస్తున్నాడన్నారు. పసుమముల గ్రామంలో సర్వే 106 భూమి ఏడూ ఎకరాల భూమికి ఎల్ఓసి ఇచ్చిన ఘనుడు బుర నర్సయ్య గౌడ్ అన్నారు. నర్సయ్య గౌడ్ ఎవరితో సంసారం చేస్తుండు ... ఎన్నికల ఆఫడివిట్‌లో చెప్పిండా అని అన్నారు. 2014 విభజన చట్టం ప్రకారం తెలంగాణ ఎయిమ్స్ వచ్చిందన్నారు. బుర నర్సయ్య గౌడ్ ఎయిమ్స్ రాకుండా అడ్డుకునేందుకు ప్రయత్నం చేశారన్నారు. భువనగిరి ఎంపీ గా కోమటిరెడ్డి వెంకటరెడ్డి నిధుల కోసం,అభివృద్ధి కోసం ప్రధాన మంత్రి మోడీ చాలాసార్లు కలిశారన్నారు. నువ్వు ఎంపీగా ఉండి ఎన్నిసార్లు ప్రధాన మంత్రి కలిశారో చెప్పాలన్నారు. చేస్తున్నారన్నారు. కులమతాలకు అతీతంగా కోమటిరెడ్డి బ్రదర్స్ చేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి పున్న కైలాస్ నేత భువనగిరి మున్సిపల్ చైర్మన్ పొతం శెట్టి వెంకటేశ్వర్లు, టిపిసిసి డెలిగేట్ మెంబర్ తంగళ్ళపల్లి రవికుమార్, సభ్యులు రామ్, నియోజకవర్గ కోఆర్డినేటర్ లక్ష్మి , శ్రీకాంత్ యాదవ్ పాల్గొన్నారు.

ఖమ్మం జిల్లాను అగ్రగామిగా నిలుపుతాం :మంత్రి తుమ్మల

ప్రజాపక్షం/ ఖమ్మం : ప్రభుత్వంలో ముగ్గురు మంత్రులం పని చేస్తున్నామని ఖమ్మంజిల్లాను అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతామని రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. కబ్బాలు లేని, దౌర్జన్యాలు లేని పోలీసులతో పని లేని ఖమ్మమే లక్ష్యంగా ముందుకు సాగుతామని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో ఖమ్మం కార్పోరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ, కార్పొరేటర్లు కొత్తపల్లి నీరజ, సరిపూడి రమాదేవి తుమ్మల నాగేశ్వరరావు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, నగర అధ్యక్షులు మహ్మద్ జావిద్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ ఏఐసిసి ఆదేశానుసారం సిఎం నిర్ణయం మేరకు పార్టీని మరింత బలోపేతం చేసే లక్ష్యంతో అనేక మందికి పార్టీలోకి ఆహ్వానిస్తున్నామని ఆయన తెలిపారు. అందులో భాగంగానే మేయర్ ఇతర కార్పొరేటర్లు పార్టీలో చేరారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మెజార్టీ పార్లమెంటు స్థానాలు దక్కించుకోవడమే కాంగ్రెస్ లక్ష్యమన్నారు.. మూడు నెలల్లో లేదంటే ఆరు నెలల్లో ప్రభుత్వాన్ని పడగొడతామని కొందరు మాట్లాడుతున్నారని తుమ్మల ఆరోపించారు. మహారాష్ట్ర మాదిరి ప్రయోగాలు చేస్తారా అని ప్రశ్నించిన తుమ్మల బిజెపిని నిర్వీర్యం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. 14, 15 స్థానాల్లో గెలిస్తే పెండింగ్ ప్రాజెక్టులను సాధించుకోవచ్చునని, జాతీయ రహదారుల సాధన, మూసి నది ప్రక్షాళన సాధ్యమవుతుందన్నారు. ఖమ్మం చుట్టూ రింగు రోడ్డు ఏర్పాటు జరుగుతుందని కాంగ్రెస్ గెలుపు కోసం కష్టపడిన వారికి ప్రాధాన్యత లభిస్తుందన్నారు. పార్టీలో కొత్తగా చేరిన వారు సైతం గతంలో ఉన్న కాంగ్రెస్ కార్యకర్తలకు ప్రాధాన్యత నివ్వాలన్నారు. రుణ మాఫీని రెండు, మూడు నెలల్లో అమలు చేసి తీరుతామని తుమ్మల స్పష్టం చేశారు. అన్ని గ్యారెంటీలను అమలు చేస్తామని, ప్రజలే ముఖ్యమని తుమ్మల తెలిపారు. కాంగ్రెస్‌లో చేరిన మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ 25 ఏళ్ల నుండి తుమ్మలతో కలిసి పని చేశామని నిజాయితీగా పనిచేశామన్నారు. తుమ్మల సహకారంతో అభివృద్ధి చేస్తామని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్,నగర అధ్యక్షులు మహ్మద్ జావిద్, పలువురు కార్పొరేటర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

బిజెపిని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలి

విద్య, వైద్యం, ఉపాధి హక్కుల సాధనకై ఎఐవైఎఫ్ నిరంతరం పోరు

ప్రజాపక్షం/వలిగొండ : వలిగొండ మండల కేంద్రంలో ఏఐవైఎఫ్ 65వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి సుద్దాల సాయికుమార్ జెండా ఆవిష్కరించారు. దేశ ప్రజల మధ్య విచ్ఛిన్నకర వైషమ్యాలను సృష్టిస్తూ మరల అధికారంలోకి రావడానికి నీచ కుయుక్తులు పన్నుతున్న బీజేపీని త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో ఓడించాలని విద్య, వైద్యం, ఉపాధి హక్కుల సాధనకై ఏఐవైఎఫ్ నిరంతరం పోరు సల్పిస్తుందని అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్ అన్నారు. నేటికీ అనేకమైన ఉద్యమాలు చేస్తూ, విద్య, వైద్య వ్యాపారాన్ని రద్దు చేయాలని, ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం, పని హక్కును ప్రాథమిక హక్కుగా గుర్తించాలని, సమగ్ర యువజన విధానం కోసం, ప్రకృతి సంపద ప్రజలకే దక్కాలని, భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయ్మెంట్ గ్యారెంటీ యాక్ట్‌ను రూపొందించి, అమలు చేయాలని, నూతన జాతీయ విద్యా విధానాన్ని ఉపసంహరించుకోవాలని, దేశ వ్యాప్తంగా ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగ పోస్టులను భర్తీ చేయాలని ఏఐవైఎఫ్ పోరాటాలు చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ అతుల్ కుమార్, అంజన్ మ రణం దేశంలో వామపక్షాలకు తీరని లోటని, స్వాతంత్ర్యానంతర భారతదేశ చరిత్రలో ఫైర్ బ్రాండ్ విద్యార్థి నాయకుల్లో కామ్రేడ్ అతుల్ ఒకరని, ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘంలో జాతీయ అధ్యక్షుడిగా పనిచేశారని గుర్తు చేశారు. స్వామినాథన్ కమిషన్ సభ్యుడు కామ్రేడ్ అతుల్ కుమార్ అం జన్ ఏకైక రైతు నాయకుడని, స్వామినాథన్ కమిషన్ నివేదికను రూపొందించడంలో ఆయన పాత్ర ఆధునిక భారతీయ వ్యవసాయ చరిత్రలో ఒక సువర్ణాధ్యాయమన్నారు. మారోజు నరసిమాచారి, లింగస్వామి, ఎంగోజు ప్రశాంత్, అంజయ్య,మనీష్ పాల్గొన్నారు.

నిత్య ప్రజాసేవకుడు అతుల్‌కుమార్ అంజాన్

- సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి

ప్రజాపక్షం/హుజూర్‌నగర్: అంకిత భావంతో కూడిన నిత్య ప్రజాసేవకుడు అతుల్‌కుమార్ అంజన్ అని సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం అనారోగ్య కారణాలతో చెంది న సిపిఐ సీనియర్ నాయకులు, అఖిల భారత కిసాన్ సభ జాతీయ ప్రధాన కార్యదర్శి అతుల్‌కుమార్ అంజన్ చిత్రపటానికి సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్‌గౌడ్, గన్నా చంద్రశేఖర్, సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, స

బిజెపి మతోన్మాదం ప్రజాస్వామ్యానికి విఘాతం

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

సిపిఐ తోడుంటే కాంగ్రెస్ గెలుపు ఖాయం : తుమ్మల

ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి: సిపిఐ తోడుం టే కాంగ్రెస్ గెలుపు ఖాయం అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని బాలాజీ గార్డెన్స్‌లో కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపును కాంక్షిస్తూ ఇండియా కూటమి ఆధ్వర్యంలో సిపిఐ పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి మంత్రి తుమ్మల ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. రాష్ట్రంలో వ్యవసాయ పురోగతికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో సాగునీటి ప్రాజెక్టులను,వ్యవస్థలను నిర్వీర్యంలో చేసి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దిగజార్చిందని ఆరోపించారు. బీఆర్ఎస్ అనాలోచిత నిర్ణయాలతో స్కీములన్ని స్కాములైయ్యాయన్నారు. ప్రకృతి వైపరీత్యాలతో ఏ ఒక్క రైతు పంటలు నష్టపోవద్దని ప్రభుత్వమే భీమా ప్రీమియాన్ని చెల్లించి పంటల భీమా పథకాన్ని వచ్చే వానాకాలం సీజన్ నుంచి ప్రారంభిస్తామని ప్రకటించారు. రైతులు సాగు చేసిన పంటల దిగుబడులు తగ్గితే పంటల భీమా పథకాన్ని వర్తింప చేసే పంట పరిహారం అందిస్తామని మంత్రి తుమ్మల ప్రకటించారు. రైతులకు ఇచ్చిన హామీ మేరకు ఆగస్టు 15 నాటికి రెండు లక్షల రుణమాఫీ పథకం అమలు చేస్తామని పునరుద్ఘటించారు. దేశ సార్వభూమాధికార, సమగ్రతను కాపాడడానికి ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. కేంద్రం నుంచి పోడు భూములకు పట్టాలు, జాతీయ రహదారుల మంజూరు అనుమతులు త్వరితగతిన తీసుకురావాలంటే కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంట్‌కు పంపించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ బిజెపి మతోన్మాదం ప్రజాస్వామ్యనికి విఘతంతో పాటు సార్వభౌమాధికారం, సమగ్రతకు ముప్పు పొంచి ఉందని అన్నారు. నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అప్రజాస్వామిక, కార్మిక, ప్రజా వ్యతిరేక పరిపాలన కొనసాగిస్తువచ్చిందన్నారు. అనేక విధాలుగా కార్పోరేట్ వ్యక్తులకు, సంస్థలకు ప్రజాధనాన్ని అప్పనంగా అప్పగించిందని ఆరోపించారు. దేశంలో నిరుద్యోగ సమస్యలతో పాటు కార్మికులపై నల్ల చట్టాలు రూపొందించి అమలు చేస్తుందన్నారు. పనిగంటల వేళలను పెంచే కుట్రలు చేస్తూ మతోన్మాదాన్ని పెంచిపోషించిందన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికలను ఆశామాషీగా తీసుకోవద్దని సూచించారు. మోడీ ప్రభుత్వాన్ని తమ ఓట్ల ద్వారా గద్దె దించాలని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా ఇండియా కూటమి పక్షమైన కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ విజయాన్ని కాంక్షిస్తు కూటమి పార్టీల శ్రేణులు కష్టపడి ఎన్నికలు పూర్తి అయ్యే వరకు శ్రమించాలని పిలుపునిచ్చారు. ఇంకా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరా నాయక్, ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ మాట్లాడుతూ..గత బీఆర్ఎస్ నుంచి గెలుపొందిన ఎంపీలతో మనకు ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. ఇండియా కూటమి కేంద్రంలో అధికారంలోకి వస్తే మనకు మంచి అవకాశాలు కూడా ఉంటాయని, తద్వారా మన ప్రాంతం ఎంతో అభివృద్ధి దిశగా ముందుకు సాగే అవకాశాలుంటాయన్నారు. సమావేశంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్‌చందర్ రెడ్డి, పిసిసి ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి, అర్బన్ అధ్యక్షులు ఘనపురపు అంజయ్య, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తక్కెళ్లపల్లి శ్రీనివాస రావు, భాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి బి. విజయసారధి, జిలా కార్యదర్శివర్గ సభ్యులు బి.అజయ్‌సారధి రెడ్డి, నల్లు సుధాకర్ రెడ్డి, వార్డు కౌన్సిలర్ బి. నీరజాధర్మన్న ,పెరుగు కుమార్, కట్టబోయిన శ్రీనివాస్,నక్క నాగార్జున, రేషపల్లి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

అతుల్‌కుమార్ అంజన్ మృతి వామపక్ష ఉద్యమానికి తీరని లోటు

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు

ప్రజాపక్షం/మహబూబాబాద్: సీపీఐ జాతీయ కార్యదర్శి వర్గ సభ్యులు, ఏఐకేఎస్ జాతీయ కార్యదర్శి అతుల్ కుమార్ అంజాన్ మృతి దేశంలో వామపక్ష ఉద్యమానికి తీరని లోటు అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. శుక్రవారం సిపిఐ జాతీయ కార్యదర్శి అతుల్ కుమార్ అంజాన్ అనారోగ్యంతో మృతిచెందగా సిపిఐ పార్లమెంటు ఎన్నికల సభ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కెళ్ళపల్లి శ్రీనివాసరావు, భాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారథి, కొత్తగూడెం జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, ములుగు జిల్లా తోట మల్లికార్జునరావు తదితరులతో కలిసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ చిన్ననాటి నుంచే విద్యార్థి ఉద్యమంలో అగ్రభాగాన నిలిచిన అతుల్ కుమార్ అంజాన్ పార్టీ, రైతు ఉద్యమంలో జాతీయ స్థాయిలో నాయకత్వం వహించారని అన్నారు. అనేక ప్రజాసమస్యలపై పోరాటాలు నిర్వహించిన అతుల్ కుమార్ అంజాన్ ఆకస్మిక మృతి సీపీఐ కి, ప్రజా ఉద్యమాలకు తీరని నష్టమని అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకు వెళతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర, జిల్లా నాయకులు పంజాల రమేష్, బి. అజయ్, నల్లు సుధాకర్ రెడ్డి, తమ్మెర విశ్వేశ్వర రావు,కల్లూరి వెంకటేశ్వరరావు, ఏపూరి బ్రహ్మం, కట్టెబోయిన శ్రీనివాస్, ఏపూరి లత, ఎస్ పుల్లారెడ్డి, మున్నా, లక్ష్మి కుమారి తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమానికి కృషి

ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : అఖిలభారత కిసాన్ సభ జాతీయ ప్రధాన కార్యదర్శి, అతుల్‌కుమార్ అంజన్ అనారోగ్యంతో మృతి చెందడం విచారకరమని ఆయన సేవలు మరువలేనని సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ అన్నారు. శుక్రవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఏఐటియుసి కొమురయ్య భవన్లో సంతాపం వ్యక్తం చేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి రాజ్ కుమార్ మాట్లాడుతూ, సిపిఐ జాతీయ కార్యదర్శి, అఖిలభారత కిసాన్ సభ జాతీయ ప్రధాన కార్యదర్శి, కామ్రేడ్ అతుల్ కుమార్ అంజన్ అనారోగ్యంతో ఈ రోజు లక్నోలో మరణించారని, వారు విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షుడిగా, రైతు సంఘ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉంటూ బిజెపి రైతాంగానికి వ్యతిరేకంగా తెచ్చిన 3 నల్ల చట్టాలను రద్దు చేయాలని ఢిల్లీలో చేసిన రైతాంగ పోరాటంలో ప్రధాన భూమిక పోషించారని అన్నారు. పార్టీ జాతీయ కార్యదర్శిగా బహుముఖమైన సేవలు అందించారని జాతీయ సమితి నుంచి తెలంగాణ రాష్ట్రానికి నిర్మాణ బాధ్యులుగా కూడా సేవలు అందించారని అన్నారు.

పెట్టుబడిదారి వ్యవస్థకు ప్రత్యామ్నాయం మార్క్సిజమే

ప్రజాపక్షం/హసన్ పర్తి : పెట్టుబడిదారి వ్యవస్థకు ప్రత్యామ్నాయం మార్క్సిజమేనని జిల్లా సీపీఐ సీనియర్ నాయకులు నేదునూరి రాజమౌళి అన్నారు. శుక్రవారం హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలం సుబ్బయ్యపల్లి గ్రామంలో పుట్ట మనోజ్‌కుమార్ అధ్యక్షతన సీపీఐ శాఖా మహాసభ జరిగింది. ఈ సభకు సీనియర్ నాయకులు నేదునూరి రాజమౌళి ముఖ్య అతిథిగా మాట్లాడారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో ఇండియా కౌటమి అభ్యర్థిని గెలిపించాలని కోరారు. గ్రామ శాఖ నూతన కార్యదర్శిగా వాస్కుల భరత్‌ను,సహాయ కార్యదర్శులుగా పుట్ట రవిందర్, పుట్ట శ్రీను, కమిటి సభ్యులుగా పుట్ట మనోజ్‌కుమార్,సుంచు రాజు,సుంచు పవన్ కళ్యాణ్, పుట విన్సెంట్, విశాల్, పుట్ట నితిన్‌బన్ని, రాము,నివాస్,రాజులను ఎన్నుకున్నారు

పోస్టల్ బ్యాలెట్ల ఓట్ల సరళి పరిశీలన

ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి : మెదక్ పోస్టల్ బ్యాలెట్ల ఓట్ల సరళిని జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. కలెక్టర్ కార్యాలయం, ఆర్డీవో మెదక్ కార్యాలయంలలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ల సరళిని శుక్రవారం జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ రాహుల్ రాజ్,జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీవో రమాదేవిలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్ సరళిని, ఎలాంటి పొరపాట్లు చెయ్యొద్దని, ఓటు వేయడానికి వచ్చే ప్రతి ఓటర్ కి గుర్తింపు కార్డు ఉండాలని అన్నారు. ఫారం 13ఏ, 13బి, 13సి లను సరిచూసుకోవాలని, పోలింగ్ కేంద్రం వద్ద ఎలాంటి సమస్యలు రాకుండా చూడాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ నిర్వహణ గురించి,రాజకీయా పార్టీలకు, ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు ముందే సమాచారం ఇచ్చామని, ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ప్రతీ ఉద్యోగి తన విలువైన ఓటు వినియోగించుకోవాలని సూచించారు.

కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్

ప్రజాపక్షం/బచ్చన్నపేట: లోక్ సభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని నర్మెట సీఐ సాయి కిరణ్ పేర్కొన్నారు. దీనిలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలో కేంద్ర సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించామని వారు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు సతీష్, శ్వేత, కేంద్ర బలగాల సీఐ వైసీహెచ్‌కె రావు, ఎస్ఐ బాబురావు, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

ప్రజాపక్షం/మనోహరాబాద్ : రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మరణించిన సంఘటన మనోహరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పోతారం గ్రామానికి చెందిన సత్యనారాయణ గురువారం రాత్రి ద్విచక్ర వాహనంపై పాలట గ్రామం నుండి లింగారెడ్డిపేట గ్రామానికి వెళ్తున్నారు. ఈ క్రమంలో మార్గ మధ్యలో పాలాట గ్రామానికి చెందిన కొందరు రైతులు రోడ్డుపై వడ్ల కుప్పలను పోయడంతో చీకట్లో సరిగా గమనించక వరి ధాన్యం కుప్పను ఢీకొని తీవ్రరక్త గాయాల పాలయ్యాడు. స్థానికులు చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్ లో తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సత్యనారాయణ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కరుణాకర్ రెడ్డి తెలిపారు. మండలంలోని రైతులు ఎవరుకూడా రోడ్లపై వరి ధాన్యం కుప్పలు పోసి ప్రయాణికులకు ఆటంకాలు కలగనివ్వొద్దని సూచించారు.

కార్పొరేట్లకు దోచిపెట్టి, ప్రజల నడ్డివిరిచారు

ప్రజాపక్షం/వర్ధన్నపేట : నరేంద్ర మోడీ దేశంలో హింసా పాలన కొనసాగిస్తున్నాడని, దేశ ప్రజలు మోడీ అరాచక పాలనను గమనిస్తున్నారని త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మోడీ పతనం గ్యారంటీ అని కాంగ్రెస్ లీగల్ సెల్ రాష్ట్ర నాయకులు కనకం రమేష్ తెలిపారు. శుక్రవారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బిడి రాజిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, పట్టణ అధ్యక్షులు మైస సురేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కాంగ్రెస్ లీగల్ సెల్ రాష్ట్ర నాయకులు కనకం రమేష్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వంలో నరేంద్ర మోడీ పది సంవత్సరాలు దేశాన్ని కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టి సామాన్య ప్రజల నడ్డివిరిచారని ఆరోపణలు గుప్పించారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య దేశంలోనే అత్యధిక మెజారిటీతో గెలుపొందబోతుందని జోస్యం చెప్పారు. విద్యావంతురాలిగా, తండ్రికి తగ్గ తనయురాలు కడియం కావ్య ప్రజల్లో మంచి పేరు తెచ్చుకుందని అన్నారు.వైద్య వృత్తిలో కొనసాగుతూనే ప్రజా సేవకై కడియం ఫౌండేషన్ ద్వారా సేవలు అందించారని గుర్తు చేశారు. కాంగ్రెస్ లీగల్ సెల్ రాష్ట్ర నాయకులు మునిగల రవిందర్, గోవింద్ నాగభూషణం, కొంకపాక కృష్ణ, సినపల్లి మధుకర్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్, సిలువేరు శ్రీధర్,ఐత సుధాకర్, పులి శ్రీనివాస్, కొండేటి బాలకృష్ణ, ఎర్ర ప్రేమ్ రాజ్, ఎర్ర శ్రీకాంత్, అంగోతు లచ్చిరాం నాయక్,చీటూరి రాజు, కొండేటి సుధాకర్, కొండేటి మహేందర్, కొండేటి సాంబయ్య, పారనంది రాజు, మైబెల్లి పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో ఆణిముత్యాలు

ప్రజాపక్షం/మంగపేట: ములుగు జిల్లా మంగపేట మండలం బుచ్చంపేట గ్రామానికి చెందిన తాళ్లూరి మధుకర్ రమాదేవి దంపతుల కుమార్తె తాళ్లూరి గౌతమి 5వ తరగతి నుండి మహాత్మా జ్యోతిభా పూలె బీసీ వెల్ఫర్ గురుకులం నెక్కొండ నెగిటివ్ ప్లేస్ ఖానాపూర్ మండలం అయినపల్లి ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతుంది. 2024 తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన 10 వ తరగతి పరీక్ష ఫలితల్లో 10/10 కి సాధించి మండలంలో టాపర్ గా నిలిచింది. మంగపేట మండలం బుచ్చంపేట గ్రామానికి చెందిన పర్వతం సత్యం సారమ్మ దంపతుల కుమారుడు పర్వతం ఆనంద్ తిమ్మంపేట ప్రభుత్వ పాఠశాలలో 9.0 తో పాఠశాలలో టాపర్ గా నిలిచాడు వీరిని గ్రామ పంచాయతీ కార్యదర్శి సిబ్బంది గ్రామ ప్రజలు కలసి సన్మానించడం జరింగింది. వారు మాట్లాడుతూ మన గ్రామంలో మొట్టమొదటిగా గౌతమి 10/10 మార్కులు సాధించినందుకు ఆనంద్ 9.0 వచ్చినందుకు అభినదనలు తెలుపుతూ ప్రయివేట్ పాఠశాల కన్నా ప్రభుత్వ పాఠశాలలు మిన్నా అని నిరూపించారు. మాజీ సర్పంచ్ పగిడిపల్లి వెంకటేశ్వర్లు, గడ్డం శ్రీహరి, గ్రామ కార్యదర్శి సుదర్శన్, కారోబార్ మద్దెల లక్ష్మణ్, పల్లె శోభన్, బాబు, ఎంపెల్లి సమ్మయ్య,బంటు రాములు, రాస కొండ సోమయ్య, రవీందర్, మామిడి ఎల్లమ్మ, కృష్ణచారి రెడ్డి శ్రీను పాల్గొన్నారు.

నిబంధనల ప్రకారమే ఇవిఎం కేటాయింపు

జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పి. ప్రావిణ్య

ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి : రాజకీయ పార్టీ ప్రతినిదుల సమక్షంలో అదనపు ఈవీఎంల సప్లమెంటరీ రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేశామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిణి పి. ప్రావిణ్య అన్నారు. లోకసభ ఎన్నికల నేపథ్యంలో వరంగల్ పార్లమెంట్ స్థానానికి 42 మంది పోటీలో ఉన్నందున ఎన్నికల సంఘం కేటాయించిన అదనపు ఈవీఎంలకు నియోజకవర్గాల వారిగా వరంగల్ తూర్పు, వర్ధన్నపేటలోని పోలింగ్ కేంద్రాలకు మూడు బియూలు, నర్సంపేటకు మూడు బియూలు చొప్పున బ్యాలెట్‌యూనిట్లు,కంట్రోల్ యూనిట్లు, వీవీప్యాట్ల సప్లమెంటరీ రాండమైజేషనను ఈఎంఎస్ వారు రూపొందించిన సాఫ్ట్‌వేర్‌ను వినియోగిస్తూ ఆన్‌లైన్‌లో జిల్లా ఎన్నికల అధికారి శుక్రవారం ఎన్నికల సహాయ రిటర్నింగ్ అధికారులు , వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 106 వరంగల్ తూర్పు, 107 వర్ధన్నపేట, 103 నర్సంపేట అసెంబ్లీ నియోజకవర్గాలకు 792 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి మొత్తం బ్యాలెట్ యూనిట్లు 2615బియూలుఅవసరముండగా మొదటి రాండమైజేషన్ ద్వారా 988, సప్లమెంటరీ రాండమైజేషన్ ద్వారా 1627 బియూలు, మొదటి రాండమైజేషన్ ద్వారా 988, కంట్రోల్ యూనిట్స్ (125శాతం) మొదటి రాండమైజేషన్ ద్వారా వివిప్యాడ్స్ (140 శాతం) 1108లను ఎన్నికల నిబంధనలమేరకు కేటాయించడం జరిగిందన్నారు. అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీఓలు కృష్ణవేణి, సిదం దత్తు, ఎన్నికల పర్యవేక్షకులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈవీ శ్రీనివాస్, అమరేందర్ రెడ్డి, ఇంద్ల నాగేశ్వర్‌రావు, ఫైజోద్దిన్ పాల్గొన్నారు.

బిజెపి, బిఆర్ఎస్ రెండూ ఒకటే

జహీరాబాద్ ఎన్నికల ప్రచారంలో మంత్రి దామోదర్ రాజనర్సిం

ప్రజాపక్షం/అల్లాదుర్గం:బిజెపి బీఆర్ఎస్ పార్టీలు రెండు తోడు దొంగలని తెలంగాణను పది సంవత్సరాలు అధికారంలో ఉండి తెలంగాణను దోచుకున్నారని మంత్రి దామోదర్ రాజనర్సింహా ఆరోపించారు. మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలం ముస్లాపూర్ ఎంజిఎస్ ఫంక్షన్‌హాల్‌లో జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్ తరపున ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనరసింహ మాట్లాడారు.కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో బిఆర్ఎస్ 10 సంవత్సరాలు అధికారంలో ఉండి తెలంగాణను దోచుకున్నారని మండిపడ్డా రు. నాలుగు నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కట్టి కుటుంబ పాలనకు చమర గీతం పాడారని తెలిపారు.బిజెపిప్రభుత్వం భారత రాజ్యాం గాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తుందని వారి కుట్రలు కూకిటివేళ్ళతో పెకిలించాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో జహీరాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కర్‌ను భారీ మెజార్టీతో గెలిపించి పార్లమెంట్‌కు పంపాలని కోరారు. జహీరాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కర్ మాట్లాడుతూ బిజెపి రామునిపై రాజకీయం చేస్తుందని రామ మందిర నిర్మా ణం తామే నిర్మించామని చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు.జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు, మాజీ ఎమ్మె ల్యే ఏనుగు రవీందర్ రెడ్డి, అల్లాదుర్గం మండల కాం గ్రెస్ అధ్యక్షులు శేషారెడ్డి, నిమ్మ రమేష్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

విధుల్లో నిబంధనలు పాటించాల్సిందే

జిల్లా ఎన్నికల అధికారిరాహుల్ రాజ్

ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి : పార్లమెంట్ ఎన్నికల విధులు నిర్వహించే పిఓ, ఏపిఓ అధికారులు శిక్షణ తరగతులు శ్రద్ధగా విని సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. శుక్రవారం జిల్లా లోని పిఓ, ఏపిఓ, పోలింగ్ సిబ్బందికి మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెండవసారి జరిగిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి పోలింగ్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది ట్రైనింగ్ క్లాస్ లాకు తప్పని సరిగా హాజరు కావాలని తెలిపారు. పోలింగ్ డే సందర్భంగా పిఓ లు తీసుకోవాల్సిన చర్యలు, బాధ్యతపై క్లుప్తంగా వివరించారు. ఎన్నికల కమిషన్ ప్రతి అంశానికి విధులకు సంబంధించిన నిబంధనలు జారీ చేసిన నేపథ్యంలో పిఓ బుక్ ను పొందుపర్చిన నియమావళి ప్రకారం గా విధులు నిర్వహించాలన్నారు. మాక్ పోలింగ్ సందర్భంగా పాటించవలసిన అంశాల గురించి వివరించారు. మాక్ పోలింగ్ ఉదయం 5.30 గంటల లోగా పూర్తి చేయాలని, కనీసం ఇద్దరు ఏజెంట్లు తప్పని సరిగా ఉండాలన్నారు. పిఓ లు ఎలాంటి పొరపాట్లు చేయరాదన్నారు. డిస్ట్రిబ్యూషన్ రోజు ఈవిఎం లు తీసుకొని పోలింగ్ డే పూర్తయిన తర్వాత సాయంత్రం కాగానే తిరిగి ఇవ్వవలసిన బాధ్యత పి.ఓ లేదన్నారు. పోల్ తర్వాత రిపోర్ట్ తయారు చేయాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ని సమర్థవంతంగా అమలు చేయాలని, తప్పులు జరిగితే క్రమ శిక్షణ చర్యలు తీసుకుంటారని, ఓటరు బూత్ దగ్గర బిఎల్ఓ సహాయక కేంద్రం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఓటరు స్లీప్ ఐడి కాదని, ఎన్నికల కమిషన్ గుర్తించిన గుర్తింపు కార్డ్ లను తీసుకొని రావాలి అని, రిసెప్షన్ సెంటర్ లో టే ఎక్కువగా ఏర్పాటు చేయడం జరుగుతుందనీ, పోలింగ్ బూత్ వద్ద టాయిలెట్, త్రాగు నీరు, లైటింగ్ లను ఏర్పాటు చేస్తామన్నారు.శిక్షణ కార్యక్రమం ను సాధారణ పరిశీలకులు సమీర్ మాధవ్ కుర్కోటి పరిశీలించారు. మెదక్ ఆర్డిఓ రమాదేవి,తూప్రాన్ ఆర్డీఓ జయచంద్రరెడ్డి, మెదక్ తహసిల్దార్ శ్రీనివాస్, సైన్స్ అధికారి రాజిరెడ్డి, పోలింగ్ అధికారులు, సహాయక పోలింగ్ అధికారులుపాల్గొన్నారు.

రుణమాఫీ చేస్తే.. మళ్లీ పోటీ చేయను :హరీష్

ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి : సిఎం రేవంత్‌రెడ్డి ఆగస్టు 15 రెండులక్షల రుణమాఫీ చేసి, ఆరుగ్యారంటీలు అమలు చేస్తే..తాను పదవికి రాజీనామా చేస్తానని..మళ్లీ పోటీచేయనని.. సిఎం రేవంత్‌రెడ్డిని శాలుతో సత్కరిస్తానని.. రుణమాఫీ చేయకుంటే కొడంగల్‌లో రేవంత్‌రెడ్డి ముక్కు నెలకు రాయాలని మాజీ మంత్రి హరీష్‌రావు మరోసారి సవాల్ చేశారు. రైతులకు రుణమాఫీ చేసి ఆగస్టు 15న తానుసిద్దిపేటకు మళ్లీ వస్తానని సిఎం రేవంత్‌రెడ్డి సవాల్‌ను తాను స్వాగతిస్తున్నానని,. తాను చేసిన సవాల్‌కు మాత్రం సిఎం రేవంత్‌రెడ్డి స్వీకరిస్తాలేదని హరీష్‌రావు స్పష్టం చేశారు. తాను విలువలతో కూడిన రాజకీయం చేస్తానని. తనకు పదవుల కన్నా ప్రజలకు లబ్ది చేకూర్చటమే ముఖ్యమన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో హరీష్‌రావు మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి సిద్దిపేటలో చేసిన వ్యాఖ్యలు అసంబద్ధమైనవన్నారు. రేవంత్‌రెడ్డికి దేవుడు శాపాలు పెట్టారని ఆయన ఎప్పుడు నిజాలు మాట్లాడరన్నారు. రేవంత్‌రెడ్డి సిద్దిపేట అభివృద్ధినీ కండ్లు ఉండి చూడలేకపోతున్నారన్నారు.సిద్దిపేట అభివృద్ధిలో ఏన్నో జాతీయ, రాష్ట్ర స్థాయి అవార్డులు సాధించిందన్నారు. సిద్దిపేట పేరు లేకుండ ఆవార్డులు రాలేదన్నారు. సిద్దిపేటకు తాను ఏం చేయలేదో రేవంత్‌రెడ్డి చెప్పాలన్నారు. సిద్దిపేటకు మెడికల్ కళాశాల, పోలీస్ కమిషనరేట్ ,జిల్లా ఏర్పాటు, ఐటి హబ్, రైతుబజార్, సమీకృత మార్కెట్ ఏర్పాటుచేశామని, అన్నిటిని మించి తెలంగాణ సాధనలో సిద్దిపేటనే ముఖ్య భూమికను నిర్వహించినట్లు తెలిపారు. రేవంత్‌రెడ్డి సిఎం అయ్యాడంటే సిద్దిపేట పుణ్యమే అని, తెలంగాణ లేకుంటే చంద్రబాబు మోచేతి నీళ్లు తాగేవాడని ఎద్దేవా చేశారు. నిన్నటి వరకు ఉమ్మడి మెదక్ అభివృద్ధి జరిగిందని మాట్లాడి.. నేడు సిద్దిపేట అభివృద్ధి జరగలేదనడం శోచనీయమన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి ఆరుగ్యారంటీలపై ఇచ్చిన బాండ్ పేపర్లు బౌన్స్ అయ్యాయని. చెక్ బౌన్స్ జరిగితే శిక్ష ఉన్నట్లే.. బాండ్ పేపర్స్ బౌన్స్‌కు శిక్ష పడాలన్నారు. బిఆర్ఎస్ నేతలు మున్సిపల్ మాజీచైర్మన్ రాజనర్సు, సుడా మాజీ చైర్మన్ రవీందర్‌రెడ్డి, పాల సాయిరాం, శ్రీకాంత్‌రెడ్డి, ఎడ్ల సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిప్పల కొలిమిలా సంగారెడ్డి

ప్రజాపక్షం / సంగారెడ్డి ప్రతినిధిః సంగారె

సిఎంఆర్ రైస్ ప్రక్రియను పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ : సిఎంఆర్ రైస్ ప్రక్రియను వంద శాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో సిఎంఆర్, ధాన్యం కొనుగోళ్లు తదితర అంశాలపై సంబందిత శాఖల అధికారులు, మిల్లర్లతో ఆయన వేరువేరుగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కస్టమ్ మిల్లింగ్ రైస్(సీఎంఆర్) ప్రక్రియను వంద శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల మేరకే ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలన్నారు. ప్రతి మిల్లరు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని, నిబంధనలు పాటించని మిల్లర్లపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అనంతరం సిఎంఆర్ మిల్లింగ్, ధాన్యం కొనుగోళ్లపై మిలర్ల వారీగి చర్చించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్,డీఎస్ఓ నందిత,డీఎం సివిల్ సప్లయిస్ శ్రీకళ,డిఆర్ డిఓ విజయలక్ష్మి ,డీసీవో నర్సయ్య,జిల్లా వ్యవసాయ అధికారి అంజిప్రసాద్,జిల్లా మార్కెటింగ్ ఏడీ ఆశ్వాక్,అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పలు గ్రామాలలో బిఆర్ఎస్ ప్రచారం

మాజీ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

ప్రజాపక్షం/సుల్తానాబాద్ : మోస పూరిత మాటలు చెప్పి ప్రజలను మోసం చేసి గద్దె నెక్కిన కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తగిన బుద్ధి చెప్పాలని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. శుక్రవారం సుల్తానాబాద్ మండలం చిన్నకల్వల, నారాయణపూర్, కొదురుపాక, దేవునిపల్లి గ్రామాలలో బిఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ గెలుపు కోసం పార్లమెంట్ ఎన్నికల ప్రచారం దాసరి మనోహర్ రెడ్డి నిర్వహించారు. గ్రామాల్లోని మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి కొప్పుల ఈశ్వర్ ని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. అనంతరం కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సమితి జిల్లా కో ఆర్డినేటర్ పాల రామారావు, ఎంపిపి పొన్నమనేని బాలాజీ రావు, సింగిల్ విండో చైర్మెన్ జూపల్లి సందీప్ రావు, మాజీ మార్కెట్ బుర్ర శ్రీనివాస్,రైతు సమితి మండల కో ఆర్డినేటర్ బోయిని రాజ మల్లయ్య,యూత్ మండలాధ్యక్షుడు గుడుగుల సతీష్,ఎంపీటీసీ సంపత్, తాళ్లపెల్లి మనోజ్ గౌడ్, దీకొండ భూమేష్,మాజీ సర్పంచ్ నారాయణ, కృష్ణారావు, ఆకుల రాజయ్య,సురేష్,పోలవేణి నరేష్, పురం రమణ ,బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

ప్రజాపక్షం/మెట్ పల్లి : వాడవాడలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముమ్మర ప్రచారం కార్యక్రమం నిర్వహిస్తున్నారు. కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు సారధ్యంలో శక్రవారం పట్టణం లోని ప్రచార కార్యక్రమం నిర్వహించారు. అనంతరం నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎంపి అభ్యర్థి జీవన్‌రెడ్డికి మద్దతుగా భారీ ఎత్తున ప్రచారం ఇంటింటికి తిరుగుతూ జీవన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని గోల్ హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవన్‌రెడ్డి గెలిస్తేనే కోరుట్ల నియోజకర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఆయన వార్డు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎర్రోళ్ల హనుమాండ్ల యాదవ్, కౌన్సిలర్ యమా రాజయ్య, బర్ల సాయన్న, కౌన్సిలర్ చర్లపల్లి రాజేశ్వగౌడ్, కొమిరెడ్డి లింగా రెడ్డి, సీనియర్ నాయకుడు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

రూ 1.58 కోట్లకు పైగా నగదు జప్తు

ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధిః పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో నిర్వహించిన తనిఖీలలో ఇప్పటి వరకు కోటి 58 లక్షల 46 వేల 182 రూపాయలను జప్తు చేసి, సరైన ఆధారాలు పరిశీలించి గ్రీవెన్స్ కమిటీ కోటి 57 లక్షల 95 వేల 182 రూపాయలను విడుదల చేసినట్లు పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 24 లక్షల 20 వేల 190 రూపాయలు, మంథని అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 6 లక్షల 81 వేల 830 రూపాయలు, పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 17 లక్షల 85 వేల 500, *చెన్నూరు అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 8 లక్షల 59వేల 200 రూపాయలు, బెల్లంపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 53 లక్షల 39 వేల 922 , మంచిర్యాల అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 15 లక్షల 76 వేల 330 రూపాయలు సీజ్ చేయగా, ఆధారాలను పరిశీలించిన గ్రీవెన్స్ కమిటీ పూర్తి స్థాయిలో నగదును విడుదల చేయడం జరిగిందని అన్నారు. ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 31 లక్షల 83 వేల 210 రూపాయలు నగదు సీజ్ చేయగా, ఆధారాలను పరిశీలించి 31 లక్షల 32 వేల 210 రూపాయలను విడుదల చేశామని అన్నారు. సరైన ఆధారాలు సమర్పించని కారణంగా 51 వేల రూపాయలు విడుదల చేయలేదని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ ఆ ప్రకటనలో తెలిపారు.

వేసవిలో వినియోగదారులకు నిరంతర విద్యుత్ సరఫరా

ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి : వేసవిలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు అనుకూలంగా విద్యుత్తు వినియోగదారులకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని శుక్రవారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లాలో 33/11 కెవి చంద్రంపేట సబ్స్టేషన్ లో సూపర్డెంట్ ఇంజనీర్ వి.గంగాధర్ కరీంనగర్ తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో 33 కెవి పిడర్స్ ఇన్స్పెక్షన్ చేయాలని ఏడిఈ కు ఏఈ లకు ఆదేశించారు. అదేవిధంగా 11 కెవి పిడర్స్ అంతరాయాల గురించి సెస్ ఎండి కలవడం జరిగింది. 11 కెవి ఫీడర్లో లోపాలని గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని సూచించడం జరిగింది. ఈయన వెంబడి డిఈ ఆపరేషన్ కరీంనగర్ రాజం , ఏడిఈ సి ఓ ప్రదీప్ ఏఈలు ఉన్నారు.

అయోధ్య రాముడు పేరుతో లక్షల కోట్లు చందాలు

భద్రాచలం రాముడికి మొండి చేయి

మంత్రి సీతక్క

ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ : ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలోని సారంగాపూర్ మండలంలోని అలూరు, చించోలి మండలలో లోక్‌సభ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులు పరిశీలించి కూలీలతో సమావేశం అయ్యారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ.. దేశంలో రోజురోజుకు నిత్యవసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగినా కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో ప్రవేశపేట్టిన వంద రోజుల పనికి గత పది ఏళ్ల నుంచి బిజెపి ప్రభుత్వం కూలీ పెంచలేదని అన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి పనులే తప్ప గత పది సంవత్సరాల నుంచి బిజెపి ప్రభుత్వం అభివృద్ధి పనులు ఎక్కడా చేయలేదాన్నారు. అయోధ్య రాముడు పేరుతో దేశంలో అన్ని కుటుంబాల నుంచి లక్షల కోట్లు చందాలు వలసూలు చేసి, ఖర్చు పెడుతున్నారే గాని, తెలంగాణలో రాష్ట్రంలో ఉన్న భద్రాచలం రాముడికి మొండి చేయి చూపిస్తున్నారు. పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి, ఆర్టీసీ చార్జీలు పెంచారు. పేదలు ఉపయోగించే ప్రయాణ వాహనాలకు భారంగా మార్చారు. ఏడాదికి 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి, కేంద్రంలో కొత్త నిబంధనాలతో ఉద్యోగుల భద్రత లేకుండా చేశారు. మహిళా సంఘాలకు ప్రభుత్వం చేయూతనిచ్చేందుకు పథకాలను ప్రవేశపెడుతుంది. ఉపాధి హామీ పథకం వ్యవసాయానికి అనుసంధానం చేసి రైతులకు ఉపయోగపడనంగా చేస్తామని అన్నారు. గత పది సంవత్సరాల నుంచి ఒక్క రేషన్ కార్డు గాని, కొత్త పింఛన్ లబ్ధిదారులను ఎంపిక చేయలేదన్నారు. రాహుల్ గాంధీ కుటుంబం పేదల కోసం అనేక పోరాటాలు చేశారు. రాహుల్ గాంధీకి ఒక అవకాశం ఇచ్చి పేదల అభివృద్ధికి తోడు అవుదాం,దేశ అభివృద్ధిలో భాగస్వాములు అవుదామని పిలుపునిచ్చారు.

సభ ఏర్పాట్లు పరిశీలన

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ నెల 5న నిర్మల్ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న రాహుల్ గాంధీ బహిరంగ సభను విజయవంతం చేయాలని జిల్లా ఇన్చార్జ్ మంత్రి సీతక్క కోరారు. శుక్రవారం రాహుల్ గాంధీ సభా ఏర్పాట్లను కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి సుగుణక్క, పలువురు నాయకులతో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేస్తూ సభకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టాని సూచించారు.

గోడం నగేశ్ ఇంటింటా ప్రచారం

ప్రజాపక్షం/ఇచ్చోడ : ఆదిలాబాద్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి గోడం నగేశ్ జోరుగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. శుక్రవారం నేరడిగొండ మండలంలోని లింగ ట్ల, ఆరేపల్లి, బండగూడ గ్రామాల్లో ఇంటింటికి తిరుగు తూ ఓటర్లను పలకరిస్తూ గత పదేండ్ల ప్రధాని మోదీ పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను గురించి పేర్కొన్నారు. మరోసారి కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పా టు అవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముస్తాపురే అశోక్, జిల్లా బాధ్యులు, ఆయా మండలాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తధితరులు పాల్గొన్నారు.

విద్య, వైద్యం, ఉపాధి హక్కుల సాధనకు

ఎఐవైఎఫ్ నిరంతరం పోరు

ఎఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కపురి సూర్య

ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి : స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనకుండా, దేశ ప్రజల మధ్య విచ్ఛిన్న కర వైషమ్యాలను సృష్టిస్తూ మరల అధికారంలోకి రావడానికి నీచ కుయుక్తులు పన్నుతున్న బిజెపిని త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో ఓడించాలని. విద్య, వైద్యం, ఉపాధి హక్కుల సాధనకై ఎఐవైఎఫ్ నిరంతరం పోరు సల్పిస్తుందని ఎఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కపురి సూర్య అన్నారు. ఎఐవైఎఫ్ 65వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక పెద్దపల్లి బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన యువజన సంఘ జెండాను సూర్య ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కపురి సూర్య మాట్లాడుతూ దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో యువత పాత్ర ప్రధానమైనదని అన్నారు. యువతరంలో ప్రగతిశీల, అభ్యుదయ భావాలను, దేశభక్తి, లౌకిక ప్రజాస్వామిక ఆలోచనలను, నైతిక విలువలను, మానవత్వాన్ని పాదుకొల్పడానికి ఎఐవైఎఫ్ నిరంతరం కృషి సల్పుతున్నదని అన్నారు. ఈ కార్యక్రమం ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆరేపల్లి మనస్కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి చంద్రగిరి ఉదయ్ ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మాచర్ల అంజి, అస్లాం , రాజు ,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

మోసపూరిత హామీలను నమ్మి మోసపోవొద్దు

బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి ఆత్రం సక్కు

ప్రజాపక్షం/ముధోల్ : కాంగ్రెస్ చేస్తున్న మోసపూరిత హామీలను నమ్మి మోసపోవద్దని బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి ఆత్రం సక్కు సూచించారు. శుక్రవారం ఎంపి ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉమ్మడి ముధోల్ మండల కార్యకర్తల సమావేషంలో పాల్గొని మాట్లాడారు. తనను రాబోయే ఎన్నికల్లో ఆశీర్వదించండి అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని తెలిపారు. సంక్షేమ పథకాల అమలు నేడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వ పథకాల అమలును ప్రజలు బేరిజు చేసుకుని అభివృద్ధి చేసే పార్టీని ఆదరించాలని విన్నవించారు. పార్టీని ఎందరో నాయకులు వదిలివెళ్లిన కార్యకర్తలు పార్టీ వెంటే ఉన్నారని గుర్తుచేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఎన్నో ఉన్నత పదవులు అనుభవించి నేడు పార్టీని వదిలి వెళ్లిన ప్రతి నాయకునికి ప్రజలు బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు. అదేవిధంగా గత 10 సంవత్సరాల పాటు అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అభివృద్ధి తోసిపుచ్చి ప్రజల భావోద్వేగాలతో రాజకీయాలు చేస్తోందని, మన జిల్లాకు రావాల్సిన రైల్వే, బాసర కేంద్రియ విద్యాలయం ఇవ్వడంలో బిజెపి ప్రభుత్వం పూర్తిగా విఫలమయిందని ఎద్దేవచేశారు. తెలంగాణ అభివృద్ధికై ప్రశ్నించే పార్టీ బిఆర్ఎస్ నేనని గుర్తుచేశారు. అందుకు ప్రజల మద్దతు తనకు అందించాలని వేడుకున్నారు. రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తనను పార్లమెంట్‌కు పంపిస్తారని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి జోగు రామన్న, ఆదిలాబాద్ జడ్పీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్, నాయకులు రమాదేవి,లోలం శ్యామ్ సుందర్, విలాస్ గాదెవార్, కిరణ్ కొమ్రేవార్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు కలిసికట్టుగా కృషి

అదనపు కలెక్టర్ దివాకర

ప్రజాపక్షం/ధర్మపురి : రానున్న పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలకు కలిసికట్టుగా కృషి చేయాలని పెద్దపల్లి పార్లమెట్ అసిస్టెంట్ ఎన్నికల అధికారి దివాకర ఆదేశించారు. స్థానిక గిరిజన వసతి గృహంలో శుక్రవారం పిఒలు, ఎపిఒలకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఎన్నికల అసిస్టెంట్ అధికారి దివాకర ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన పిఒ, ఎపిఒలకు శిక్షణ తరగతులు నిర్వహించారు. నియోజకవర్గంలోని 475 మంది పిఒ, ఎపిఒలకు మాస్టర్ ట్రైనర్లు ఇస్తున్న శిక్షణ తరగతులను ఇవిఎంల కమిషనింగ్ ప్రక్రియను, పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ విధానాన్ని పరిశీలించారు. ధర్మపురి నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో 269 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి ఎన్నికలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. పోలింగ్ కేంద్రాల్లో బ్యాలెట్ కంట్రోల్ యూనిట్లతో పాటు వివి ప్యాట్లను అమర్చడం, మాక్ పోలింగ్ నిర్వహణ గురించి వివరించారు. ముఖ్యంగా ప్రతి ఉద్యోగి పోస్టల్ బ్యాలెట్‌ను తప్పక వినియోగించుకోవాలని ఏఆర్‌వో దివాకర సూచించారు. అందుకు అవసరమైన ఫాం 12పై మాస్టర్ ట్రైనర్లు అవగాహన కల్పించారు. మాస్టర్ ట్రైనర్లు ఇచ్చే ఇవిఎంల వినియోగంపై పోలింగ్ సిబ్బందికి పూర్తి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కృష్ణ చైతన్య, వివిధ మండలాలకు చెందిన తహశీల్దార్‌లు, మాస్టర్ ట్రైనర్లు శివప్రసాద్, చల్ల జనార్ధన్, బక్కశెట్టి రవి, చెరుకు రాజన్న, బక్కశెట్టి మల్లేశం, వెంకటరమణ తదితరులు ఉన్నారు.

లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి ఓడించాలి

జిల్లా ప్రధాన కార్యదర్శి భుక్యా రమేష్

ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ : స్వాతంత్ర పోరాటంలో పాల్గొనకుండా,దేశ ప్రజల మధ్య విచ్ఛిన్న కర వైషమ్యాలను సృష్టిస్తూ మరల అధికారంలోకి రావడానికి నీచ కుయుక్తులు పన్నుతున్న బిజెపిని త్వరలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో ఓడించాలని విద్య, వైద్య, ఉపాధి హక్కుల సాధనకై ఎఐవైఎఫ్ నిరంతరం పోర కల్పిస్తుందని ఎఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా రమేష్ అన్నారు. ఎఐవైఎఫ్ 65వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఇంద్రనగర్ లోని సిపిఐ పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన జెండాను రమేష్ ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా రమేష్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంతో యువత పాత్ర ప్రధానమైనదని అన్నారు. యువతరంలో ప్రగతిశీల అభ్యుదయ భావాలను, దేశభక్తి లౌకిక ప్రజాస్వామిక ఆలోచనలను, నైతిక విలువలను మానవత్వాన్ని పాదుకొల్పడానికి ఎఐవైఎఫ్ నిరంతరం కృషి సల్పుతున్నదని అన్నారు. ఈ ఎన్నికలు అవినీతికి, అభివృద్ధికి మధ్య జరుగుతున్న ఎన్నికలుగా యువత పరిగణించాలని అన్నారు. ప్రజల మధ్య విభేదాలు, మత చాందస విధానాలకు వ్యతిరేకిస్తూ యువత ఆలోచనలు మారాలని, రాజకీయాలంటే కార్పొరేట్ శక్తుల ధన ప్రభావం కాదని ప్రజా సేవకు పాటుపడే నేటి యువత అని చాటి చేప్పే విధంగా యువజనులు ఈ ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థులను దేశ వ్యాప్తంగా గెలిపించాలని వారు పిలుపునిచ్చారు.

దేశ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేది కాంగ్రెస్సే

ఎంఎల్ఎ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు

ప్రజాపక్షం/దండేపల్లి : దేశ ప్రజల ఆకాంక్షను, అభిష్టాన్ని నెరవేర్చేది కాంగ్రెస్ అని, కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని మంచిర్యాల ఎంఎల్ఎ కొక్కిరాల ప్రేంసాగర్ రావు అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం దండేపల్లి మండలం గూడెం, నంబాల, వెల్గనూర్, కాసిపేట, కొండాపూర్, ద్వారక, ధర్మారావుపేట, పెద్దపేట, లక్ష్మీ కాంత పూర్, గ్రామాలాల్లో పెద్దపల్లి ఎంపి అభ్యర్థి గడ్డం వంశీకి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలలో కొన్నింటిని అమలు చేశామని, మరి కొన్ని ఎన్నికల తరువాత అమలు చేస్తామని పేర్కొన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజలకు మాయమాటలు చెప్తూ ప్రజలను వంచిస్తుందని మండిపడ్డారు. మతం పేరుతో రాజకీయం చేస్తూ కాలం వెళ్ళదీస్తుందే తప్పా ప్రజల సంక్షేమం పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు. తెలంగాణను బంగారు తెలంగాణగా మారుస్తానని అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ అప్పుల తెలంగాణగా మార్చిందని విమర్శించారు. మే 13వ తేదీన జరగబోయే పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి గడ్డం వంశీ కృష్ణ ను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గడ్డం శ్రీనివాస్, జడ్‌పిటిసి సభ్యురాలు గడ్డం నాగరాణి త్రిమూర్తి, పార్టీ మండల అధ్యక్షుడు అక్కల వెంకటేశ్వర్లు, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్‌ను సద్వినియోగం చేసుకోండి

సహాయ ఎన్నికల అధికారి తివారీ

ప్రజాపక్షం/కాగజ్ నగర్ : ఎన్నికల్లో విధులు నిర్వహించే ఉద్యోగులు పోస్టల్ బ్యాలట్ ద్వారా ఓటు హక్కుని వినియోగించుకోవాలని సహాయ ఎన్నికల అధికారి అదనపు కలెక్టర్ దీపక్ తివారీ అన్నారు. ఆదిలాబాద్ పార్లమెంట్‌ని యోజకవర్గ పరిధిలోని సిర్పూర్ నియోజకవర్గంలో విధులు నిర్వహించే ఉద్యోగులు, డ్రైవర్లు, వీడియో గ్రాఫర్లు, అత్యవసర సర్వీసు ఉద్యోగుల కొరకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వినియోగించుకునేందుకు కాగజ్ నగర్ రాజస్వ మండలాధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఓటరు ఫెసిలిటేషన్ సెంటర్‌ను సిర్పూర్ నియోజకవర్గ సహాయ ఎన్నికల అధికారి దీపక్ తివారీ, కాగజ్ నగర్ రాజస్వ మండలాధికారి కాశబోయిన సురేష్‌తో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 3వ తేదీ నుండి 8వ తేదీ వరకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటుని ఈ కేంద్రంలో వినియోగించుకోవాలని తెలిపారు. మొత్తం 1400 మంది ఉద్యోగులు ఈ ఓటరు ఫెసిలిటేషన్ సెంటర్‌లో ఓటు వేసేందుకు దరఖాస్తు చేసుకున్నారని చెప్పారు. ఈ సందర్భంగా ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాట్లపై వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రంలో విధులు నిర్వహించే ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తహశీల్దారులు, ఉద్యోగులు, పోలింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ పరిశీలన

ప్రజాపక్షం/బోథ్ : బోథ్ మండలంలోని పట్నాపూర్ గ్రామంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ రాజర్షిషా, జిల్లా ఎస్పి గౌష్ ఆలంలు కలిసి ఓటర్స్ పోస్టల్ బ్యాలెట్‌ను పరిశీలించారు.

గరీబోడికి బలమైన ఆయుధం ఓటు మాత్రమే

జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్

ప్రజాపక్షం/మంథని: గరీబోడికి బలమైన ఆయుధం ఓటు అని, ఓటు విలువ ఎంత గొప్పదో ఆలోచన చేయాలని జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మంథని మండలం రచ్చపల్లి, ఎగ్లాస్‌పూర్ గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పని ప్రదేశాల్లో కూలీలను కలిసి పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికి ఓటు ఉండాలన్న గొప్ప ఆలోచనతో ఆనాడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఓటుహక్కు కల్పించారని, అలాంటి ఓటు విలువ తెలుసుకోకపోతే బాగుపడమని గుర్తించాలని అన్నారు. అలాంటి ఓటును వేసే ముందు గొప్పగా ఆలోచన చేయాలని, మంచి నాయకుడికి అవకాశం కల్పించాలన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్సోళ్ల మాయమాట లు నమ్మి మోసపోయామని, నాలుగు నెలలుగా గోసపడుతూనే ఉన్నామన్నారు. మళ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను నమ్మితే నట్టేట ముంచుతారని ఆయన చెప్పారు. గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజల అవసరాలను గుర్తించి పథకాలు అమలు చేశామే కానీ ఏనా డు ఓట్ల కోసం పథకాల ఆశ చూపలేదన్నారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడిగా ఆశీర్వదించాలని, కారు గుర్తుకు ఓటు వేసి బారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. కొప్పుల ఈశ్వర్‌ను గెలిపి స్తే ప్రజలపక్షాన ప్రశ్నించే గొంతుకవుతాడని, పేద వర్గాలకు ఎంతో మేలు జరుగుతుందన్నా రు. ఈ కార్యక్రమంలో రచ్చపల్లి మాజీ సర్పంచ్ కనవేన శ్రీనివాస్, ఎంపీటీసీ మిర్యాల ప్రసాద్‌రావుతో పాటు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

సజావుగా కౌంటింగ్‌కు ఏర్పాట్లు

పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి : లోక్ సభ ఎన్నికల కౌంటింగ్ సజావుగా జరిగేందు కు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి సన్నద్ధం కావాలని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులకు తెలిపారు. శుక్రవారం పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రామగిరిలోని సెంటినరీ కాలనీలో ఉన్న జేఎన్టీ యూ మంథని కళాశాలను రామగుండం పోలీస్

జాతీయ సమగ్రత, రాజ్యాంగ రక్షణకు యువత కీలకపాత్ర పోషించాలి

ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ వలీ ఉల్లా ఖాద్రీ

ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి : జాతీయ సమగ్రత, రాజ్యాంగం పరిరక్షణకు ఈ ఎన్నికల్లో యువత కీలక పాత్ర పోషించాలని ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సయ్యద్ వలీ ఉల్లా ఖాద్రీ పిలుపునిచ్చారు. వరంగల్ శివ నగర్‌లోని సిపిఐ కార్యాలయం వద్ద ఎఐవైఎఫ్ ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సయ్యద్ వలీ ఉల్లా ఖాద్రీ మాట్లాడుతూ నేటి యువత జాతీయ సమగ్రతకు పాటు పడాలని, మతతత్వ విద్వేషాలు రూపుమాపాలని, విద్య, వైద్యం, ఉపాధి హక్కుల సాధనకు పోరాటాలు చేయాలన్నారు. బిజెపి ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ కాషాయ బావజాల విధానాలను, పోకడలను ప్రజలపై రుద్దడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని, ఈచర్యలను శాస్త్రీయ దృక్పదం కలిగిన యువత తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎఐవైఎఫ్ వరంగల్ జిల్లా కార్యదర్శి మస్క సుధీర్, జగదీష్, సుమన్, సాయి, ప్రశాంత్, శేషాద్రి, శరత్, అనిల్, మనోజ్ పాల్గొన్నారు.

యువతను విస్మరిస్తున్న పాలకులు

సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్

ప్రజాపక్షం/ఖమ్మం : వనరులు ఉన్నా సద్వినియోగం చేసుకోవడంలో పాలకులు వైఫల్యం చెందారని, ఉపాధి, ఉద్యోగ హక్కులకు యువత పోరాటాలకు సిద్ధం కావాలని ఎఐవైఎఫ్ రాష్ట్ర మాజీ నాయకులు, సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ పిలుపునిచ్చారు. దేశ జనాభాలో సగ భాగం ఉన్న యువత పట్ల పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, దీంతో దేశ భవిష్యత్తు ప్రమాదకరంగా మారుతుందని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. ఎఐవైఎఫ్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఎఐవైఎఫ్ పతాకాన్ని జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ ఆవిష్కరించారు. ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని అన్నం ఫౌండేషన్‌లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోటు ప్రసాద్ మాట్లాడుతూ ఎఐవైఎఫ్ దేశంలో అనేక సమరశీల పోరాటాలకు నాయకత్వం వహించిందని, భవిష్యత్తులో యువత పక్షాన బహుముఖ పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎస్‌కె జానిమియా, పోటు కళావతి, ఎఐవైఎఫ్ నాయకులు మామిళ్ల శ్రీనాథ్‌రెడ్డి, గనపారపు ఉపేందర్, ఉసికల రవి, బోడా వీరన్న, ఉపేందర్, వీరబాబు, కౌషిక్, అజయ్, రాము, రాజేష్, వీరేందర్, కోటేష్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనదే : కలవేని శంకర్

ప్రజాపక్షం/నిర్మల్/అదిలాబాద్ : భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవా

ల్సిన బాధ్యత మనందరిపై ఉందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేని శంకర్ అన్నారు. శుక్రవారం ఆదిలాబాద్ పట్టణంలోని సెంట్రల్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన సిపిఐ ఆదిలాబాద్ జిల్లా జనరల్ బాడీ సమావేశానికి కలవేని శంకర్, కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి సుగుణక్క ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలవేని శంకర్ మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బిజెపిని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు ముదుకు సాగాలని, ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణక్కను గెలిపించాలని ఆయన కోరారు. కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి సుగుణక్క మాట్లాడుతూ తాను కూడా ఎర్రజెండా నీడన పనిచేశానని, సిపిఐ పార్టీ తనకు మాతృసంస్థ అని పేర్కొన్నారు. సిపిఐ శ్రేణులు ప్రతిఒక్కరూ తన విజయంలో భాగస్వాములై తనకు మద్దతు పలకాలని, ఎంపిగా గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు ముదుపు ప్రభాకర్ రెడ్డి, ఎస్.విలాస్, దేవిదాస్, నళినిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ కంది శ్రీనివాసరెడ్డి, డిసిసిబి చైర్మన్ బొజరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎంబిబిఎస్‌తో పాటు ఆయుష్ కోర్సుల కౌన్సెలింగ్

హెల్త్ యూనివర్సిటీ విసికు ఎఐఎస్ఎఫ్ వినతి



ప్రజాపక్షం/హన్మకొండ టౌన్ : మెడికల్ కౌన్సెలింగ్‌లో ఎంబిబిఎస్, బిడిఎస్‌లతో పాటు ఆయుర్వేదిక్, హోమియోపతి, యునాని, నేచురోపతి కోర్సులను చేర్చి అడ్మిషన్లు చేపట్టాలని కాళోజి హెల్త్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ కరుణాకర్‌రెడ్డిని ఎఐఎస్ఎఫ్ నాయకులు కోరారు. శుక్రవారం హెల్త్ యూనివర్సిటి వైస్ చాన్సలర్ కరుణాకర్‌రెడ్డికి ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ 2024 నీట్ అర్హత పరీక్షలతో పాటు ఆయుర్వేదిక్, హోమియోపతి, యునాని, నేచురోపతి కోర్సులకు నీట్ అర్హత పరీక్ష నిర్వహించారని, అడ్మిషన్లలో మాత్రం కేవలం ఎంబిబిఎస్, బిడిఎస్ అడ్మిషన్లను మొదటి విడతలో నిర్వహిస్తూ ఆయుష్ కోర్సులకు 6 నెలల తరువాత అడ్మిషన్లు నిర్వహించడం వల్ల ఆయుష్ కోర్సులు అభ్యసించే వారు ఆరు నెలల కాలాన్ని నష్టపోవడమే కాక ఆర్థికంగా తీవ్రమైన భారం పడుతుందన్నారు. మూడు దశల్లో జరిగే అడ్మిషన్ల ప్రక్రియతో విద్యార్థులు ఇంటర్‌నెట్ సెంటర్‌ల చుట్టూ తిరగాల్సి ఉంటుందన్నారు. ఎంబిబిఎస్, బిడిఎస్‌లతో పాటు ఆయుర్వేదిక్, హోమియోపతి,యునాని, నేచురోపతి కోర్సులకు ఒకేసారి అడ్మిషన్లు చేపట్టాలని విసిని కోరారు. హన్మకొండలో ప్రభుత్వ హోమియోపతి కళాశాల ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ హనుమకొండ, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శులు బాషబోయిన సంతోష్, ల్యాదెళ్ల శరత్, జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల చరణ్, జిల్లా సహాయ కార్యదర్శి కసరబోయిన రవితేజ, నాయకులు శ్రీపతి వినయ్, శివ, అఖిల్, రమేష్ పాల్గొన్నారు.

ఉపాధి అవకాశాలు కల్పించలేని పాలకులపై నిరంతరం ఉద్యమాలు

చాడ వెంకట్‌రెడ్డి

ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి : నిరుద్యోగ యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించలేని పాలకులపై అఖిల భారత యువజన సమాఖ్య నిరంతరం నిర్వహించాలని ఎఐవైఎఫ్ మాజీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎంఎల్ఏ చాడ వెంకట్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఎఐవైఎఫ్ 65వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం కరీంనగర్‌లోని బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో ఐవైఎఫ్ పతాకాన్ని చాడ వెంకట్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క యువతీ, యువకులకు ఓటు హక్కు కల్పించాలని, ఉన్నత చదువులు చదువుకుని నిరుద్యోగంతో కొట్టుమిట్టాడుతున్న వారందరికీ ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆరు దశాబ్దాలకుపైగా ఎఐవైఎఫ్ సమరశీల పోరాటాలు నిర్వహిస్తోందన్నారు. యువత మద్యానికి, మాదక ద్రవ్యాలకు అలవాటు పడకుండా చెడుమార్గంలో వెళ్లకుండా సన్మార్గంలో పయనించేందుకు ఎఐవైఎఫ్ కృషిచేయాలని వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. జాతీయ సమగ్రతకు, విద్య, వైద్యం, ఉపాధి హక్కుల సాధనకు ఎఐవైఎఫ్ కృషి చేయాలన్నారు. సిపిఐ జిల్లా కార్యాదర్శి మర్రి వెంకటస్వామి మాట్లాడుతూ నిరుద్యోగుల సంఖ్య రోజురోజుకూ పెరిగిపోతుందని, అనేక మంది డిగ్రీలు, పిజిలు, పిహెచ్‌డిలు పూర్తిచేసి ఉద్యోగాలు దొరకగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నార న్నారు. ఎఐవైఎఫ్ గ్రామస్థాయి నుంచి ఢిల్లీస్థాయి వరకు యువత ఎదుర్కొంటున్న సమస్యలను అధ్యయనం చేసి పోరాటాలు నిర్వహించాల్సిన బాధ్యత ఎఐవైఎఫ్‌పై ఉందన్నారు. కార్యక్రమంలో సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్, ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, ఉమ్మడి రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కొయ్యడ సృజన్ కుమార్, ఎఐవైఎఫ్ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోయిన అశోక్, పైడిపల్లి రాజు, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోనగిరి మహేందర్, బ్రాహ్మండ్లపెల్లి యుగేందర్, ఉపాధ్యక్షులు చెంచల మురళి, మాజీ జిల్లా సహాయ కార్యదర్శి న్యాలపట్ల రాజు, బూడిద కుమార్, మామిడిపల్లి హేమంత్ కుమార్, బూడిద చిన్న సదాశివ, వెంకటేష్, సందీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణకు బిజెపిని ఓడించండి : వెంకటస్వామి

ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి : ప్రజాస్వామ్య పరిరక్షణకు, లౌకిక రాజ్యస్థాపనకు మతోన్మాద బిజెపిని ఓడించడమే లక్ష్యంగా పనిచేయాలని కరీంనగర్ సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి పిలుపునిచ్చారు. శుక్రవారం కరీంనగర్‌లోని బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మర్రి వెంకటస్వామి మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల్లో మతోన్మాద బిజెపిని ఓడించాలనే లక్ష్యంతో ఇండియా కూటమిలో భాగమై సిపిఐ పనిచేస్తుందన్నారు. ఎన్నికల్లో బిజెపి మరోసారి అధికారంలోకి వస్తే బడుగు బలహీన దళిత వర్గాలకు తీవ్రమైన నష్టం కలిగే ప్రమాదం ఉందన్నారు. మతోన్మాదానికి అడ్డుకట్టవేసేందుకు సిపిఐ అన్ని స్థాయిల్లో ప్రచారం మొదలెట్టిందని, ఈ నేపథ్యంలో ఈనెల 6న కరీంనగర్ పార్లమెంటు పరిధిలో ఏడు నియోజకవర్గాల నుంచి సిపిఐ గ్రామస్థాయి కార్యదర్శి నుంచి జిల్లా కార్యవర్గ, కౌన్సిల్ సభ్యులు, ప్రజా సంఘాల నాయకలు, సిపిఐ కార్యకర్తలకు మార్గనిర్దేశం చేయడానికి సిపిఐ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ జనరల్ బాడీ సమావేశం కరీంనగర్ నగరంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. సమావేశానికి సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ, జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి లు హాజరవుతున్నారని, ఈ సమావేశాన్ని జయప్రదం చేయాలని సిపిఐ శ్రేణులకు వెంకటస్వామి పిలుపునిచ్చారు. సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మంద పవన్, జిల్లా కార్యవర్గ సభ్యుడు కొయ్యడ సృజన్ కుమార్, జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు, ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాదులను ఓడించడమే కమ్యూనిస్టుల లక్ష్యం

సిపిఐ జాతీయకార్యదర్శి డాక్టర్ నారాయణ

ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్ప్రతినిధి : పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద బిజెపిని, వారి కూటమిని ఓడించడమే కమ్యూనిస్టుల లక్ష్యమని సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ అన్నారు. శుక్రవారం నాగర్‌కర్నూల్ సిపిఐ లక్ష్మ ణాచారిభవన్‌లో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎం.బాల్‌నర్సింహ్మ అధ్యక్షతన జరిగిన నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థాయి సమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంఎల్‌సి కూచుకుళ్ల దామోదర్‌రెడ్డితో కలిసి నారాయణ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గత పది సంవత్సరాలలో దేశాన్ని ఓ ముప్పై ఏళ్లు వెనక్కి తీసుకెళ్లాడని, అనేకపోరాటాలతో సాధించుకున్న అభివృద్ధిఫలాలు, ప్రభుత్వరంగసంస్థలన్నింటిని ప్రైవేట్‌రంగానికి అప్పనంగా అప్పజెప్పారని ఆయన విమర్శించారు. హిందువుల సంపదను దోచి మైనార్టీలకు అందిస్తారని, వాళ్ల మంగళసూత్రాలను సైతం లాక్కొని పంచుతారని బాధ్యతారాహిత్యంగా ఇటీవల ఎన్నికల ప్రచారసభలో ప్రధాని మోదీ ప్రకటన చేశారన్నారు. నిజానికి దేశంలో పది సంవత్సరాల కాలంలో పుస్తెలతాడులాక్కున్న వ్యక్తి ఎవరైనా ఉన్నారు అంటే అది నరేంద్రమోదీ బిజెపి మాత్రమేనన్నారు. మతోన్మాద ఉన్మాదాలను రెచ్చగొట్టి అనేకమంది మృత్యువాతపడటానికి, నోట్లు రద్దుచేసి దాదాపుగా వంద మందికిపైగా మృత్యువుకి కారణమయ్యారన్నారు. ప్రణాళికబద్ధమైన ఆలోచన లేకుండా లాక్‌డౌన్ ప్రకటించి కోట్లాదిమంది పేదలున్న దేశంలో వాళ్ల ఆకలి చావులకు, గమ్యస్థలాలకు చేరుకోవడానికి వందల కిలోమీటర్లు నిరుపేదలు నడిచి అనువులు బాశారన్నారు. వాళ్లందరి పుస్తెలను లాక్కున్నది నరేంద్ర మోదీ కాదా అని నారాయణ ప్రశ్నించారు. నియంతృత్వ రైతుచట్టాలను తీసుకొచ్చి దాదాపు ఒక సంవత్సరంపాటు రైతులు పోరాటం చేస్తే ఆ పోరాటంలో దాదాపు 400లమంది రైతులు అనువులుబాశారన్నారు. ప్రపంచంలోనే అదిపెద్ద అవినీతిపరుడు నరేంద్రమోదీ అన్నారు. అలాంటివ్యక్తి మరోసారి ప్రధానమంత్రి అయితే దేశంలో ప్రజాస్వామ్యం, లౌకితత్వం, పౌరహక్కులు, ప్రజాహక్కులు, ప్రజాస్వామ్యం అనేది కనపడదన్నారు. దేశప్రజలందరూ ఏకమై నరేంద్రమోదీని గద్దెదించాలని నారాయణ పిలుపునిచ్చారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్రంలో బిఆర్ఎస్, కేంద్రంలో బిజెపిపార్టీలు ప్రజా వ్యతిరేక విధానాలను ఆలోచిస్తున్నాయని, అందుకే గత ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను ఓడించిన ప్రజలు, ఈఎన్నికల్లో బిజెపిని గద్దెదించి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంకోసం కమ్యూనిస్టులు నేడు కాంగ్రెస్‌పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో సంపూర్ణ మద్దతు ప్రకటరించి ఇండియా కూటమి అభ్యర్థి డాక్టర్ మల్లురవిని గెలిపించడానికి ముందుకురావడం సంతోషకర విషయమన్నారు. ఎంఎల్‌సి దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ దేశంకోసం పోరాడిన పార్టీలు ఏమైనా ఉన్నాయంటే అవి కమ్యూనిస్టుపార్టీ, కాంగ్రెస్‌పార్టీ లేనన్నారు. సమావేశంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు సాంస్కృతికరంగం కార్పొరేషన్ చైర్మన్ శివకుమార్, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంగయ్య, కార్యవర్గ సభ్యులు రవీంద్రచారి, సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు హెచ్.ఆనంద్‌జి, రాష్ట్రసమితి సభ్యులు ఎస్ఎండి ఫయాజ్, వార్లవెంకటయ్య, కేశవులుగౌడ్, వనపర్తిజిల్లా కార్యదర్శి విజయరాములు, గద్వాల్ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు, సిపిఐ రాష్ట్రనాయకులు పర్వతాలు, కార్యవర్గసభ్యులు కళావతమ్మ, యేసయ్య, చంద్రమౌలి, ఎఐటియుసి జిల్లాప్రధాన కార్యదర్శి శివశంకర్, కిరణ్, ప్రేమ్‌కుమార్, శ్రీనివాస్, మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు వెంకటమ్మ, దళిత హక్కుల పోరాట సమితి జిల్లాప్రధాన కార్యదర్శి బండి లక్ష్మిపతి, ఎఐటియుసి నాయకులు సురేష్, తుమ్మలశివుడు, శంకర్‌గౌడ్, కృష్ణాజి, మర్యాద వెంకటయ్య, సయ్యద్ ఖాజాపాషా, రవి, శ్రీనివాసులు, ప్రజానాట్య మండలి నాయకులు తుపాకుల వెంకటేష్, గోపాల్, మల్లయ్య పాల్గొన్నారు.

నిరంతరాయంగా కరెంటు సరఫరా : భట్టి

ప్రజాపక్షం/హైదరాబాద్ : రాష్ట్రంలో కరెంట్ కోతలు లేనే లేవని, పీక్ డిమాండ్‌లో కూడా నిరంతరాయంగా విద్యుత్తును సరఫరా చేస్తుండగా బిఆర్ఎస్ పార్టీ నేతలు రాజకీయ పబ్బం గడుపు కోవడానికి అసత్య ప్రచారం చేస్తున్నారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు తప్పుబట్టారు. కాంగ్రెస్ వస్తే కరెంటు పోతదని అసెంబ్లీ ఎన్నికల ముందు బిఆర్ఎస్ నేతలు చేసిన దుష్ప్రచారాన్ని ప్రజలు తిప్పికొట్టి ఎన్నికల్లో బుద్ధి చెప్పారన్నారు. తెలంగాణ ప్రజలు తిరస్కరించినా బిఆర్ఎస్ పార్టీ నేతలకు మాత్రం ఇంకా బుద్ధి రాలేదన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో రాజకీయ లబ్ది కోసం బిఆర్ఎస్ నాయకులు ఎక్కడ పడితే అక్కడ వారి సమావేశాలు, ప్రెస్‌మీట్లలో కరెంటు కట్ అయినట్లు ..వాళ్లకు వాళ్లే నాటకాలు సృష్టిస్తున్నారన్నారు. ఇటీవల సూర్యాపేటలోనూ, మొన్న మహబూబ్‌నగర్‌లోనూ కెసిఆర్ ఉన్నప్పుడే కరెంటు పోయిందంటూ సోషల్ మీడియాలో లేనిపోని అబద్దాలు ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారని మల్లు భట్టివిక్రమార్క వెల్లడించారు. తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం వచ్చినప్పటి నుంచి నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఎక్కడా కూడా కరెంటు కోతలే లేవని భట్టి విక్రమార్క తెలిపారు. విద్యుత్తు పేరు మీద రాజకీయపబ్బం గడుపుకోవాలనే ఆరాటం తప్ప , ప్రజలకు 24 గంటల విద్యుత్తు సరఫరా చేయాలనే ఇష్టం లేనట్టుగా కనిపిస్తుందని బిఆర్ఎస్ నుద్దేశించి భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. గత ఏడాది డిసెంబర్ నుంచి ఇప్పటి వరకు రాష్ట్రమంతటా అయిదు నెలల్లో చేసిన విద్యుత్తు సరఫరా, గత ప్రభుత్వం ఇచ్చిన దాని కంటే ఎక్కువ విద్యుత్తును సరఫరా చేశామని తెలిపారు.

ఇంతకంటే ఏం ఆధారం కావాలి...?

గత ఏడాది సరిగ్గా ఇదే సమయంలో అంటే 2023 ఏప్రిల్ 24 నుంచి 30వ తేదీ వరకు వారం రోజులు మండు టెండలు ఉన్నాయని అప్పుడు బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉందన్నారు. అప్పుడు జిహెచ్ఎంసి పరిధిలో 1369 సార్లు 11 కెవీ లైన్ ట్రిప్పుంగ్ అయ్యాయని, మొత్తం ఈ వారం రోజులో 580 గంటలు విద్యుత్తుకు అంతరాయం వాటిల్లిందని,ఇప్పుడు అదే గడచిన వారంలో కేవలం 272 చోట్ల 11 కెవి విద్యుత్తు సరఫరా ట్రిప్పు అయిందన్నారు. కేవలం 89 గంటలు మాత్రమే అంతరాయం వాటిల్లిందని తెలిపారు. గత ఏడాది అదే వారంలో లెక్కలు చూసుకుంటే అప్పుడు 301 ట్రాన్స్‌ఫార్మర్లు ఫెయిలయ్యాయని, ఇప్పుడు కేవలం 193 ట్రాన్స్‌ఫార్మర్లు ఫెయిలయ్యాయని భట్టి విక్రమార్క వెల్లడించారు. వాటిని కూడా వెంటనే మార్చి కొత్తవి బిగించి విద్యుత్తు పునరుద్ధరించామని తెలిపారు.

పాక్‌లో ఘోర ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

నదిఒడ్డుపై పడిపోయిందన్నారు. ప్రమాద సమయంలో బస్సులో 43 మంది ఉన్నారని వారు తెలిపారు. క్షతగాత్రులను చిలాస్ ఆసుపత్రికి తరలించామన్నారు. ఆర్మీ హెలికాప్టర్ సహాయంలో సహాయక చర్యలు చేపట్టామని తెలిపారు. క్షతగాత్రుల్లో అనేక మంది పరిస్థితి విషయమంగా ఉండడంతో మృతుల సంఖ్య పెరిగే అవకాశముంది. ఘటనపట్ల గిల్గిత్ బాలిస్టాన్ ముఖ్యమంత్రి హాజి గుల్బార్ ఖాన్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. చిలాస్ ఆసుపత్రిలో అత్యవసర పరిస్థితులను విధించినట్లు గిల్గిత్–బాల్టిస్టాన్ ప్రభుత్వ అధికార ప్రతినిధి ఫైజుల్లా ఫరూఖ్ పేర్కొన్నారు.

విడుదల

(మొదటి పేజీ తరువాయి)

పలువురు అధికారులు పాల్గొన్నారు.

ఈనెల 6 ప్రక్రియ ప్రారంభం ....ఈనెల 6 వ తేదీ నుంచి రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం కానుంది. ఫేజ్ –1 భాగంగా రిజిస్ట్రేషన్లలకు రూ.200 రుసుం చెల్లించి ఈనెల 6 వతేదీ నుంచి 25వ తేదీ వరకు గడువు విధించింది. అదేవిధంగా ఫేజ్ –1కు సంబంధించి ఈ నెల 15 నుంచి 27వరకు వెబ్ ఆప్షన్లను అవకాశం కల్పించారు. అన్ని విశ్వవిద్యాలయలో పరిధిలో ప్రత్యేక వర్గ విద్యార్థులకు సంబంధించి 24వ తేదీన ,దివ్యాంగులకు ,25న ఎన్‌సిసి ఇతర కల్చరల్ విద్యార్థుల సర్టిఫికెట్ల దృవీకరించనున్నారు. ఫేజ్–1కు సంబంధించి జూన్ 3వ తేదీన సీట్లు కేటాయించనుండగా, 4వతేదీ నుంచి 10వ తేదీ వరకు విద్యార్థులు ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్, సీటు రిజర్వేషన్ ఫీజు చెల్లింపు చేయాల్సి ఉంటుంది. ఫేజ్ –2 కు సంబంధించి రూ.400లు చెల్లించి జూన్ 4వ తేదీ నుంచి 13వ తేదీ వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. ఫేజ్–2 వెబ్ ఆప్షన్లు జూన్ 4 నుంచి 14 వరకు ఆ తర్వాత జూన్ 19 నుంచి 15 వరకు సీట్లను కేటాయించనున్నారు. ఫేజ్ –3కి సంబంధించి రూ.400 రుసుంతో జూన్ 19 నుంచి 25 వరకు రిజిస్ట్రేషన్, అదేవిధంగా 19 నుంచి 26వరకు వెబ్ ఆప్షన్ల, 29 నుంచి జూలై 7వరకు సీట్లను కేటాయించనున్నారు. ఫేజ్ – 1 , 2, 3 లో సెల్ఫ్ రిపోర్టింగ్ ద్వారా సీట్లను దృవీకరించుకున్న విద్యార్థులందరూ జూన్ 29 నుంచి జూలై 5 వరకు సంబంధిత కళాశాలల్లో రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. అదేవిధంగా జూలై 1 నుంచి 6వ తేదీవరకు ఓరియెంటేషన్, 8వ తేదీ నుంచి తరగతులు ప్రారంభ కానున్నాయి.

2 వేలమంది అరెస్టు

(మొదటి పేజీ తరువాయి)

చేస్తున్నారు. ఈ క్రమంలో పాలస్తినా అనుకూల ప్రదర్శనలతోపాటు ఇజ్రాయిల్ అనుకూల ప్రదర్శనలు చేసే విద్యార్థులు కూడా తయారయ్యారు. దీంతో ఈ రెండు వర్గాలకు చెందిన విద్యార్థులమధ్య ఘర్షణలు కూడా విశ్వవిద్యాలయాలలో చెలరేగాయి. దీంతోపాటు పోలీస్ కూడా యుద్ధ వ్యతిరేక ప్రదర్శనలను అడ్డుకోవడంతో విద్యార్థులకు వారితో కూడా ఘర్షణలు జరిగాయి. పోలీసులు ప్రధానంగా గడచిన 24 గంటల్లో యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా, లాస్ ఏంజిల్స్‌పై పోలీస్‌లు దృష్టి సారించి ఘర్షణలు, హింస చెలరేగకుండా అరెస్టు చేశారు. తొలుత మూడు గంటలసేపు పోలీసులు మైకుల దారా విద్యార్థులకు హెచ్చరికలు చేశారు. తర్వాత బ్యారికేడ్లు తొలగించి ఒక్కొక్కరి చేతులూ కట్టేసి అరెస్టులు చేశారు. కాగా మే డే నాడు కొలంబియా యూనివర్సిటీలో 1000 మంది విద్యార్థులను నిరసన ప్రదర్శనల్లో పాల్గొన్నారు. కొలంబియా విశ్వవిద్యాలయంలో యూనివర్సిటీలోని హామిల్టన్ హాలులో మంగళవారం ఉదయం ప్రవేశించిన యుద్ధ వ్యతిరేక ప్రదర్శకులు అక్కడే కూర్చుని నిరసన ప్రారంభించారు. సరిగ్గా 56 సంవత్సరాల క్రితం జాతి వివక్షకు, వియత్నాం యుద్ధానికీ వ్యతిరేకంగా ఇదే హామిల్టన్ హాలులోకి ప్రవేశించిన విద్యార్థులు అనేక గంటల పాటు నిరసనలు తెలియజేశారు. ఇప్పుడు గాజాలో

ఇజ్రాయిల్ సైన్యం దారుణ అమానుషాలకు అమెరికా వత్తాసు ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థులు హామిల్టన్ హాలులో ప్రవేశించి సుదీర్ఘ నిరసన వ్యక్తం చేశారు. ఎట్టకేలకు వారిని కూడా పోలీసులు తర్వాత అరెస్టు చేశారు.